# వాయిస్ టుడే

www.Voicetodaynews.com
https://epaper.voicetodaynews.com

జనగాత్రం - మననేత్రం

Follow

పేజీలు 9

బుధవారం, జూన్ 21, 2023

HYDERABAD RANGAREDDY NALGONDA MAHABOOBNAGAR MEDAK KHAMMAM KARIMNAGAR WARANGAL NIZAMBAD ADILABAD


## మూడు రోజుల్లో వర్షాలు

**హైదరాబాద్, జూన్ 20 (వాయిస్ టుడే):** రాగల మూడు రోజులు తెలంగాణ రాష్ట్రంలో అక్కడక్కడ ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు కురిసే అవకాశ ముందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడించింది. మరికొన్ని చోట్ల తేలికపాటి నుండి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉంది. కాగా, నైరుతి రుతుపవనాలు రాగల మూడు రోజుల్లో ద్వీపకల్ప దక్షిణ భారత దేశంలోని మరికొన్ని భాగాలకు విస్తరించే అవకాశాలున్నాయని తెలిపింది.


## నెలాఖరున బీఆర్ఎస్ విస్తృత స్థాయి సమావేశం

**హైదరాబాద్, జూన్ 20 (వాయిస్ టుడే):** పార్టీ యంత్రాంగాన్ని భాగస్వాములను చేస్తూ మరిన్ని కార్యకలాపాలు చేపట్టేందుకు అవసరమైన కార్యాచరణపై ఇప్పటికే కేసీఆర్ కసరత్తు పూర్తి చేశారు. రాబోయే రోజుల్లో అనుసరించాల్సిన కార్యాచరణపై పార్టీ యంత్రాంగానికి దిశా నిర్దేశం చేసేందుకు ఈ నెలాఖరులో పార్టీ సమావేశాన్ని నిర్వహించాలని నిర్ణయించారు.

# కేసీఆర్.. ప్రజల బాట..

## సారొస్తున్నారు.. వరాలు కురిపిస్తున్నారు

- రైతుబంధు, ఉద్యోగులకు డీఏ బకాయిల విడుదలకు ఆదేశాలు
- క్షేత్రస్థాయిలో సీఎం కేసీఆర్ పర్యటనల జోరు
- ఎన్నికల ముంగిట మారిన ముఖ్యమంత్రి వైఖరి
- ఎక్కడికక్కడ వరాల జల్లులు



'ఆయన ఫామ్ హౌస్ సీఎం. లేదంటే ప్రగతి భవన్ గేటు కూడా దాటరు. గడీలా రాజ్యంలా పాలన సాగిస్తున్నారు. సామాన్య ప్రజలు ప్రభుత్వాధినేతను చూసి ఎన్ని నెలలైందో.. ఆ దేవుడికే ఎరుక' - తెలంగాణ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ పార్టీ అధినేత కేసీఆర్‌పై నిరంతర వినిపించే విమర్శలు. చివరకు తన మంత్రి వర్గ సహచరులకు కూడా ఆయన దర్శన భాగ్యం ఉండదని.. కీలకమైన ఫైళ్లు కూడా నెలల తరబడి పెండింగ్‌లో పెడతారనే అపవాదు, విమర్శలు ఉన్న సంగతి తెలిసిందే.

- హైదరాబాద్, వాయిస్ టుడే

**అయితే..** గత కొన్ని రోజులుగా పరిస్థితిని పరిశీలిస్తే.. సీఎం కేసీఆర్ వైఖరిలో స్పష్టమైన మార్పు కనిపిస్తోంది. ముఖ్యంగా ఎన్నికలు సమీపిస్తున్న వేళ.. ప్రజలకు చేరువయ్యేలా ఆయన అడుగులు వేస్తున్నట్లు స్పష్టమవుతోంది.

### వరుసగా పర్యటనలు

గత కొన్ని రోజులుగా కేసీఆర్ చర్యలను పరిగణనలోకి తీసుకుంటే.. వరుస పెట్టి పర్యటనలు సాగిస్తున్నారు. ఒక్క జూన్ నెలలోనే ఇప్పటి వరకు నాలుగు జిల్లాల్లో పర్యటించడంతోపాటు.. ఇంటిగ్రేటెడ్ కలెక్టరేట్ భవనాలను ప్రారంభించడం విశేషం. అంతేకాకుండా.. ఈ సందర్భంగా ఆయా జిల్లాల్లో నిర్వహించిన సభల్లో స్థానిక సమస్యలను ప్రస్తావించడమే కాకుండా వాటి పరిష్కారానికి అక్కడికక్కడే ఆదేశాలు జారీ చేయడమో లేదా రానున్న రోజుల్లో ఆ సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇవ్వడం తెలిసిందే. ఇటీవల మంచిర్యాల ఇంటిగ్రేటెడ్ కలెక్టరేట్ భవనం ప్రారంభోత్సవం సందర్భంగా నిర్వహించిన బహిరంగ సభలో.. ఆ జిల్లా సమస్యలు ప్రస్తావించడంతోపాటు.. ఆయిల్‌పామ్ పరిశ్రమ ఏర్పాటు, వికలాంగ్ పింఛన్లను వేయి రూపాయలు పెంచుతున్నట్లు ప్రకటించిన సంగతి తెలిసిందే.

**మహేశ్వరంలోనూ ఇదే తీరు**

తాజాగా తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా మహేశ్వరం మండలం తూములూరులో హరితాహారం కార్యక్రమంలో పాల్గొన్న కేసీఆర్ మహేశ్వరం మండలంపై వరాల జల్లు కురిపించారు. కందుకూరు వరకు మెట్రో రైలు పొడిగించడం - మిగతా 2వ పేజీలో



## మనసున్న కేసీఆర్‌ను మూడోసారి సీఎం చేద్దాం

**సిరిసిల్లలో మంత్రి కేటీఆర్ తొమ్మిదేళ్ల పాలనలో విప్లవాత్మక మార్పులు**


**ఆసరా పెన్షన్లు, రైతుబంధు, ఉచిత కరెంట్ ఇచ్చాం..**

**వివిధ అభివృద్ధి పనులు ప్రారంభించిన మంత్రి**

**సిరిసిల్ల, జూన్ 20 (వాయిస్ టుడే):** ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్ రావు తొమ్మిదేళ్ల పాలనలో అనేక రంగా ల్లో విప్లవాత్మక మార్పులు వచ్చాయని మంత్రి కేటీ రామారావు చెప్పారు. కరోనాతో రూ.లక్ష కోట్ల నష్టం వచ్చినా కల్యాణలక్ష్మి ఆగలేదని, ఆసరా పెన్షన్లు, రైతుబంధు, ఉచిత కరెంట్ ఇచ్చామని తెలిపారు. దివ్యాంగుల సంక్షేమానికి కృషి చేస్తున్నామని, దేశంలో ఆసరా పెన్షన్లు అధికంగా ఇచ్చే ప్రభుత్వం మనదేనని అన్నారు. ఇలాంటి మనసున్న కేసీఆర్‌ను మూడోసారి ముఖ్యమంత్రిని చేసుకుందామని చెప్పారు. మంగళవారం రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం గోరింట్యాలలో అదనపు తరగతి గదులు, ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలో జెడ్పీ హైస్కూల్ కాంప్లెక్స్, సిరిసిల్లలో వాలీ బాల్ అకాడమీని మంత్రి ప్రారంభించారు. దివ్యాంగులకు ఉపకరణాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడారు.

**మనసున్న ముఖ్యమంత్రి కాబట్టే..**

'మనసున్న ముఖ్యమంత్రి కాబట్టి కేసీఆర్ దివ్యాంగుల సంక్షేమానికి బాటలు వేస్తున్నారు. దివ్యాంగులకు పక్కనే ఉన్న ఛత్తీస్‌గఢ్‌లో రూ.200, కర్ణాటకలో - మిగతా 2వ పేజీలో



## అభివృద్ధి లేదంటే క్షమాపణ చెబుతా ప్రగతి నిరూపిస్తే ముక్కు నేలకు రాస్తారా..?

కాంగ్రెస్ నేతలకు మంత్రి జగదీశ్‌రెడ్డి సవాల్ 2 లో

# తొక్కతీస్తా.. నార తీస్తా.. ఏమిటీ భాష?

- ఎమ్మెల్యే ద్వారంపూడిని దూషించేందుకు మీ సమయాన్ని వృథా చేయొద్దు
- జనసేన అధ్యక్షుడు పవన్‌కల్యాణ్‌కు కాపునేత ముద్రగడ లేఖ



**కాకినాడ, జూన్ 20 (వాయిస్ టుడే):** జనసేన అధ్యక్షుడు పవన్‌కల్యాణ్ ఒకపక్క టీడీపీ, బీజేపీతో కలిసి పోటీ చేస్తానంటూ మరోపక్క తనను ముఖ్యమంత్రిని చేయాలని కోరడం హాస్యాస్పదంగా ఉందని కాపు ఉద్యమ నేత, మాజీ మంత్రి ముద్రగడ పద్మనాభం వ్యాఖ్యానించారు. కలిసి పోటీ చేస్తే ముఖ్యమంత్రిని చేయమని ఎలా అడుగుతున్నారో అర్థం కావడం లేదన్నారు. పవన్ 175 స్థానాల్లో పోటీ చేస్తే ముఖ్యమంత్రిని చేయాలని కోరడం తప్పు కాదన్నారు. ఓ పార్టీని స్థాపించాక పదిమంది ప్రేమను పొందాలేగానీ వీధి రౌడీ భాషలో మాట్లాడటం ఎంత మురకూ సమంజసమని ప్రశ్నించారు. ఈ మేరకు పవన్‌ను ఉద్దేశించి రాసిన లేఖను ముద్రగడ మంగళవారం మీడియాకు విడుదల చేశారు. పవన్ కల్యాణ్ అనుసరిస్తున్న తీరు, ప్రజాప్రతినిధులపై ఉపయోగిస్తున్న పరుష పదజాలాన్ని లేఖలో ముద్రగడ తీవ్రంగా తప్పుబట్టారు. 'ఈ లేఖ రాసినందుకు మీకు ఎక్కడా లేని కోపం రావచ్చు. మీ కోట్లాది మంది అభిమానులు నన్ను తుది ముట్టించే ప్రయత్నం చేయవచ్చు. అయినప్పటికీ నిజాన్ని నిర్భయంగా రాయక తప్పడం లేదు' అని అందులో పేర్కొన్నారు.

**రెచ్చగొట్టి పబ్బం గడుపుకోలేదు:** కులాన్ని అడ్డం పెట్టుకుని నేను నాయకుడిగా - మిగతా 2వ పేజీలో

## ముగిసిన బండి ఢిల్లీ పర్యటన

**రాష్ట్రంలోని తాజా పరిస్థితులు, పార్టీ కార్యక్రమాలపై ముఖ్య నేతలతో భేటీ**




**హైదరాబాద్, జూన్ 20 (వాయిస్ టుడే):** బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ ఒకరోజు పర్యటన కోసం ఢిల్లీ వెళ్లి మంగళవారం రాత్రి హైదరాబాద్ చేరుకున్నారు. సోమవారమే సంజయ్ బెంగళూరు వెళ్లి అక్కడి నుంచి ఢిల్లీ వెళ్లినట్టుగా పార్టీ వర్గాల సమాచారం. ఢిల్లీలో పార్టీ ముఖ్యనేతలతో ఆయన భేటీ అయినట్లు తెలుస్తోంది. రాష్ట్రంలో నెలకొన్న ప్రస్తుత పరిస్థితులు, పార్టీపరంగా చేపడుతున్న కార్యక్రమాలు, వాటికి ప్రజల నుంచి వస్తు న్న స్పందనపై భేటీలో చర్చకు వచ్చినట్లు - 2వ పేజీలో

## నేడు పొంగులేటి నివాసానికి రేవంత్

- కాంగ్రెస్ పార్టీలోకి రావాలని ఆహ్వానించేందుకు వెళ్లనున్న టీపీసీసీ చీఫ్
- ముందుగా జూపల్లి నివాసానికి, ఆ తర్వాత పొంగులేటి వద్దకు
- సాయంత్రం ఢిల్లీకి రేవంత్..
- రేపు రాహుల్‌తో భేటీ అయ్యే అవకాశం

2 లో



## జై తెలుగు పార్టీ ఆవిర్భావం

- కొత్త పార్టీని ప్రకటించిన సినీ గేయ రచయిత జొన్నవిత్తుల రామలింగేశ్వరరావు

2 లో




## లక్షలోపు రుణమాఫీ ఉత్తమాటేనా?

- కేసీఆర్ తీరుపై షర్మిల ధ్వజం

2 లో





## కాంగ్రెస్, బీజేపీ దొందూ దొందే

రెండో స్థానం కోసమే ఆ పార్టీల ఆరాటం: మంత్రి గంగుల 2 లో



## బీఆర్ఎస్ నేతలు పార్టీ మారేందుకు సిద్ధంగా ఉన్నారు

బీఆర్ఎస్‌ను గద్దె దింపేందుకే నా పాదయాత్ర: 2 లో




**హైదరాబాద్, జూన్ 20 (వాయిస్ టుడే):** 'తెలంగాణ' కలను సాకారం చేసిన అమరులకు ఇక నుంచి నిత్య నివాళి ప్రతిధ్వనించబోతోంది. వెలకట్ట లేని త్యాగధనులకు ఆరని రీతిలో నీరాజనాల దివ్వె జ్వలించబోతోంది. ప్రాణాలను తృణప్రాయంగా అర్పించి తెలంగాణ కలను సాకారం చేసిన త్యాగ్య ధనులకు ఘనమైన నివాళిగా ప్రభుత్వం గొప్ప స్మారకాన్ని నిర్మించింది. చారిత్రక హుస్సేన్‌సాగర్ చెంత లుంబిని పార్కును ఆనుకొని మరో అద్భుత దృశ్యంగా.. అ మరుల జ్ఞాపకాలు అరుణకాంతులై ఆకాశాన్ని ఎరుపెక్కించే 'తెలంగాణ అమరవీరుల స్మారకం' గురువారం ఆవిష్కృతం కానుంది. తెలంగాణ దశాబ్ది ఆరంభ ఉత్సవాల ముగింపు సందర్భంగా సీఎం కేసీఆర్ గురువారం సాయంత్రం 6.30 గంటలకు ఆవిష్కరించనున్నారు.

**రూ.180కోట్లతో..:** ఇటీవలే ఘనంగా ప్రారంభించుకున్న సచివా లయానికి ఎదురుగా రూ.180 కోట్ల వ్యయంతో వెలుగుతున్న ప్రమిద ఆకృతిలో ఆరు అంతస్తులుగా దీన్ని రూపొందించారు. అతుకులు లేని జర్మనీ నుంచి - మిగతా 2వ పేజీలో



## సాయం సరే..దరఖాస్తెలా?

**కుల, ఆదాయం సర్టిఫికెట్లు అందని బీసీల ఆవేదన పగలంతా తహసీల్దార్**

**ఆఫీసుల వద్ద పడిగాపులు మంగళవారంతో ముగిసిన 'రూ.లక్ష సాయం' గడువు**

**రాత్రి 12 వరకు మీ సేవా సెంటర్ల వద్ద దరఖాస్తుదారులు**

**సర్వర్ల డౌన్‌తో ఇబ్బందులు.. గడువు పెంచాలని విజ్ఞప్తులు**

2 లో

# కేసీఆర్‌ను మూడోసారి సీఎం చేద్దాం

(మొదటి పేజీ తరువాయి)

రూ.1,100, మహారాష్ట్రలో రూ.300, ప్రధాని మోదీ సొంత రాష్ట్రం గుజరాత్‌లో రూ.600 పెన్షన్ ఇస్తుంటే..మన రాష్ట్రంలో మాత్రం రూ.3,0 16 చొప్పున చెల్లిస్తున్నాం. వచ్చే నెలనుంచి రూ.4,0 16 ఇస్తాం. గుజరాత్‌లో 47 వేల మంది దివ్యాంగులకు పెన్షన్ ఇస్తున్నారు. అదే మన రాష్ట్రంలో 5.15 లక్షల మందికి ఇస్తున్నాం. వారి సంక్షేమానికి రూ.1,800 కోట్లు వెచ్చించాం. ఉద్యోగాల్లో 4%, డబుల్ బెడ్రూం ఇళ్లలో 5% రిజర్వేషన్లు కల్పించాం. ఇలా ఆసరా కల్పించడం తప్పని, ఆర్థిక వ్యవస్థ దెబ్బ తింటుందని ప్రధాని మోదీ చెబుతున్నారు. బడా వ్యాపారులకు రూ.12 లక్షల కోట్లు మాఫీ చేయడం మాత్రం మంచిదట. ఎవరేం అన్నా..ఇంకా సదరం సర్టిఫికెట్ రాని వారికి, అర్హత ఉండి పెన్షన్ రాని వాళ్లను గుర్తించి వారికి కూడా పింఛన్లు ఇస్తాం..' అని కేటీఆర్ తెలిపారు.

**బండి సంజయ్ అరపైసా సాయం చేయలే..**

'ఎంపీ బండి సంజయ్ బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడిగా ఉన్నారు. కేంద్రంలో ఆ పార్టీ అధికారంలో ఉన్నా అరపైసా సాయం చేయలేదు. ఒక్క నవోదయ పాఠశాల, మెడికల్ కాలేజీ అయినా, సిరిసిల్లకు మెగా పవర్‌లూమ్ క్లస్టర్, కరీంనగర్‌కు ట్రిపుల్ ఐటీ అయినా తేలేదు. కానీ కాళ్లళ్ల కట్టెలు పెడుతున్నారు..' అని విమర్శించారు. ఈ కార్యక్రమాల్లో ప్రణాళికా సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు బి.వినోద్ కుమార్, ఎమ్మెల్సీ రఘోత్తమరెడ్డి, ఎమ్మెల్యే రసమయి బాలకిషన్, పలు సంస్థల చైర్మన్లు, ఇతర ప్రజా ప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

**మన పిల్లలు ప్రపంచంతో పోటీ పడాలి**

'గంభీరావుపేటలో కేజీ టూ పీజీ స్కూల్ రాష్ట్రానికి ఆదర్శమైంది. అక్కడ ప్రభుత్వ హాస్టళ్లను కూడా ప్రారంభిస్తాం. విద్యతోనే వికాసం..విజ్ఞానం. ఒకతరం చదువుకుంటే ఇక వెనక్కి చూడాల్సిన పని ఉండదు. ప్రపంచంతో పోటీపడే స్థాయికి ఎదగాలి. జిల్లాలోని 60 స్కూళ్లలో ఆరు నుంచి పదో తరగతి వరకు పిల్లలకు కంప్యూటర్ బేసిక్స్ నేర్పిస్తున్నాం. ఈ నైపుణ్య శిక్షణ విజయవంతమైతే రాష్ట్రవ్యాప్తంగా సర్కారు స్కూళ్లలో అమలు చేస్తాం. బాలి కలకు ఆత్మరక్షణ కార్యక్రమాలు అన్ని పాఠశా లల్లో నిర్వహిస్తాం..' అని మంత్రి చెప్పారు.

## కాంగ్రెస్, బీజేపీ దొందూ దొందే

**కరీంనగర్:** కాంగ్రెస్, బీజేపీ దొందూ దొందేనని, పొద్దంతా తెలంగాణపై విషంచిమ్మే ఆ పార్టీల నాయకులు రాత్రివేళ ఒకచోట కలిసి మాట్లాడుకునే తత్వమని మంత్రి గంగుల కమలాకర్ ధ్వజమెత్తారు. రాష్ట్రంలో రెండోస్థానం కోసమే ఆ పార్టీల ఆరాటమని గంగుల ఎద్దేవా చేశారు. తానెవరి జోలికి పోనని..తన జోలికి ఎవరన్నా వస్తే వదిలిపెట్టబోనని ఆయన హెచ్చరించారు. మంగళవారం కరీంనగర్‌లో గంగుల మీడియాతో మాట్లాడారు. బీఆర్ఎస్, బీజేపీలు ఒక్కటేనని మాజీ ఎంపీ పొన్నం ప్రభాకర్ మాట్లాడటం విడ్డూరంగా ఉందన్నారు. మునుగోడు, హుజూరాబాద్ ఉపఎన్నికల ఫలితాలను పరిశీలిస్తే కాంగ్రెస్, బీజేపీ పార్టీలు ఒక్కటేనన్న విషయం స్పష్టమైందన్నారు. పొన్నం ప్రభాకర్, ఎంపీ బండి సంజయ్ తనపై కేసులు వేశారని, ఈసీకి ఫిర్యాదులు చేశారని, జైలుపంపించేందుకు కుట్రలు పన్నారని మండిపడ్డారు.

## జై తెలుగు పార్టీ ఆవిర్భావం

**గాంధీనగర్ (విజయవాడ సెంట్రల్):** తెలుగు భాషా సంస్కృతుల పరిరక్షణకు రాజకీయ వేదిక ఉండాలనే ఉద్దేశంతో సరికొత్తగా జై తెలుగు పార్టీని ఏర్పాటు చేసినట్లు సినీ గేయ రచయిత జొన్నవిత్తుల రామలింగేశ్వరరావు ప్రకటించారు. మంగళవారం విజయవాడ ప్రెస్‌క్లబ్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో పార్టీ పేరును ఆయన ప్రకటించారు. భాషా, సంస్కృతుల పట్ల రాజకీయ నాయకులు, ప్రజలకు అవగాహన ఉండాలని, వీటిపై ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టడమే తమ పార్టీ లక్ష్యమని చెప్పారు. పార్టీ విధివిధానాలు త్వరలో ప్రకటిస్తామన్నారు. ఐదు రంగులతో పార్టీ జెండా రూపొందించామని చెప్పారు.

# తొక్కతీస్తా.. నార తీస్తా.. ఏమిటీ భాష?

(మొదటి పేజీ తరువాయి)

ఎదగలేదు. కులాన్ని అడ్డు పెట్టుకుని ఎప్పుడూ ఏ పదవీ పొందలేదు. యువతను వాడుకుని భావోద్వేగాలు రెచ్చగొట్టి పబ్బం గడుపుకోలేదు. వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రతిపక్ష నేతగా ఉన్నప్పుడు జగ్గంపేట సభలో రిజర్వేషన్ల అంశం తన చేతిలో ఉండదని, అది కేంద్రం పరిధిలో ఉందని అన్నప్పుడు నేను ఇచ్చిన సమాధానం ఏమిటో పవన్ ఎవరినైనా అడిగి తెలుసుకోవాలి. పిల్లి సుభాష్ చంద్రబోస్, బొత్స సత్యన్నారాయణలలో ఒకరిని ముఖ్యమంత్రిని చేయమని కోరా. నేను కోట్లాది రూపాయల కోసం, సూట్‌కేసులకు అమ్ముడు పోవడానికి ఉద్యమం చేయలేదు. నాకంటే చాలా బలవంతుడైన ముద్రగడ నేను వదిలేసిన ఉద్యమాన్ని చేపట్టి కాపు యుమతకు రిజర్వేషన్ ఫలాలను ఎందుకు సాధించలేదో చెప్పాలి. పవన్‌కు రాజకీయ సలహాలు ఎవరిస్తున్నారో నాకు తెలియదు. ఆయన మాట్లాడే భాష వల్ల నష్టమేగానీ లాభం ఏమాత్రం ఉండదు. 'తొక్క తీస్తా.. నార తీస్తా.. కింద కూర్చోబెడతా.. చెప్పుతో కొడతా.. గుండు గీయిస్తా..!' లాంటి వ్యాఖ్యలు పదేపదే చేస్తున్నారు. ఇప్పటివరకూ ఎంతమందిని అలా చేశారో ఆయనే చెప్పాలి. పవన్ గతంలో నావద్దకు రాయబారులను పంపిస్తే ప్రత్యేక హోదా, రైల్వే జోన్, విశాఖ ఉక్కు, కడప స్టీల్ ప్లాంట్ తదితర సమస్యలపై పోరాడాలని సూచించా. పవన్‌కు నిజంగా రాష్ట్ర ప్రజలపై ప్రేమ ఉంటే ఈ సమస్యలపై యుద్ధం చేయాలి. అంతేకానీ నాలాంటి అనాథలపై కాదు.

**కాపు ఉద్యమానికి ద్వారంపూడి కుటుంబం సహకారం**

కాకినాడ సిటీ ఎమ్మెల్యే ద్వారంపూడి చంద్రశేఖరరెడ్డి, ఆయన తండ్రి భాస్కరరెడ్డి, తాత కృష్ణారెడ్డి తప్పుడు మార్గాల్లో సంపాదించారన్న పవన్ ఆరోపణల్లో ఏమాత్రం నిజం లేదు. ఆ కుటుంబంతో నాకు మున్నో ఏళ్ల అనుబంధం ఉంది. ఎప్పుడూ ఎక్కడికీ వెళ్లని కృష్ణారెడ్డి మాఇంట్లో శుభకార్యాలకు వచ్చి దీవించేవారు. 1984లో ఎన్టీఆర్ ప్రభుత్వంలో మంత్రి పదవిని నేను తీసుకోకపోవడంతో కృష్ణారెడ్డి, భాస్కరరెడ్డి ఉదయం 6 గంటలకు కిర్లంపూడి వచ్చి రెండు గంటలు నచ్చజెప్పారు. మంత్రి పదవి స్వీకరించి పది మందికి సహాయపడాలని ద్వారంపూడి కుటుంబం నాకు సలహా ఇచ్చింది. అలాంటి కుటుంబాన్ని దూషించేందుకు పవన్ తన విలువైన సమయాన్ని వృథా చేసుకోవద్దు. 1988లో విజయవాడ కాపునాడు సభకు సుమారు 100 లారీలను ఆ కుటుంబమే సమకూర్చింది. 1993 – 94 కాపు ఉద్యమ సమయంలో కోట్ల విజయభాస్కరరెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు పోస్టర్లు ముద్రించేందుకు మావద్ద రూ.50 కూడా లేని సమయంలో రూ.50 వేలతో పోస్టర్లు సిద్ధం చేసిన కుటుంబం ద్వారంపూడిదే. కాపు ఉద్యమాలకు సహాయం చేసిన వారిని విమర్శించడం పవన్‌కు తగదు. పవన్ ఆరోపణలు నిజమైతే కాకినాడలో ఎమ్మెల్యే ద్వారంపూడి చంద్రశేఖరరెడ్డిపై పోటీచేసి గెలుపొంది సత్తా చాటుకోవాలి. కాపు ఉద్యమాల్లో పాల్గొనని పవన్ తరచూ కాపులు పెద్దన్న పాత్ర పోషించాలనడం విడ్డూరం.

## ముగిసిన బండి ఢిల్లీ పర్యటన

(మొదటి పేజీ తరువాయి)

సమాచారం. మోదీ ప్రభుత్వం 9 ఏళ్ల పాలన పూర్తిచేసుకున్న సందర్భంగా ప్రస్తుతం తెలంగాణలో 'మహా జనసంపర్క్ అభియాన్'లో భాగంగా చేప డుతున్న ప్రచారం, ఈ నెల 30 దాకా చేపట్టబోయే కార్యక్రమాల పై చర్చించినట్లు పార్టీ వర్గాల సమాచారం. అభియాన్‌లో భాగంగా 25న నాగర్‌కర్నూల్‌లో పార్టీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా సభ ఖరారు కాగా, నెలాఖరులోగా ఖమ్మం పట్టణంలో కేంద్ర హోంమంత్రి అమిత్ షా బహిరంగసభ తేదీపై నిర్ణయం తీసుకొనే విషయంలోనూ సమాలోచనలు జరిపినట్లు బీజేపీ నేతలు చెబుతున్నారు. అమెరికా పర్యటన నుంచి ప్రధాని మోదీ తిరిగొచ్చాక రాష్ట్రంలో బహిరంగసభ లేదా రోడ్‌షో నిర్వహించేందుకు అనుమతి కోసం కూడా జాతీయ నేతలను సంజయ్ కోరినట్లు సమాచారం. ఈ నెలాఖరు వరకు రాష్ట్రంలో చేపట్టబోయే కార్యక్రమాలు, సభలు, సమావేశాల వంటి వాటికి కేంద్ర మంత్రులు, జాతీయ నేతలు పాల్గొనేలా కార్యాచరణ ఖరారు చేయాలని కోరినట్టు తెలిసింది.

**ఈటల, రాజగోపాల్‌రెడ్డిలకు నడ్డా ఫోన్?**

బీజేపీ నేతలు ఈటల రాజేందర్, కోమటిరెడ్డి రాజ గోపాల్‌రెడ్డిలతో జేపీ నడ్డా మంగళవారం ఫోన్లో మాట్లాడినట్లు సమాచారం. రాష్ట్రంలో ప్రస్తుతం చోటు చేసుకుంటున్న రాజకీయ పరిస్థితులు, పరిణామాలపై వారి నుంచి నడ్డా ఆరా తీసినట్లు తెలుస్తోంది. ఇతర పార్టీల నుంచి బీజేపీలో చేరిన కొందరు ముఖ్య నేతలు అసంతృప్తితో ఉన్నారని కొంతకాలంగా వార్తలు వస్తున్న విషయం తెలిసిందే. బీఆర్ఎస్‌పై పార్టీ నాయకత్వం ఒకింత మెతక వైఖరి ప్రదర్శిస్తోందనే భావనకు గురైన కొందరు నేతలు అసంతృప్తితో ఉన్న తీరుపై 'వలస నేతల ఉక్కపోత'శీర్షికతో 'సాక్షి' దినపత్రికలో ప్రచురితమైన వార్త చర్చనీయాంశ మైంది. ఈ నేపథ్యంలోనే నడ్డా వారికి ఫోన్ చేసి ఉంటారని భావిస్తున్నారు. కాగా, ఈటల ఎన్నికల కమిటీ చైర్మన్ పదవి తీసుకొనేందుకు విముఖత ప్రదర్శిస్తున్నట్లు చెబుతున్నారు. ఈ పరిణామాల మధ్య నడ్డా ఫోన్ చేసి ఈటల, రాజగోపాల్‌రెడ్డిలకు వివిధ అంశాలు వివరించి, నచ్చజెప్పినట్లు పార్టీ వర్గాల్లో చర్చ సాగుతోంది. ఈ ఏడాది చివర్లో తెలంగాణ సహా ఐదు రాష్ట్రాల ఎన్నికలు ఉన్నందున నాయకత్వం ఆయా అంశాలపై దృష్టి సారించేందుకు, నిర్ణయాలు తీసుకొనేందుకు మరికొంత సమయం పడుతుందని పార్టీ నాయకులు అభిప్రాయపడుతున్నారు.

## నేడు పొంగులేటి నివాసానికి రేవంత్

**హైదరాబాద్:** మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, మాజీ మంత్రి జూపల్లి కృష్ణారావు ఏ పార్టీలోకి వెళతారన్న దానిపై సస్పెన్స్ క్రమంగా వీడుతోంది. కాంగ్రెస్ పార్టీలో చేరేందుకు ఆ ఇద్దరూ సిద్ధమయ్యారని గత కొన్ని రోజులుగా జరుగుతున్న ప్రచారానికి ఊతమిస్తూ టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి బుధవారం ఆ ఇద్దరితో భేటీ కానున్నారు. బుధవారం మధ్యాహ్నం 12 గంటల తర్వాత ఆయన ముందుగా అత్తాపూర్ సమీపంలోని మాజీ మంత్రి జూపల్లి కృష్ణారావు ఇంటికి వెళ్లనున్నారు. అక్కడ జూపల్లితో భేటీ అయి ఆయన్ను పార్టీలోకి ఆహ్వానించిన అనంతరం జూపల్లిని వెంటబెట్టుకుని జూబ్లీహిల్స్ చెక్‌పోస్ట్ సమీపంలో ఉన్న పొంగులేటి నివాసానికి వస్తారని గాంధీభవన్ వర్గాలు చెబుతున్నాయి. అక్కడే ముగ్గురు నేతలతో పాటు మరికొందరు ముఖ్యులు భోజనం చేస్తారని, ఆ సమయంలోనే రేవంత్‌రెడ్డి వారందరినీ కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానిస్తారని తెలుస్తోంది. పొంగులేటి అండ్ టీంతో సమావేశమైన తర్వాత రేవంతరెడ్డి నేరుగా ఢిల్లీ వెళ్లనున్నట్టు సమాచారం. విదేశాల నుంచి ఢిల్లీకి వస్తున్న రాహుల్‌తో గురువారం రేవంత్ సమావేశమవుతారని, ఆయనతో మాట్లాడిన తర్వాత పొంగులేటి అండ్ టీం కలిసేందుకు రాహుల్ అపాయింట్‌మెంట్ తీసుకుంటారని తెలుస్తోంది. ఈ నేపథ్యంలో ఈనెల 25న లేదంటే నెలాఖరులోపు ఏదో ఒక రోజు రాహుల్‌గాంధీ వీలును బట్టి పొంగులేటి, జూపల్లి అండ్ టీం ఢిల్లీకి వెళ్లి రాహుల్‌గాంధీని కలిసి కాంగ్రెస్ పార్టీలో చేరికపై అధికారిక ప్రకటన చేస్తారని గాంధీభవన్ వర్గాలు చెబుతున్నాయి.

## త్యాగధనులకు నిత్య నీరాజనం

(మొదటి పేజీ తరువాయి)

తెప్పించిన స్టెయిన్‌లెస్ స్టీల్‌తో వెలుపలి భాగాన్ని డిజైన్ చేశారు. ఈ తరహాలో ప్రపంచంలో ఇప్పటి వరకు చికా గో, చైనా, దుబాయ్ లోనే నిర్మాణాలు రూపొందాయి. లుంబినీ పార్కులోని 3.29 ఎకరాల స్థలాన్ని ప్రభుత్వం దీనికి కేటాయించింది. ఇందులో 26800చ.మీ. విస్తీర్ణంలో భవనాన్ని నిర్మించారు. రెండో అంతస్తు సెల్లార్‌తో కలుపుకొని 6అంతస్తులుగా ఈ భవనం రూపుదిద్దుకుంది. ప్రమిద ఆకృతి లో భవనం ఉండగా, దానికి జ్వలిస్తున్న దీపం ఆకృతిని 26 మీటర్ల ఎత్తుతో ఏర్పాటు చేశారు. అద్దంతో రూపొందించిన తరహాలో ఆ భవనంలో వెలుపలి వాటి ప్రతిబింబాలు దర్శనమిస్తుండటం ప్రత్యేకంగా కనిపిస్తోంది.

## అభివృద్ధి లేదంటే క్షమాపణ చెబుతా ప్రగతి నిరూపిస్తే ముక్కు నేలకు రాస్తారా..?

**నల్లగొండ:** తొమ్మిదేళ్ల పాలనలో అభివృద్ధి జరగలేదని నిరూపిస్తే తాము క్షమాపణకు సిద్ధమని.. అభివృద్ధి జరిగిందని నిరూపిస్తే గల్లీ నుంచి ఢిల్లీ వరకు ముక్కు నేలకు రాస్తారా.. అని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి కాంగ్రెస్ నేతలకు సవాల్ విసిరారు. తెలంగాణ అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా మంగళవారం నల్లగొండలో జరిగిన విద్యా దినోత్సవంలో మంత్రి మాట్లాడారు. 9 ఏళ్ల కాలంలో జిల్లాలో అభివృద్ధి జరగలేదని, ఇందుకు సీఎం నల్లగొండ జిల్లా ప్రజలకు క్షమాపణ చెప్పాలంటూ ఇటీవల సీఎల్పీ నేత భట్టి విక్రమార్క చేసిన వ్యాఖ్యలను మంత్రి పరోక్షంగా ప్రస్తావించారు. 60ఏళ్లు పాలించిన మీరే రాష్ట్రాన్ని నాశనం చేశారని.. మీరు 60 ఏళ్లలో చేయలేనిది 9 ఏళ్లలో సీఎం కేసీఆర్ సాధించి చూపించారని చెప్పారు. తాను చెప్పే ఒక్క లెక్క తప్పయినా అన్న మాటకు కట్టుబడి ఉంటానన్నారు. కేసీఆర్ ఉద్యమ నాయకుడిగా, అన్ని అనుభవాలు ఉన్న వ్యక్తిగా తొమ్మిదేళ్ల పాలనలో అన్ని రంగాలను అభివృద్ధి చేశారని జగదీశ్‌రెడ్డి వివరించారు. నల్లగొండ జిల్లా అత్యధిక ధాన్యం పండించి దేశానికే అన్నంపెట్టే స్థాయికి ఎదగడం అభివృది కాదా అని ప్రశ్నించారు. కేసీఆర్ ఫ్లోరిన్ సమస్య శాశ్వత పరిష్కారానికి కృష్ణ జలాలు అందించారని ఆయన గుర్తుచేశారు. కార్యక్రమంలో నల్లగొండ జెడ్పీ చైర్మన్ బండ నరేందర్‌రెడ్డి, ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

## బీఆర్ఎస్ నేతలు పార్టీ మారేందుకు సిద్ధంగా ఉన్నారు

**కేతేపల్లి:** బీఆర్ఎస్ మళ్లీ అధికారంలోకి వస్తుందని నమ్మకం లేని ఆ పార్టీ నాయకులు గోడ దూకేందుకు సిద్ధంగా ఉన్నారని సీఎల్పీ నేత భట్టివిక్రమార్క అన్నారు. ఉత్తర తెలంగాణ మొదలుకుని నల్లగొండవరకు సబ్బండ వర్గాల ప్రజలు బీఆర్ఎస్ ప్రభుత్వంపై వ్యతిరేకతతో ఉన్నారని, ప్రజల సంపద దోచుకుంటున్న ప్రభుత్వాన్ని గద్దె దింపేందుకే తాను పాదయాత్ర చేపట్టానని ఆయన పేర్కొన్నారు. పీపుల్స్‌మార్చ్ పాదయాత్ర మంగళవారం నల్లగొండ జిల్లా కేతేపల్లి మండలంలో సాగింది. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. మోసపూరిత హామీలతో మభ్యపెడుతున్న కేసీఆర్‌ను ప్రజలు నమ్మే స్థితిలో లేరన్నారు. నక్కలగండి ప్రాజెక్టు వద్ద కుర్చీ వేసుకుని కూర్చుని పనులు పూర్తి చేయిస్తానని ఎన్నికల సమయంలో చెప్పిన కేసీఆర్‌కు.. ఇప్పటికీ కుర్చీ దొరకలేదా? అని ప్రశ్నించారు. ఏడేళ్లుగా పూర్తి చేయని 'పాలమూరు-రంగారెడ్డి'ఎత్తిపోతల ప్రాజెక్టును నాలుగు నెలల్లో పూర్తి చేస్తామంటూ ప్రజలను మరోసారి మోసం చేసేందుకు కేసీఆర్ ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు. డిండి ఎత్తిపోతల, ఎస్ఎల్‌బీసీ, బ్రాహ్మణ వెల్లెంల ప్రాజెక్టుల పనులు పూర్తి చేయించడంలో శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి, జగదీష్‌రెడ్డి ఇద్దరూ విఫలమయ్యారని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికా రంలోకి రాగానే జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇవ్వడంతో పాటు ఇళ్ల నిర్మాణానికి ప్రభు త్వం నుంచి రూ.5 లక్షల ఆర్థిక సాయం అందజేస్తామని చెప్పారు. సమావేశంలో భద్రా చలం ఎమ్మెల్యే పొదెం వీరయ్య, సూర్యాపేట మాజీ ఎమ్మెల్యే వేదాసు వెంకయ్య పాల్గొన్నారు.

## లక్షలోపు రుణమాఫీ ఉత్తమాటేనా?

**హైదరాబాద్:** రైతులందరికీ రూ. లక్ష లోపు రుణాలు మాఫీ చేస్తామని సీఎం కేసీఆర్ 2014, 2018 ఎన్నికల్లో హామీనిచ్చి ఓట్లు వేయించుకున్నారని, అధికారంలోకి వచ్చాక ఆ హామీ ఉత్తమాటగానే మిగిలిపోయిందా అని వైఎస్సార్ తెలంగాణ పార్టీ అధినేత్రి వైఎస్ షర్మిల ప్రశ్నించారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలనే లక్షణం సీఎం కేసీఆర్‌కి లేదన్నది స్పష్టమవుతోందన్నారు. రైతులకు విడతల వారీగా రూ.90 వేలలోపు రుణమాఫీ చేస్తామని చెప్పి కేవలం రూ.37 వేల లోపు రుణాలు ఉన్న వారికే రుణమాఫీ చేసి చేతులు దులుపుకున్నారని గుర్తు చేశారు.

# సాయం సరే..దరఖాస్తెలా?

**హైదరాబాద్/కుత్బుల్లాపూర్:** వెనుకబడిన వర్గాల్లోని కుల వృత్తులు, చేతి వృత్తుల వారికి ప్రభుత్వం ప్రకటించిన రూ.లక్ష సాయం కోసం దరఖాస్తు చేసుకునేందుకు అవసరమైన కుల, ఆదాయ ధ్రువీకరణ పత్రాల కోసం..బీసీ కులాల వారు కుత్బుల్లాపూర్ తహసీల్దార్ కార్యాలయం వద్ద రోజంతా పడిగాపులు కాశారు. దరఖాస్తుకు గడువు మంగళవారం ముగియనుండటంతో అధిక సంఖ్యలో బీసీలు అక్కడికి వచ్చారు. సాయంత్రం 6 గంటల సమయంలో కార్యాలయం గేటుకు తాళం వేయడంతో సర్టిఫికెట్లు అందనివారు సిబ్బంది కాళ్లావేళ్లా పడ్డారు. విధులు ముగించుకుని వెళ్తున్న తహసీల్దార్ సంజీవరావుకు తమ గోడు చెప్పుకున్నారు. సర్టిఫికెట్లు లేకపోతే లక్ష సాయం అందకుండా పోతుందని వాపోయారు. చింతల్‌కు చెందిన మంగలి సంగమేశ్వర్ చొక్కా విప్పి గేటు ముందు బైఠాయించారు. ఈ నెల 8న ఆదాయ పత్రం కోసం మీ సేవలో దరఖాస్తు చేశానని, మూడు రోజులుగా ఉదయం నుంచి సాయంత్రం వరకు కార్యాలయం చుట్టూ తిరిగినా పని అవలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. సర్టిఫికెట్ల కోసం ఇక్కడ 12,240 దరఖాస్తులు అందగా కేవలం 4 వేలు మాత్రమే పరిష్కారమయ్యాయి. కాగా సర్వర్ డౌన్ కారణంగా ఈ పరిస్థితి నెలకొందని తహసీల్దార్ చెప్పారు. సిబ్బంది పగలు, రాత్రి పనిచేస్తున్నారని వివరించారు. ఒక్క కుత్బుల్లాపూర్ మండలంలోనే కాదు రాష్ట్రవ్యాప్తంగా ఇదే పరిస్థితి ఉన్నట్టు తెలుస్తోంది. చాలామంది ఎప్పుడో దరఖాస్తు చేసుకున్నా మంగళవారం కూడా సర్టిఫికెట్లు అందలేదు. మరోవైపు సర్టిఫికెట్లు అందినవారు దరఖాస్తు చేసుకునేందుకు కూడా ఇబ్బందులెదురయ్యాయి.

**5 లక్షలకు పైగానే దరఖాస్తులు**

లక్ష రూపాయల సాయానికి దరఖాస్తు చేసుకునే గడువు మంగళవారం అర్ధరాత్రి 12 గంటలతో ముగుస్తుండడం, గడువు పెంచేది లేదని రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి గంగుల కమలాకర్ స్పష్టం చేయడంతో ఉదయం నుంచి రాత్రి వరకు రాష్ట్ర వ్యాప్తంగా అన్ని మీసేవా సెంటర్లు, ఇతర కంప్యూటర్ సెంటర్లు దరఖాస్తుదారులతో కిటకిటలాడాయి. మరోవైపు కుల, ఆదాయం సర్టిఫికెట్ల కోసం తహసీల్దార్ కార్యాలయాల వద్ద భారీగా క్యూలు కనిపించాయి.

# కేసీఆర్.. ప్రజల బాట..

(మొదటి పేజీ తరువాయి)

ఇందులో ప్రధానమైనదిగా చెప్పుకోవచ్చు. మండలంలోని పంచాయతీలకు ఒక్కొక్క పంచాయతీకి రూ. 15 లక్షలు చొప్పున నిధులు మంజూరు చేయడం, మెడికల్ కళాశాల ఏర్పాటుకు హామీ ఇవ్వడం, కమ్యూనిటీ హాల్ నిర్మాణం ఇలా స్థానిక సదుపాయాలపై హామీలు ఇచ్చారు.

**రైతుబంధు, ఉద్యోగులకు డీఏ బకాయిల మంజూరు:** మరోవైపు.. వానా కాలం పంటలకు సంబంధించి రైతులకు ఈ నెల 26 నుంచి రైతు బంధును అందించాలని ఆదేశాలివ్వడం.. ఇందుకోసం మంత్రి హరీశ్‌రావుకు పర్యవేక్షణ బాధ్యతలు అప్పగించడం చేశారు. అంతేకాకుండా.. ప్రభుత్వాన్ని నడపడంలో కీలకంగా ఉండే ఉద్యోగులకు డీఏ బకాయిలను విడుదల చేస్తూ కూడా ఆదేశాలు జారీ చేశారు. దీంతో ఆయా వర్గాల వారు హర్షం వ్యక్తం చేస్తున్నారు. అంతేకాకుండా.. ప్రభుత్వ ఆధీనంలోనే రైస్ మిల్లులను ఏర్పాటు చేసి.. రైతులకు ధాన్యం విక్రయంలో దళారుల ప్రమేయం లేకుండా.. అండగా నిలుస్తామని పేర్కొన్నారు.

**నిరంతర సమీక్షలతో.. చర్చలో**

సీఎం కేసీఆర్ విషయంలో ముఖ్యంగా ప్రస్తావించా ల్సిన మరో అంశం.. గత కొన్ని రోజులుగా ఆయా శాఖలతో నిరంతరం సమీక్షలు నిర్వ హిస్తూ.. ఆ శాఖలకు సంబంధించి ప్రగతిపై ఆరా తీస్తుండడం. దీంతో.. అధికార వర్గా ల్లోనూ కదలిక కనిపిస్తోంది. అంతేకాకుం డా.. ఆయా శాఖల మంత్రులు కూడా సంబంధిత నివేదికలు తెప్పించుకుని.. తమ శాఖ తాజా పరిస్థితులపై అవగాహన పొందుతున్నారు.

**ఎందుకీ మార్పు:** ఇదిలా ఉంటే.. సీఎం కేసీఆర్ వైఖరిలో ఇంతలా మార్పు రావడానికి కారణమేంటి అనే ఆశ్చర్యకరమైన చర్చ జరుగుతోంది. దీనికి వినిపిస్తున్న సమాధానం.. ఎన్నికలు సమీపిస్తున్న వేళ.. ప్రజలకు సన్నిహితంగా ఉండకపోతే ఇబ్బందికి గురవుతామని.. కేసీఆర్ గ్రహించి ఉం టారని.. ఇక్కడ ప్రభుత్వ అధినేత కంటే.. బీఆర్ఎస్ అధినేతగానే ఆయన వ్యవహార శైలిలో మార్పును గుర్తించాలని రాజకీయ విశ్లేషకులు అంటున్నారు. ఒకవైపు ప్రతి పక్షాలు ఏదో ఒక విధంగా నిరంతరం ప్రజ ల్లో కనిపిస్తున్నారు. కానీ.. అధికార బీఆర్ ఎస్ పార్టీ నేతలు మాత్రం.. భవిష్యత్తుపై బెంగతో.. టికెట్ వస్తుందో రాదో అనే ఆందోళనతో కాలం గడుపుతున్నారు. దీంతో.. తాను రంగంలోకి దిగకపోతే.. పరిస్థితులు ఇబ్బందికరంగా మారతాయని కేసీఆర్ గుర్తించి ప్రజల్లో కనిపిస్తున్నారనే వాదనలు కూడా వినిపిస్తున్నాయి. 'వచ్చే ఎన్నికల్లో అధికారం మాదే అని పైకి ధీమాగా చెబుతున్నప్పటికీ.. వాస్తవ పరిస్థితు లపై కొంత ఆదోళన బీఆర్ఎస్‌లో నెల కొంది. దీంతో.. ఓటర్లను ప్రసన్నం చేసు కు నే దిశగా ఇప్పటి నుంచే అడుగులు వేస్తు న్నా రు. అందుకే నిరంతర పర్యటనలు, హామీ లు' అనే విశ్లేషణలు కూడా జరుగుతు న్నాయి.

**కోడ్ కూసే నాటికి.. మరింతగా:** ముఖ్యమంత్రి కేసీఆర్... రాష్ట్రంలో ఎన్నికల కోడ్ కూసే నాటికి.. మరిన్ని పర్యటనలు సాగించినా ఆశ్చర్యపోనక్కర్లేదని, అదే విధంగా కోడ్ అమల్లోకి వచ్చే నాటికి.. దాదాపు అన్ని వర్గాలను సంతృప్తి పరిచేలా ప్రభుత్వ నేతగా హామీలు, ఆదేశాలు జారీ చేయడం ఖాయమనే అభిప్రాయాలు వినిపిస్తున్నాయి. వీటి ద్వారా ఎన్నికల్లో లబ్ధి పొందొచ్చనే ఉద్దేశం ఉంటుందని అంటున్నారు. ఎన్నికల కోడ్ వచ్చిన తర్వాత ఇచ్చేవి హామీలుగానే ఉంటాయి. వాటిని అమలు చేయడం కుదరదు. దీన్ని దృష్టిలో పెట్టుకుని ముందుజాగ్రత్తగా ప్రభుత్వ అధినేత హోదాలో ఆయా వర్గాలపై వరాల జల్లులు కురిపిస్తూ వారిని ప్రసన్నం చేసుకునే పనిలో ఉన్నట్లు తెలుస్తోంది.

**తండ్రికి తగ్గట్లుగా తనయుడు:** మరోవైపు.. డీ ఫ్యాక్టో సీఎంగా, భవిష్యత్తు సీఎంగా పార్టీ నేతలు చెప్పుకుంటున్న కేసీఆర్ కుమారుడు కేటీఆర్ సైతం.. తండ్రికి తగ్గ తనయుడిలా.. క్షేత్ర స్థాయిలో తీరిక లేకుండా పర్యటనలు సాగిస్తున్నారు. ఆయా వర్గాల సమస్యలను తెలుసుకుంటూ వారికి ప్రభుత్వం తరఫు నుంచి హామీలు ఇస్తున్నారు. అదే సమయంలో ప్రతిపక్షాలపై విరుచుకుపడుతూ, తాము చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు వాటి ప్రయోజనాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు కృషి చేస్తున్నారు. గడిచిన కొన్ని రోజులుగా ఆయన వరంగల్, సిరిసిల్ల, కరీంగనగర్ వంటి కీలక ప్రాంతాల్లో పర్యటించడమే ఇందుకు నిదర్శనంగా చెప్పొచ్చు.

> మొత్తంగా చూస్తే.. 'అవతార పురుషుడైనా అమ్మకు కొడుకే అన్న రీతిలో.. ఎంత పెద్ద నేతగా భావించుకున్నా.. ఓటరు ముందు తలొంచాల్సిందే అని.. ఇదే కేసీఆర్ వైఖరిలో మార్పునకు కారణమనే విశ్లేషణలు సాగుతున్నాయి.' ఏది ఏమైనప్పటికీ.. ఇప్పటి వరకు దర్శన భాగ్యమే పదివేలు అనుకునే నేత తమతో తిరగడం భవిష్యత్తులోనూ కొనసాగించాలని సామాన్య ప్రజలు కోరుకుంటున్నారు.

# తెలంగాణ విద్యా ప్రదాత సీఎం కేసీఆర్: ఎమ్మెల్యే కాలేరు



అంబర్ పేట:- జూన్ 20: (వాయిస్ టూ డే) సుమారు 1200 మంది ప్రైవేట్ మరియు ప్రభుత్వ పాఠశాలల విధ్యార్థులు, ఆ స్కూళ్ల ప్రిన్సిపాళ్లు మరియు ఉపాధ్యాయులతో పాల్గొనడంతో సభా ప్రాంగణం కళకళలాడింది. ఆద్యంతం ఉత్సాహంగా జరిగిన ఈ కార్యక్రమంలో, ప్రముఖ మోటివేషనల్ స్పీకర్ శ్రీ గంపా నాగేశ్వరరావు అతిథిగా విచ్చేసి తన ప్రసంగంతో విద్యార్థులలో ఉత్తేజాన్ని నింపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ గారు మాట్లాడుతూ, రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు దశలవారీగా మెరుగుపరిచేందుకు "మన ఊరు - మన బడి", "మన బస్తీ - మన బడి" అనే బృహత్తర కార్యక్రమాలను రూ.7289 కోట్లతో అమలు జరుపుతున్నారని, ఈ పథకం కింద డిజిటల్ విద్యతో పాటు 12 రకాల మౌలిక వసతులతో పాటు రాష్ట్రవ్యాప్తంగా 26,065 పాఠశాలల్లో మూడు దశల్లో ఏర్పాటవుతున్నాయని ఆయన చెప్పారు. కార్పొరేట్ కు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలు సిద్ధం అవడంతో విద్యార్థులు మరింత ఆసక్తిగా చదివి మంచి ఫలితాలు సాధిస్తున్నారని, అలాగే ప్రభుత్వ పాఠశాలల్లో పిల్లల ఎన్రోల్ మెంట్ విషయంలో తెలంగాణ ముందువరుసలో ఉందని ఆయన తెలిపారు. అలాగే దేశంలోకెల్లా అత్యధిక గురుకుల విద్యాలయాలు తెలంగాణలోనే ఉన్నాయని ఎమ్మెల్యే గారు పేర్కొన్నారు. ఓవర్సీస్ స్కాలర్షిప్ పథకం ద్వారా పేద విద్యార్థుల విదేశీ విద్య కలను సీఎం కేసీఆర్ గారు సాకారం చేస్తున్నారని తెలిపారు. పిల్లల భవితను మార్చిన విద్యా ప్రదాత గా గౌరవ సీఎం శ్రీ కేసీఆర్ గారు ఎప్పటికీ నిలబడి ఉంటారని ఎమ్మెల్యే గారు పేర్కొన్నారు. ప్రభుత్వ సంకల్పాన్ని బాగా అమలు చేస్తున్న విద్యా శాఖ అధికారులను, మంచి విద్యా బోధన అందిస్తూ విద్యార్థులను సొంత పిల్లల లాగా ప్రగతి బాటలో నడిపిస్తున్న ఉపాధ్యాయులకు ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ గారు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డీఈఓ విజయలక్ష్మి, ఐఓఎస్ నిజాముద్దీన్, ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల ప్రిన్సిపాల్స్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, బి.అర్.ఎస్. నాయకులు మధుసూదన్ రెడ్డి, ఎర్రబోలు నరసింహారెడ్డి, గెలువయ్య, చందు, మేడి ప్రసాద్ మరియు కార్యకర్తలు పాల్గొన్నారు



## ప్రభుత్వ విద్యా రంగంలో విప్లవాత్మక సంస్కరణలు

### ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

### నందిగామలో మన ఊరు మన బడి పథకం అభివృద్ధి పనుల ప్రారంభోత్సవం

పటాన్ చెరు: ప్రభుత్వ విద్యా రంగంలో విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ మన ఊరు మన బడి పథకం ప్రవేశపెట్టారని పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. పటాన్ చెరు మండలం నందిగామ గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక ఉన్నత పాఠశాలలో మన ఊరు మన బడి పథకం ద్వారా చేపట్టిన వివిధ అభివృద్ధి పనులను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలలో ఆధునిక వసతులతో కూడిన మౌలిక వసతులను కల్పించేందుకు ప్రభుత్వం ఈ పథకాన్ని ప్రవేశపెట్టడం జరిగిందని తెలిపారు. విద్యార్థులు ఆహ్లాదకరమైన వాతావరణంలో చదువుకునేందుకు వీలుగా అన్ని సౌకర్యాలు కల్పించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ సుష్మా శ్రీ వేణుగోపాల్ రెడ్డి, జడ్పిటిసి సుప్రజా వెంకట్ రెడ్డి, గ్రామ సర్పంచ్ ఉమావతి గోపాల్, ఎంపీటీసీ నాగజ్యోతి లక్ష్మణ్, సీనియర్ నాయకులు దశరథ్ రెడ్డి, వెంకట్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ విద్యారంగంలో విప్లవాత్మక ప్రగతి

### కార్పొరేటర్ పగుడాల శిరీషా బాబురావు



కూకట్ పల్లిబీజూన్ 20(వాయిస్ టుడే) తెలంగాణ విద్యారంగంలో విప్లవాత్మక ప్రగతి సాధించిన మన ఊరు-మన బడి కార్యక్రమం ద్వారా ప్రభుత్వ పాఠశాలలకు మహర్దశ కలిగిందని మంగళవారం తెలంగాణ విద్యా దినోత్సవాన్ని నిర్వహిస్తున్నామని కార్పొరేటర్ పగుడాల శిరీషా బాబురావు తెలిపారు. ఈ సందర్భంగా జనతానగర్ గర్ల్స్ హై స్కూల్, వివేక్ నగర్ ఎంపిపిఎస్ స్కూల్లో జరిగిన కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా విచ్చేసి జెండా వందనం చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ సాహెూ సర్కారు బడి స్వరాష్ట్రంలో కేసిఆర్ ఆధ్వర్యంలో సర్కారు బడులు బలోపేతమయ్యాయని ఆమె కొనియాడారు. ప్రతి బిడ్డకు మెరుగైన సౌకర్యాలు, మౌలిక సదుపాయాలు మరియు విద్యకు అర్హులని, నాణ్యమైన డిజిటల్ తరగతి గదులతో సహా పునరుద్ధరణను చూస్తుందని పేర్కొన్నారు.

# ప్రతి నిరుపేద బిడ్డడు చదువులో ఉన్నత శిఖరాలను అధిరోహించాలి

## రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి చామకూర మల్లారెడ్డి



మేడిపల్లి,జూన్ 20 (వాయిస్ టుడే ప్రతినిధి):- ప్రతి నిరుపేద బిడ్డడు చదువులో ముందంజలో ఉండి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి చామకూర మల్లారెడ్డి అన్నారు. తెలంగాణ దశాబ్ది ఉత్సవాలు భాగంగా మంగళవారం రోజు పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ మేడిపల్లి జిల్లా పరిషత్ ఉన్న పాఠశాలలో తెలంగాణ విద్యా దినోత్సవ కార్యక్రమన్ని పురస్కరించుకుని మేయర్ జక్క వెంకట్ రెడ్డి, 25వ డివిజన్ కార్పొరేటర్ శ్రీ దొంతిరి హరిశంకర్ రెడ్డి ఆధ్వర్యంలో పాఠశాలలో 30లక్షల వ్యయంతో నిర్మించిన అదనపు గదుల ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిధులు మంత్రి చామకూర మల్లారెడ్డి,గ్రంథాలయ చైర్మన్ దర్గా దయాకర్ రెడ్డి లు ఉమ్మడిగా కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మల్లారెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం వచ్చాక రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ ఆధ్వర్యంలో నిరుపేదకు ప్రతి ఒక్కరికి విద్యను అందించాలని దృక్పథంతో ఇంజనీరింగ్ మెడికల్ కాలేజీలను ఏర్పాటు చేసి మెరుగైన వసతులు కల్పించిన ఘనత సీఎం కేసీఆర్ కి దక్కిందని ఆయన పేర్కొన్నారు. విద్యార్థులకు హాస్టల్ వసతి, ఫీజు రియంబర్స్మెంట్, స్కాలర్షిప్లు అందించిన ఘనత సీఎం కేసీఆర్ కే దక్కిందని ఆయన వివరించారు. అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయులు సత్య ప్రసాద్ ఆధ్వర్యంలో విద్యార్థిని విద్యార్థులు తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలను ప్రతిబింబించే జానపద నృత్యాలతో అలరించారు. తదనంతరం పాఠశాల ఉపాధ్యాయుని ఉపాధ్యాయులను కార్పొరేటర్ దొంతిరి హరిశంకర్ రెడ్డి మర్యాదపూర్వకంగా శాలువతో సన్మానించి,పూలబొకే అందించారు. ఈ కార్యక్రమంలో డిఇఓ, మున్సిపల్ కమిషనర్,అధికారులు, కార్పొరేటర్లు,కో ఆప్షన్ సభ్యులు, మహిళా నాయకురాళ్లు, నాయకులు పెద్దలు 25వ డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు, కాలనీల వాసులు, ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.



## పార్కుల నిర్వహణ బాధ్యతలను అప్పగించిన కార్పొరేటర్ మందడి శ్రీనివాసరావు

కూకట్ పల్లిబీ జూన్ 20(వాయిస్ టుడే) ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ఆదేశానుసారం కూకట్ పల్లి హౌసింగ్ బోర్డు కాలనీ డివిజన్ లో 3 వ ఫేస్ లో ప్రారంభించిన పార్కులను కేపిహెచ్బి డివిజన్ కార్పొరేటర్ మందడి శ్రీనివాసరావు జీహెచ్ఎంసీ అధికారులు పార్కు నిర్వాహకులు సభ్యులతో సమావేశం నిర్వహించి అందరి సమ్మతితో పార్కుల నిర్వహణ బాధ్యతలను అప్పగించారు. ఇందులో భాగంగా ప్రొఫెసర్ జయశంకర్ చిల్డ్రన్ పార్క్, మరియు పంచవటి పార్కును పద్మకు అలాగే కొమరం భీమ్ మల్టీపర్పస్ గ్రౌండ్ పండు కు, పీవీ సింధు బ్యాట్మెంటన్ కోర్టును బాలుకు నిర్వహణ బాధ్యతలను అప్పగించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మందడి శ్రీనివాసరావు మాట్లాడుతూ కెపిహెచ్బి డివిజన్ కు ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు వందల కోట్ల రూపాయల నిధులు కేటాయించి ప్రజలకు కావాల్సిన మౌలిక సదుపాయాలు, పార్కులు డ్రైనేజీ, రోడ్లు వంటి పనులు దాదాపు 100 శాతం పూర్తి చేశామని, ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ప్రశాంతమైన వాతావరణాన్ని కల్పిస్తున్న ముఖ్యమంత్రి కేసీఆర్, ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు లకు కృతజ్ఞతలు తెలుపుతున్నామని అన్నారు. ఈ పార్కులను ప్రజలందరూ ఉపయోగించుకుని ఆరోగ్యాన్ని పరిరక్షించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అధికారులు డి. ఈ ఆనంద్, ఏ ఈ సాయి ప్రసాద్, యుబిడి సమత, డివిజన్ అధ్యక్షులు కృష్ణారెడ్డి, సురేష్ రెడ్డి, కట్టా నర్సింగరావు, మహబూబ్, జిఎల్ రెడ్డి, రాంబాబు నాయుడు, గపూర్, రాము, భాస్కర్ నాయి, త్రినాథ్, సాంబశివరావు, శ్రీరామ్మూర్తి, నారాయణమ్మ ,సుమతి, లీల పద్మ, సుబ్బలక్ష్మి, బేగం, రాజేశ్వరి, స్వరూప, సంగీత, సుకన్య, అనురాధ, కృష్ణకుమారి తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ విద్యా దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు విద్యాభ్యాసం చేయించిన కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి



బాలానగర్: జూన్ 20(వాయిస్ టుడే) తెలంగాణ దశాబ్ది సంబరాలలో భాగంగా మంగళవారం విద్యా దినోత్సవ కార్యక్రమాన్ని బాలానగర్ కార్పొరేటర్ అవుల రవీందర్ రెడ్డి ప్రారంభించారు. విద్యా దినోత్సవం సందర్భంగా ఫిరోజ్ గూడ మండల ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో జాతీయ జెండా ఆవిష్కరించి మరియు లైబ్రరీని ప్రారంభించి విద్యార్థులకు స్కూల్ యూనిఫార్మ్ పుస్తకాలు పంపిణి చేసిన అనంతరం నూతన విద్యార్థులకు విద్యాభ్యాసం చేయించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల్లో రీడింగ్ స్కిల్స్ పెంచే విధంగా పుస్తక పఠనం ద్వారా విద్యార్థులు తమ నైపుణ్యాలను మెరుగు పరచుకోవాలని కార్పొరేటర్ సూచించారు. దశాబ్ది ఉత్సవాలలో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా అన్నిరకాల విద్యా సంస్థల్లో సభలు ఏర్పాటు చేసి విద్యారంగంలో తెలంగాణ సాధించిన విజయాలను వివరించనున్నట్లు తెలిపారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత విద్యారంగంలో సమూల మార్పులు కనిపించాయని, గురుకులాలు, హాస్టళ్లు, యూనివర్శిటీలు. మన ఊరు - మన బడి కార్యక్రమం ద్వారా ఆధునీకరించిన తరగతి గదులు ఇప్పటికే అందుబాటులోకి వచ్చాయన్నారు. ఈ విద్యా సంవత్సరం నుంచి 9వ తరగతిలోనూ ఇంగ్లిష్ మీడియంను ప్రవేశపెడుతు న్నట్లు కార్పొరేటర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు సత్యమ్మ, ఉపాధ్యాయులు జనార్ధన్, శ్రీలత, అంజనీ కుమారి తోపాటు బీఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి మహమ్మద్ ఖాజా, నాయకులు సుధాకర్ రెడ్డి, రాంచందర్ ముదిరాజ్, మల్లారెడ్డి స్థానికులు ప్రభాకర్, యాదయ్య, సురేష్, శంకర్ గౌడ్, దశరథ్, బాలేష్, మాణిక్, థెరిస్సా, సుధ మరియు యువకులు, విద్యార్థులు పాల్గొన్నారు.



## నూతన మంచి నీటి పైప్ లైన్ పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్

అంబర్ పేట:- జూన్ 20: అంబర్ పేట డివిజన్ దుర్గ నగర్ లో 6.5 లక్షల రూపాయల అంచనా వ్యయంతో నూతనంగా వేయనున్న మంచి నీటి పైప్ లైన్ పనులను అంబర్ పేట నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీ కాలేరు వెంకటేష్ , అంబర్ పేట కార్పొరేటర్ ఇ.విజయ్ కుమార్ గౌడ్ తో కలిసి శంకుస్థాపన చేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ అంబర్ పేట డివిజన్ లోని దుర్గ నగర్ లో నల్ల నీటిలో పొల్యూషన్ వాటర్ వస్తుండడంతో నూతన పైప్ లైన్ ద్వారా మంచినీరు అందించాలని నూతన వాటర్ పైప్ లైన్ ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలియజేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ దుర్గ నగర్ లో ప్రజల అవసరాల మేరకు, కలుషిత నీటిని అరికట్టడంలో భాగంగా ఈరోజు మంచినీటి పైప్లైన్ ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలియజేశారు, ఈ కార్యక్రమంలో యాదగిరి రెడ్డి,వర్క్ ఇన్స్పెక్టర్ రమేష్,దుర్గ,శివరేజి ఇంచార్జ్ నరసింహ,రాజేష్,ఎలక్ట్రిసిటీ డిపార్ట్మెంట్,బీఆర్ఎస్ పార్టీ డివిజన్ ప్రధాన కార్యదర్శి జాఫర్, సీనియర్ నాయకులు,కార్యకర్తలు,స్థానిక బస్తీ ప్రజలు తిరుమలయ్య, దుర్గయ్య, లక్ష్మమ్మ,తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## వెంగళరావునగర్‌లో విద్యా దినోత్సవ సంబరాలు

జూబ్లీహిల్స్ జూన్ 20 (వాయిస్ టుడే) తెలంగాణ అవతరణ దినోత్సవం దశాబ్ది ఉత్సవాలలో భాగంగా విద్యదినోత్సవం కార్యక్రమాన్ని గౌరవనీయులు జూబ్లీహిల్స్ శాసనసభ్యులు భారత రాష్ట్ర సమితి హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు మాగంటి గోపినాథ్ జూబ్లీహిల్స్ నియోజకవర్గం వెంగళరావునగర్ డివిజన్ జవహర్‌నగర్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గోపినాథ్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ దేశంలో ఎక్కడ లేని విధంగా పేద విద్యార్థులకు ఓవర్సీస్ స్కాలర్ షిప్ పథకాన్ని విదేశీ విద్య కోసం తీసుకువచ్చారని, తెలంగాణ ప్రభుత్వం 7200 కోట్ల రూపాయలు మన ఊరు మన బడి కార్యక్రమానికి కేటాయించడం జరిగిందని అన్నారు. ఎమ్మెల్యే నిధుల నుండి ప్రతి సవంత్సరం 2 కోట్ల రూపాయలు సర్కారు బడుల్లో మౌలిఖ వసతుల కల్పనకు మన ఊరు మన బడి కార్యక్రమానికి తీసుకువచ్చి వాటి రూపురేఖల్ని మార్చడం జరిగిందని అన్నారు , జవహర్ ప్రభుత్వ పాఠశాలకు 50 లక్షల రూపాయలు మంజూరు చెయ్యడం జరిగిందని, ఈ పాఠశాలలో లో 92 పరిసెంట్ ఉతీర్ణత సాధించడం చాల గొప్ప విషయం అని అన్నారు, దేశంలోకెల్లా అత్యధిక గురుకుల విద్యాలయాలు కలిగిన ఏకైక రాష్ట్రం తెలంగాణ రాష్ట్రం అని అన్నారు ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి డి సి రమేష్, కార్పొరేటర్లు రాజకుమార్ పటేల్, దేదీప్య రావు, రాజకుమార్ పటేల్, సి ఎన్ రెడ్డి, జి టీ ఎస్ టెంపుల్ చైర్మన్ చిన్న రమేష్, అధ్యక్షులు సంజీవ, సంతోష్, కృష్ణమోహన్, నాయకులు వేణుగోపాల్ యాదవ్, విజయకుమార్, శ్యామరావు, గజ్జల బాలకృష్ణ, విజయసింహ, సిరాజ్, షరీఫ్, నజీర్, సత్యనారాయణ, పవన్ పాల్గొన్నారు.



## బాగ్ అంబర్ పేట డివిజన్‌లో ఘనంగా విద్యా దినోత్సవం

అంబర్ పేట:- జూన్ 20: (వాయిస్ టూడే) తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా బాగ్ అంబర్ పేట డివిజన్ మాజీ కార్పొరేటర్ కె. పద్మావతి డిపి రెడ్డి ఆధ్వర్యంలో విద్యా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. బతుకమ్మ కుంటలో గల ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల విద్యార్థులచే ర్యాలీ నిర్వహించారు. విద్యార్థులు ప్రదర్శించిన తెలంగాణ సాంప్రదాయ నృత్యాలు అందరిని ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా పద్మావతి డిపి రెడ్డి మాట్లాడుతూ.. తెలంగాణ రాకముందు ప్రభుత్వ పాఠశాలలో విద్యాభ్యాసం అధ్వానంగా ఉండేదని, తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత బ్రహ్మాండంగా తయారైంది అన్నారు. సర్కారు బడి అంటేనే భయపడే రోజుల నుంచి సర్కారు బడికి వెళ్తామనె రోజులు వచ్చాయని చెప్పారు. ఈరోజు విద్యావ్యవస్థలో ప్రభుత్వం ఎన్నో విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చిందని తెలిపారు. ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు తయారయ్యాయని, ప్రభుత్వ పాఠశాలల్లో కూడా డిజిటల్, కంప్యూటర్, యోగ వంటి తరగతులు నిర్వహిస్తున్నారని చెప్పారు. ప్రధానంగా ఇంగ్లీష్ మీడియంలో విద్యాబోధన జరుగుతుందన్నారు. సుశిక్షితులైన ఉపాధ్యాయులచే నాణ్యమైన విద్యా బోధన ప్రభుత్వ పాఠశాలల్లో అందుబాటులో ఉందని వెల్లడించారు. రాష్ట్రంలో ఎంతో మంది విద్యార్థులకు గురుకుల పాఠశాలలను ఏర్పాటు చేసి ప్రభుత్వం ఒక్కో విద్యార్థిపై లక్ష రూపాయల చొప్పున ఖర్చు పెడుతుందని వివరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, పలువురు బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## మణికొండ ఉన్నత పాఠశాలలో విద్యా దినోత్సవ వేడుకలు

రాజేంద్రనగర్ జూన్ 20( వాయిస్ టుడే) తెలంగాణ ఆవిర్భావ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా విద్యా దినోత్సవ వేడుకలు ఈరోజు మణికొండ మున్సిపాలిటీలోని పలు ప్రభుత్వ పాఠశాలలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం పాఠశాల ప్రధానోపాధ్యాయులు నిరంజన్ గారి అధ్యక్షతన కార్యక్రమానికి మణికొండ మున్సిపాలిటీ వైస్ చైర్మన్ నరేందర్ రెడ్డి, ఫ్లోర్ లీడర్ రామకృష్ణారెడ్డి గారు ముఖ్య అతిథులుగా పాల్గొని మణికొండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జాతీయ జెండాను ఎగరవేసి జాతీయ గీతా ఆలాపన చేసి తెలంగాణ అమరుల త్యాగాలను గుర్తుచేస్తూ వారి సేవలను కొనియాడారు. అనంతరం మనబస్తీ మనబడి తొలి మెట్టు కార్యక్రమం ద్వారా డిజిటల్ స్క్రీన్ బోర్డ్స్ ను ప్రారంభించి విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు స్కూల్ యూనిఫార్మ్స్ అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్స్ వసంత్ చౌహన్ గారు బి ఆర్ ఎస్ పార్టీ మున్సిపాలిటీ అధ్యక్షులు బుద్దొళ్ల శ్రీరామ్ గారు,మాజీ సర్పంచ్ యాలాల నరేష్ గారు బిజెపి అధ్యక్షులు బీరప్ప గారు నాయకులు రవికాంత్ రెడ్డి , రాఘవేంద్ర , ఎరుపుల కుమార్, శ్రావణ్, అందే లక్ష్మణరావు, శివగంగా, కిరణ్, దిలీప్, రాజేంద్రప్రసాద్, ముత్తంగి పాల్గొన్నారు.

వాయిస్ టుడే
జనగాత్రం - మననేత్రం
హైదరాబాద్
బుధవారం 21 జూన్ 2023

# విద్య దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు నోట్ బుక్స్ పెన్సిల్ పెన్నులు పంపిణీ



మెదక్ తూప్రాన్ (వాయిస్ టుడే): ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల విద్యా దినోత్సవం సందర్భంగా మెదక్ జిల్లా తూప్రాన్ మండలం ఇమాంపూర్ గ్రామంలో ప్రాథమిక పాఠశాలలో సర్పంచ్ గుర్ర ఎల్లం, ఉప సర్పంచు సత్యనారాయణ గౌడ్, పాఠశాల చైర్మన్ అల్లాడి రమేష్, సెక్రెటరీ లవణ్య ప్రిన్సిపాల్ రమేష్, వీరి అధ్యక్షతన ఉపాధ్యాయులు ప్రజాప్రతినిధుల మధ్య విద్యార్థులతో కలిసి ఉత్సవాలు నిర్వహించారు. విద్య దినోత్సవం సందర్భంగా తూప్రాన్ మండల ఉప సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు సత్యనారాయణ గౌడ్ తన సొంత డబ్బులతో నోట్ బుక్స్ పెన్నులు, విద్యార్థులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో జాతీయ జెండా ఎగరవేయడం జరిగింది. పిల్లలకు పాఠ పుస్తకాలు స్కూలు యూనిఫామ్ పంపిణీ చేశారు. ఆట వస్తువుల ద్వారా పిల్లలకు పరిజ్ఞానం పెంపొందించే రీతిలో నంబర్స్ డిజైనింగ్ మ్యాజిక్ గేమ్స్ నైపుణ్యతను పెంపొందించే దిశగా ఉపాధ్యాయులు విద్యార్థులకు ప్రజాప్రతినిధులకు వివరించారు. పలువురు ఆమెను ప్రశంసించారు.

అనంతరం తూప్రాన్ మండల ఉప సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు సత్యనారాయణ గౌడ్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ విద్యార్థుల భవిష్యత్తు కోసం పాఠశాల అభివృద్ధికి ఎంతో కృషి చేస్తున్నారని మన ఊరి మనబడి కార్యక్రమం వల్ల పాఠశాలలో ఎంతో అభివృద్ధి చెందుతున్నయని విద్యార్థులకు నాణ్యమైన విద్య అందుతుందని, మీడియాతో మాట్లాడుతూ తెలిపారు. నా వంతు సహాయంగా పిల్లలకు నోట్ బుక్స్ పెన్సిల్ పెన్నులు పంపిణీ చేశానన్నారు. సర్పంచ్ గుర్రం ఎల్లం మాట్లాడుతూ పాఠశాలలో ఉపాధ్యాయులు చక్కని విద్యను అందిస్తున్నారని ప్రైవేట్ స్కూళ్లకు దీటుగా గవర్నమెంట్ స్కూల్లోనే ముఖ్యమంత్రి కేసీఆర్ నేతృత్వంలో పిల్లలకు నానమైన విద్యాఅందుతాని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఎల్లం, పాఠశాల చైర్మన్ అల్లాడి రమేష్ , ప్రిన్సిపాల్ రమేష్, సెక్రెటరీ లావణ్య, ఆశ వర్కర్ ఉమా , ఉపాధ్యాయులు రిబుక, అంగన్వాడీ టీచర్లు, ప్రజా ప్రతినిధులు, విద్యార్థిని విద్యార్థులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## అత్యవసర సమయంలో 2 రక్తదానం చేయించిన యువ నాయకుడు మల్లెల అశోక్ యాదవ్




మక్తల్ జూన్ 20 (వాయిస్ టుడే): అత్యవసర సమయంలో రక్తం అవసరం ఉందని తెలుసుకున్న స్వచ్ఛంద సంస్థ సమస్తతో ఎంతోమంది పేదవారికి ఆదుకుంటున్న మల్లెల అశోక్ యాదవ్ విషయం తెలుసుకొని మహబూబ్ నగర్ గవర్నమెంట్ హాస్పిటల్ లో నారాయణపేట జిల్లా మరికల్ మండలం పెద్ద చింతకుంట గ్రామానికి చెందిన నీలమ్మ అనే మహిళకు అతి రక్తం అవసరం ఉందని డాక్టర్లు నిర్ధారించగా వెంటనే రక్తం అందించాలని తెలుపగా హాస్పిటల్కు చేరుకొని తన మిత్రునితో రక్తదానం చేయించారు అదే సమయంలో వేరే పేషెంట్ నుంచి ఫోన్ రావడంతో హన్వాడకు చెందిన సాయి కుషాల్ హాస్పిటల్ కు చేరుకొని మరో పేషెంట్ కు రక్తదానం చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో మల్లెల వెంకటన్న బొల్లారం రాజు ఎగిరే మల్లేష్ పాల్గొన్నారు.



## ఎస్ఎఫ్ఐ నాయకుల పై ఏబీవీపీ దాడి

కరీంనగర్, జూన్ 20( వాయిస్ టుడే): ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కరీంనగర్ పట్టణంలోని రావుస్ స్కూల్లో అక్రమంగా పుస్తకాలు, దుస్తువులు అమ్ముతున్నారన్న సమాచారంతో ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో స్కూలుకు వెళ్లి సమాచారం తెలుసుకుంటుండగా అక్కడే ఉన్నా ఏబీవీపీ నాయకులు మీకేం అవసరమంటూ, బూతులు తిడుతూ బయటకు వచ్చాక పక్క ప్రణాళిక ప్రకారంగా కర్రలతో దాడికి దిగారు. రెండు విద్యార్థి సంఘాలు కక్షపూరితంగానే దాడికి దిగడం జరిగింది, మీకు ఈ స్కూల్ తో ఏం సంబంధం అంటూ మాపై చేతులు వేస్తూ దురుసుగా వ్యవహరించారు, బయటికి వచ్చాక వారు కర్రలతో మా పై దాడికి దిగి. ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు అరవింద్ నుఒకరిని చేసి నలుగురు కొట్టారు, ఈ సందర్భంగా అరవింద్ మాట్లాడుతూ మా పై ముఖంపై వెన్నులో కడుపులో పెదాలు పైన పిడుగులు గుద్దుతూ అనంతరం కర్రలతో దాడికి దిగారు. నిరంతరం విద్యారంగ సమస్యల పైన పోరాటం చేసే ఎస్ఎఫ్ఐ ని సైదాంతికంగా ఎదుర్కొనలేక, ఇలా భౌతికంగా దాడులకు దిగడం సిగ్గుమాలిన చర్యని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి గజ్జల శ్రీకాంత్, జిల్లా అధ్యక్షులు అరవింద్, రోహిత్,వినయ్ ,ఆదిత్య,శివ సాయి పాల్గొన్నారు.



## ఘనంగా విద్య దినోత్సవం ఉత్సవాలు

చేవెళ్ల.. జూన్ 20 (వాయిస్ టుడే) తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా శంకర్పల్లి మండలంలోని జడ్పీహెచ్ఎస్ బాలుర, బాలికల ,ప్రాథమిక ,ఆదర్శ పాఠశాలల ఆధ్వర్యంలో మంగళవారం విద్య దినోత్సవం ఉత్సవాలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమాల్లో భాగంగా ఉదయం ఏడు గంటల నుంచి శంకర్ పల్లి లో భారీ ర్యాలీ నిర్వహించారు. ఆయా పాఠశాలల యాజమాన్య కమిటీలు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి జాతీయ జెండాను ఆవిష్కరించి జాతీయ గీతాలపన చేశారు .ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో అన్ని రకాల వసతులు నాణ్యమైన విద్యా ప్రమాణాలు పాటిస్తూ విద్యారంగంలో సరికొత్త ఒరవడిని కొనసాగించేందుకు కృషి చేస్తున్నామన్నారు. ప్రస్తుతం విద్యార్థులు కూడా మంచి ఫలితాలను సాధిస్తున్నారని... ఉపాధ్యాయుల ప్రభుత్వం ప్రోత్సాహంతో అన్ని పాఠశాలలో మంచి ఫలితాలు వస్తున్నాయని అన్నారు. భవిష్యత్తులో కార్పోరేట్ స్థాయి విద్యను అందించే లక్ష్యంతో ప్రభుత్వం ఆధ్వర్యంలో పలు కార్యక్రమాలు చేపట్టినట్లు పాఠశాలల ప్రధానోపాధ్యాయులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మోడల్ స్కూల్ ప్రధానోపాధ్యాయులు మహేశ్వరరావు, జిల్లా పరిషత్ బాలుర పాఠశాల ప్రధానోపాధ్యాయులు లక్ష్మయ్య, ఉపాధ్యాయులు ,విద్యార్థులు పాల్గొన్నారు.



## మహిళా గ్రంథాలయాన్ని ప్రారంభించిన మంత్రి గంగుల కమలాకర్

కరీంనగర్, జూన్ 20 (వాయిస్ టుడే): రాంనగర్ లోని 37వ డివిజన్ లో జిల్లా గ్రంథాలయ సంస్థ ఆధ్వర్యంలో మహిళా గ్రంథాలయాన్ని ఏర్పాటు చేశారు. ఇట్టి మహిళా గ్రంథాలయాన్ని డిప్యూటీ మేయర్ చల్ల స్వరూప రాణి హరిశంకర్ తో కలిసి ప్రారంభించిన రాష్ట్ర బీసీ సంక్షేమ మరియు పౌరసరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఆర్.వి. కర్ణన్, అడిషనల్ కలెక్టర్ గరీమ అగర్వాల్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ పొన్నం అనిల్ కుమార్ గౌడ్, కార్పొరేటర్ బోనాల శ్రీకాంత్, బండారి వేణు, తోట రాములు, ఎడ్ల అశోక్, భూమా గౌడ్, గుగిళ్ళ జయశ్రీ మరియు డివిజన్ మహిళలు, డివిజన్ ఆత్మీయత కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.



## పుస్తక పఠనాలయాలను ప్రారంభించిన శాసనసభ్యులు పైళ్ల శేఖర్ రెడ్డి

భువనగిరి, జూన్ 20 (వాయిస్ టుడే) :- విద్యార్థులు గ్రంథాలయాలలో పుస్తక పఠన చేసి ఎంతో ఉన్నత చదువులు చదివి, ఉన్నత స్థాయికి ఎదగాలని భువనగిరి ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి అన్నారు. భువనగిరి పట్టణం లోని స్థానిక 10,26 వార్డ్ లలో మంగళవారం రోజు జిల్లా గ్రంథాలయ సంస్థ అద్వర్యం లో ఏర్పాటు చేసిన పుస్తక పఠనాలయాలను ప్రారంభించి యువత, విద్యార్థులకు అవసరమయ్యే పుస్తకాలను అందుబాటులో ఉంచుతామని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని ఆయన అన్నారు. ప్రతినిధి విద్యార్థి మంచి చదువులు చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని దృక్పథంతో తెలంగాణ ప్రభుత్వం విద్య పట్ల మెరుగైన సేవలు అందిస్తుందని ఆయన అన్నారు. తెలంగాణ ప్రభుత్వ హాయంలో రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ అధికారం చేపట్టాక,హాస్టల్ విద్యార్థులకు సన్న బియ్యంతో పాటు మంచి బలవర్ధకమైన ఆహారాన్ని అందజేస్తూ, విద్యార్థులకు నాణ్యతమైన విద్యను అందజేస్తూ విద్యను అభివృద్ధి పథంలో నడిపిస్తున్న ఘనత ముఖ్యమంత్రి కే దక్కిందని చెప్పవచ్చునన్నారు.






## పేదోడు ఉన్నత విద్యను అందుకునేందుకు విద్యలో మెరుగైన వసతులు కల్పించిన చదువుల ప్రదాత సిఎం.కెసిఆర్

**భువనగిరి ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి**

**మన ఊరు మన బడి కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి,**

**కలెక్టర్ ప్రమేల సత్పత్తి**

భువనగిరి, జూన్ 20 (వాయిస్ టుడే ప్రతినిధి):- తెలంగాణ ప్రభుత్వం విద్యార్థులకు నాణ్యతమైన విద్యతో పాటు,వారి ఆరోగ్య విషయం లో కూడా శ్రద్ధ వహిస్తుందని, విద్యార్థులకు బలమైన పోషకాల కోసం మధ్యాహ్న భోజనం తో పాటు రాగి జావ కుడా అందజేస్తున్న ఘనత రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ కే దక్కిందని భువనగిరి ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి అన్నారు. దశాబ్ది ఉత్సవాలలో భాగంగా ఈరోజు భువనగిరి మండల్ అనాజీ పురం గ్రామంలోని మండల ప్రాథమిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో నిర్వహించిన "మన ఊరు మన బడి "కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పమేలసత్పతి తో,ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి కలిసి జాతీయ జెండా ఆవిష్కరించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం ఉన్నత పాఠశాల విద్యార్థుల తరగతి గదుల్లో డిజిటల్ క్లాసులను ప్రారంభించారు. ఆ తర్వాత వారి ఇరువురు కలిసి విద్యార్థులకు స్కూల్ యూనిఫామ్స్ పాఠ్యపుస్తకాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న భువనగిరి ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం వచ్చాకనే ప్రతి ఒక్క పేదవాడికి నాణ్యతమైన విద్యను అందజేసేందుకు సీఎం కేసీఆర్, విద్యా వ్యవస్థలో మార్పులు తీసుకొచ్చి,రెసిడెన్షియల్ పాఠశాల సంఖ్యను పెంచి ప్రతి ఒక్క పేదవాడు కార్పొరేట్ స్థాయిలో చదువుకునే విధంగా కృషి చేసిన చదువుల ప్రధాత, రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ దేనిని ఆయన పేర్కొన్నారు. ప్రతి నిరుపేద బిడ్డ కూడా ఉన్నత చదువులు, చదువుకోవాలని ఆలోచనతో ఇంజనీరింగ్, మెడికల్ కళాశాలలు పెంచి వారికి మెరుగైన సేవలు అందిస్తూ హాస్టల్ వసతులు, ఫీజు రియంబర్స్మెంట్ అందజేస్తూ విద్యార్థులను ఎంతో ఉన్నత స్థాయికి తీసుకెళ్లి, జాతీయస్థాయిలో గుర్తింపు తెచ్చేలా కృషి చేస్తున్నారన్నారు. జిల్లా కలెక్టర్ ప్రమేలా సత్పతి మాట్లాడుతూ నిరుపేద విద్యార్థులు విద్య పట్ల ప్రభుత్వం కల్పించే మెరుగైన వసతులను వినియోగించుకొని చదువులో ముందంజలో ఉండి, ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆమె వివరించారు. నేడు చదువు,క్రీడలతో పాటు సామాజిక సేవలో పాలుపంచుకుని విద్యార్థులు అభివృద్ధి పొందాలన్నారు. చదువు ఉంటేనే సమాజ వ్యవస్థ బాగుంటుందని, అప్పుడే రాష్ట్రం,దేశం బాగా అభివృద్ధి చెందుతుందని, ప్రతి ఒక్కరు చదువుకొని విద్యావంతులుగా ఎదిగి దేశ అభివృద్ధి కోసం పాటుపడాలన్నారు.

## విద్యార్థులు చదువుతోపాటు, క్రీడల్లో ఆసక్తి కనబరుస్తూ సామాజిక సేవలో పాలుపంచుకోవాలి

**జిల్లా కలెక్టర్,రెడ్ క్రాస్ సంస్థ జిల్లా అధ్యక్షులు పమేలా సత్పథి**

భువనగిరి, జూన్ 20 (వాయిస్ టుడే ప్రతినిధి) :- చదువుతోపాటు సామాజిక సేవల పట్ల అవగాహన పెంచుకోవాలని జిల్లా కలెక్టర్,జిల్లా రెడ్ క్రాస్ సంస్థ జిల్లా అధ్యక్షులు పమేలా సత్పథి విద్యార్థులకు సూచించారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో మంగళవారం రోజున జిల్లా రెడ్ క్రాస్ సంస్థ ఆధ్వర్యంలో 10వ తరగతిలో పదికి పది, జీపీఏ మార్కులు సాధించిన 39 మంది విద్యార్థులను అభినందించారు. ఇందులో భాగంగా17 మంది ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు, 22 మంది ప్రైవేటు పాఠశాలల విద్యార్థులు ఉన్నారు. జిల్లా కలెక్టర్, జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ దీపక్ తివారీ విద్యార్థులను అభినందిస్తూ మెమొంటోలు, సర్టిఫికెట్లు ప్రధానం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ పదవ తరగతి పరీక్షలో పదికి పది,జిపిఏ సాధించిన విద్యార్థులలో 32 మంది బాలికలు ఉండడం చాలా సంతోషంగా ఉందని ఆమె అన్నారు. విద్యార్థులు చదువులో ఉన్నత లక్ష్యాలను పెట్టుకొని, పట్టుదలతో ఉన్నత స్థాయికి ఎదిగేలా ప్రతి ఒక్కరు కృషి చేయాలని,లక్ష్యసాధనలో అలసత్వం,అశ్రద్ధ విడనాడాలని, చదువుతోపాటు క్రీడలు,సామాజిక సేవల పట్ల అవగాహన పెంచుకోవాలని అన్నారు. స్టూడెంట్ రెడ్ క్రాస్,యూత్ రెడ్ క్రాస్ విభాగాల కార్యక్రమాలలో విద్యార్థులు పాల్గొనాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి నారాయణరెడ్డి, జిల్లా రెడ్ క్రాస్ సంస్థ చైర్మన్ లక్ష్మీనరసింహారెడ్డి,వైస్ చైర్మన్ బాలాజీ, డైరెక్టర్లు అంజయ్య, హమీద్, రాంబాయి, శ్రీనివాస రెడ్డి, యూత్ రెడ్ క్రాస్ సభ్యులు మశ్చేందర్ తదితరులు పాల్గొన్నారు.



# అభివృద్ధితో పాటు సంక్షేమమే సర్కారు ధ్యేయం: ఎమ్మెల్యే రాజయ్య

రఘునాథపల్లి, జూన్ 20, (వాయిస్ టుడే) అభివృద్ధితో పాటు సంక్షేమమే సర్కారు ధ్యేయమని, విద్యార్థులకు విద్య ద్వారానే వివేకంతో పాటు విజ్ఞాన వికాసం కలుగుతుందని ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య అన్నారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా ఎమ్మెల్యే రాజయ్య మండలంలోని వెల్ది, ఆశ్వరావుపల్లి, కుసుంబాయితండా, వేపలగడ్డతండా, జాపరగూడెం, రఘునా దపల్లి మండల కేంద్రంలో ప్రగతి నివేదన యాత్ర నిర్వహించారు. అంతకు ముందు జాఫరగూడెం గ్రామంలో రూ.8 లక్షల ఏర్పాటు చేసిన గ్రామీణ క్రీడా ప్రాంగణాన్ని ఎమ్మెల్యే రాజయ్య ప్రారంభించడంతో పాటు రూ.20 లక్షల వ్యయంతో నిర్మించనున్న సీసీ రోడ్లకు, రూ.5 లక్షల వ్యయంతో నిర్మించే యాదవ సంఘం కమ్యూనిటీ హాల్ భవనానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా జరిగిన విద్యా దినోత్సవ కార్యక్రమంలో ఎమ్మెల్యే రాజయ్య పాల్గొని మాట్లాడుతూ.... ప్రభుత్వ పాఠశాలలో విద్యా ప్రమాణాలను మరింత మెరుగుపర్చడానికి ప్రభుత్వం మన ఊరు మన బడి కార్యక్రమం ద్వారా ప్రైవేటు పాఠశాలలకు దీటుగా అంతకు మించిన అన్ని మౌళిక సౌకర్యాలతో పాటు విద్యార్థులకు డిజిటల్ తరగతులు, కంప్యూటర్ విద్య పరిజ్ఞానంను పెంపొందించడానికి ప్రత్యేక కార్యాచరణ చేపట్టినందున విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.. సీఎం కేసీఆర్ చేపట్టిన పల్లె ప్రగతి, పల్లె ప్రకృతి వనం.



హరితహారం తదితర కార్యక్రమాలతో గ్రామాల రూపురేఖలు . మారాయని, అన్ని వర్గాల సంక్షేమం, రాష్ట్ర ప్రగతి కోసం సిఎం కేసీఆర్ నేతృత్వంలోని సర్కారు అనేక అభివృద్ధి కార్యక్రమాలతో పాటు సంక్షేమ పథకాలను అమలు చేస్తోందన్నారు. అర్హులైన పేదలందరికి గృహలక్ష్మి పథకం కింద పక్కా ఇంటి నిర్మాణం. కోసం ప్రభుత్వం రూ.3 లక్షలు ఇవ్వనున్నట్లు ప్రభుత్వ పథకాలను ప్రజలకు వివరించి వారి సమస్యలు తెలుసుకోవడం.కోసమే ప్రగతి నివేదన యాత్ర పేరుతో క్షేత్ర స్థాయిలో పర్యటిస్తున్నానని తెలిపారు. కార్యక్రమంలో నియోజకవర్గ ఇన్చార్జీ వై కుమార్ గౌడ్, వారాల రమేష్, నామాల బుచ్చయ్య,ముషిపట్ల విజయ్,పోకల శివకుమార్, కొయ్యడ మల్లేష్ తిరుమల్ రెడ్డి

తూముకుంట్ల సురేందర్ రెడ్డి, దేవేందర్ రెడ్డి, మడ్లపల్లి సునీత,తిప్పరపు రమ్య,నూనెముంతలా యాకస్వామి,పెండ్లి మల్లారెడ్డి, యాద రాములు, చీమలపాటి రవిం దర్, యాకస్వామి, పంచాయతీ కార్యదర్శులు భాస్కర్, సాయిబాబా, శ్రీలత, మధు, కవిత, శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు ఆధ్యాత్మిక ఉత్సవ కార్యక్రమం ఏర్పాట్లపై సమీక్ష సమావేశంలో పాల్గొన్న అదనపు కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి



భువనగిరి,జూన్ 21 (వాయిస్ టుడే ప్రతినిధి):- తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా రేపు 21వ తేదీన నిర్వహించే ఆధ్యాత్మిక దినోత్సవ కార్యక్రమం ఏర్పాట్లను జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ డి. శ్రీనివాస్ రెడ్డి అధికారులు, శాంతి సంఘాల సభ్యులతో సమీక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి నాగిరెడ్డి,జిల్లా మైనార్టీ సంక్షేమ శాఖ అధికారి యాదయ్య,శాంతి సంఘం సభ్యులు బట్టు రామచంద్రయ్య, భాను ప్రకాష్,దేవ ప్రసాద్ రావు, ఏషాల అశోక్,రెవరెండ్ సుదర్శన్, సందీప్, షరీఫ్, రఘువీందర్, మాయ కృష్ణ,అమరేశ్వర శర్మ, తాసిల్దారులు వెంకట్ రెడ్డి,జ్యోతి, జిల్లా కలెక్టరేట్ సూపరింటెండెంట్ నాగలక్ష్మి,దేవాదాయ శాఖ అధికారులు నరేందర్, సుమతి, తదితరులు పాల్గొన్నారు.



## మన ఊరు మనబడి కార్యక్రమంతో తెలంగాణ రాష్ట్రంలోని అన్ని పాఠశాలలు అభివృద్ధి

### మెదక్ పార్లమెంటు సభ్యులు కొత్త ప్రభాకర్ రెడ్డి

దుబ్బాక (వాయిస్ టుడే ):జూన్ 20, సిద్దిపేట జిల్లా దుబ్బాక మండలం ఆకారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. నూతన తరగతి గదులు. వంటగది. డైనింగ్ హాల్. ల్యాబ్ గదులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ కృషితో దేశంలో నెంబర్ వన్ గా విద్య శాఖను అభివృద్ధి చేసుకుంటామని కొనియాడారు. ప్రతి ఒక్కరూ ప్రభుత్వ పాఠశాలలోనే చదవాలని, ఆ విధంగానే తల్లిదండ్రులు కృషి చేయాలని కోరారు, గతంలో ఎన్ని ప్రభుత్వాలు మారిన విద్యా వ్యవస్థ అంతంత మాత్రంగానే ఉండేదని, ముఖ్యమంత్రి కేసీఆర్ వచ్చాక మన ఊరు మనబడి కార్యక్రమం ద్వారా పాఠశాలలను అభివృద్ధి చేస్తున్నామని చెప్పారు. ఆకారంలో పాఠశాల భవనం శిథిలావస్థకు చేరిందని కొత్త భవనానికి నిధులు మంజూరు చేయాలని గ్రామ సర్పంచ్ నాగభూషణం కోరగా స్పందించిన ఎంపీ పాఠశాల భవన నిర్మాణం కోసం నిధులు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. అనంతరం ప్రాథమిక పాఠశాలలో రీడింగ్ రూమ్ లను ప్రారంభించి, అత్యధిక ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులను సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కొత్త పుష్పలత మార్కెట్ కమిటీ చైర్మన్ జ్యోతి పలు గ్రామాల సర్పంచులు ఎంపీటీసీలు బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

# మంత్రి బస్టాండ్ నిర్మాణం చేపట్టాలి...?

**నాడు కూల్చారు నేడు మరిచారు**

**ప్రధాన బస్టాండ్ చౌరస్తాలో ఇష్టారాజ్యంగా వెలుస్తున్న అక్రమ షెడ్ల నిర్మాణాలు**

**అధికారుల నిర్లక్ష్యం వల్ల బస్సుల రాకపోకలకు ఇక్కట్లు**

**బాధ్యతారహితంగా వ్యవహరిస్తున్న అధికార యంత్రాంగం**

**434 సర్వే నెంబర్ ప్రభుత్వ భూమిలో బస్టాండ్ నిర్మాణం చేపట్టాలి**

**అధికారులు అక్రమ షెడ్ల నిర్మాణాలను తొలగించకపోవడం వెనుక మర్మం ఏమిటి...?**

**ప్రయాణికుల సమస్యల పట్ల అధికారుల అలసత్వం ఎందుకు**

**అక్రమార్కులతో అధికారులు కుమ్మక్కయ్యారా...?**

**ప్రభుత్వ భూమిలో అక్రమ షెడ్ల దందా ఎలా కొనసాగుతుంది...?**

**మున్సిపల్ రెవెన్యూ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు**

మేడ్చల్ ప్రతినిధి (వాయిస్ టుడే ) జూన్ 20 ః. జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ ప్రధాన బస్టాండ్ వద్ద గల 434 సర్వే నెంబర్ కు చెందిన ప్రభుత్వ స్థలంలో అక్రమార్కులు నిర్మించిన షెడ్ల నిర్మాణాలను తొలగించి ప్రయాణికుల సౌకర్యార్థం మేలిమి బస్టాండ్ నిర్మాణం చేపట్టి ప్రయాణికుల సమస్యలను పరిష్కరించాలని జవహర్ నగర్



స్థానికులు డిమాండ్ చేస్తున్నారు అత్యధిక జనాభా కలిగి ఉన్న జవహర్ నగర్ ప్రజలకు ప్రయాణ సౌకర్యార్థం 10 నిమిషాలకు ఒక బస్సు సౌకర్యం ఉన్నప్పటికీ ప్రయాణికులు వేచి ఉండేందుకు ఎలాంటి సౌకర్యం లేక నానా ఇబ్బందులు ఎదుర్కోవాల్సిన దుస్థితి నెలకొని ఉందని రోడ్డు పక్కన వేచి ఉండేందుకు స్థలం లేక నిరంతరం నానా విధములైన వాహనాల రాకపోకలతో రద్దీగా ఉండే రోడ్డుపై ప్రాణాలను అరిచేతిలో పెట్టుకుని నిమిషం ఒక గండంగా బస్సుల కోసం వేచి చూడాల్సిన పరిస్థితి ఉందని ప్రయాణికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు ఆర్టీసీకి అత్యధిక ఆదాయాన్నిచ్చే జవహర్ నగర్ ప్రయాణికులే కాకుండా ఆర్టీసీ అధికారులు నియమించిన కంట్రోలర్ కూడా కూర్చునేందుకు స్థలం లేక ఎన్నో ఇబ్బందులు ఎదుర్కోవాల్సిన పరిస్థితి జవహర్ నగర్ ను అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి తీరుతామని ప్రగల్భాలు పలుకుతూ ఫోటోలకు ఫోజులిస్తూ పత్రికలకు ప్రకటనలు ఇచ్చే ప్రజా ప్రతినిధులతో పాటు మేడ్చల్ నియోజకవర్గంలోనే అత్యధిక జనాభా నివాసముంటున్నటువంటి జవహర్ నగర్ ప్రజలు నా గుండెకాయ లాంటి వారు అని అనునిత్యం మభ్య పెట్టే మాటలతో సవతి తల్లి ప్రేమను కురిపించే మంత్రి మల్లారెడ్డికి జవహర్ నగర్ ప్రజల ప్రయాణ సౌకర్యార్థం రాబోవు రోజులను దృష్టిలో పెట్టుకొని బస్టాండ్ వద్ద గల 434 సర్వే నెంబర్ కు చెందిన ప్రభుత్వ స్థలంలో ఒక మంచి విశాలమైన బస్టాండ్ నిర్మాణం చేపట్టి ప్రయాణ సౌకర్యం కల్పించాలనే ఆలోచన రాకపోవడం జవహర్ నగర్ ప్రజల దురదృష్టమని భావించాల్సిన పరిస్థితి నెలకొందని ప్రజలు పాశ్చాత్తాపానికి గురవుతున్నారు మంత్రి మల్లారెడ్డి కి జవహర్ నగర్ ప్రజలపై నిజమైన తల్లి ప్రేమే ఉంటే ఎమ్మెల్యేగా మంత్రిగా నాలుగు సంవత్సరాల వ్యవధిలో జవహర్ నగర్ ప్రజలకు అభివృద్ధి కార్యక్రమాల్లో భాగంగా హైటెక్ సిటీ తరహాలో ప్రధాన రహదారి నిర్మాణం తో పాటు ప్రధాన బస్టాండు వద్దగల ప్రభుత్వ స్థలంలో విశాలమైన ప్రయాణ ప్రాంగణ నిర్మాణం చేపట్టి ప్రయాణికుల సమస్యను ఎందుకు పరిష్కరించలేదని ప్రజలు నిలదీస్తున్నారు ఈ ప్రధాన బస్టాండ్ వద్ద గల ప్రభుత్వ స్థలంలో వెలసిన అక్రమ షెడ్ల నిర్మాణాలను తొలగించాలని పత్రికా ప్రకటన ద్వారా అధికారులకు ప్రజలు విన్నవించుకున్నప్పటికీ ఇటు మునిసిపల్ కార్పొరేషన్ అధికారులు అటు రెవెన్యూ అధికారులు నిర్లక్ష్య ధోరణి అవలంబిస్తున్నారు తప్ప చర్యలు తీసుకున్న పాపాన పోలేదని స్థానికులు విన్నవించుకుంటున్నారు ఇకనైనా జవహర్ నగర్ ప్రజలు ప్రయాణ సమయంలో ఎదుర్కొంటున్న బాధలను దృష్టిలో పెట్టుకొని ప్రధాన బస్టాండ్ వద్ద గల ప్రభుత్వ స్థలంలో అక్రమార్కులు స్వలాభం కోసం అక్రమ మార్గములో చట్టానికి సవాల్ విసురుతు చట్టం మా చుట్టమే అన్నట్టుగా అక్రమ మార్గంలో నిర్మించిన అక్రమ షెడ్ల నిర్మాణాలను పూర్తిస్థాయిలో తొలగించి జవహర్ నగర్ ప్రజల ప్రయాణ సౌకర్యార్థం వినూత్నమైన రీతిలో విశాలమైన బస్టాండ్ నిర్మాణాన్ని చేపట్టి ప్రయాణికులు సమస్యను పరిష్కరించాలని జవహర్ నగర్ ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.



## చదువుపట్ల విద్యార్థులు ఆసక్తి కనబరిచి ఉన్నత స్థాయికి ఎదగాలి

### ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే గొంగిడి సునీత

భువనగిరి, జూన్ 20 (వాయిస్ టుడే ప్రతినిధి):- విద్యార్థులు చదువు పట్ల మంచి ఆసక్తి కనబరిచి విద్యలో అభివృద్ధి చెందాలని ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి అన్నారు. యాదాద్రి భువనగిరి జిల్లాలో దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా మంగళవారం ఆలేరు మండలం శారాజీపేట గ్రామం లో మన ఊరు,మన బడి పాఠశాల ను ప్రభుత్వ విప్,ఆలేరు ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి ప్రారంభించి విద్యార్థులకు పాఠ్య పుస్తకాలను అందించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం అధికారం చేపట్టగానే చదువులో మెలకువలు పాటించి, విద్యను మరింత అభివృద్ధి చేయాలి అనే దృక్పథంతో రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ ఎంతో పట్టుదలతో నిరుపేద విద్యార్థులకు నాణ్యతమైన విద్యను అందించి వారిని ఉన్నత శిఖరాలకు అధిరోహించాలని దృక్పథంతో, ప్రతి పేదోడికి ఉన్నత విద్యను అందాలని ఇంజనీరింగ్,మెడికల్ కళాశాలలో ఎన్నో పెంచారని, కళాశాలలో మెరుగైన సేవలు అందించి ఫీజు రీయంబర్స్మెంట్,స్కాలర్షిప్లు ఇచ్చిన ఘనత సీఎం కేసీఆర్ కే దక్కిందని ఆమె పేర్కొన్నారు. విద్య అభివృద్ధి చెందితే రాష్ట్రం,దేశం అభివృద్ధి పథంలో నడుస్తుందని,ప్రతి ఒక్కరు చదువులో ముందు ఉండి, ప్రభుత్వం ఇచ్చే రాయితీని పొంది చదువూలో ప్రతిభ కనబరచి ఉన్నత స్థాయికి ఎదగాలని ఆమె విద్యార్థులకు సూచించారు.

## బీసీ లక్ష రూపాయల ఆన్లైన్ ఉన్న సమయం పెంచాలి, బీసీ బంధు ప్రకటించాలి

### చట్టసభల్లో ఎమ్మెల్యే ఎంపీల బీసీలకు 50 శాతం వాటా కల్పించాలి. బీసీ సంఘాల డిమాండ్.



మెదక్ బ్యూరో, వాయిస్ టుడే న్యూస్ : మెదక్ జిల్లా తూప్రాన్ మున్సిపాలిటీలో బీసీ సంఘం నాయకులు బీసీ లోన్ల గడువును పెంచాలని, బీసీ బంధు ప్రకటించాలని చట్టసభల్లో బీసీలకు 60 శాతం ఎంపీ ఎమ్మెల్యేల వాటా పెంచాలని మీడియాతో బీసీ సంఘం నాయకులు మీడియా సమావేశంలో తెలిపారు. బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర నాయకులు శివకృష్ణ గౌడ్, గడ్డం ప్రశాంత్ కుమార్ మాట్లాడుతూ బీసీ లో ఉన్న గడువు పెంచాలని కులవృత్తుల అందరికీ బీసీ లో ఉన్న అందే విధంగా చూడాలని మున్నూరు కాపు, ముదిరాజ్ యాదవ గౌడ తదితర కులాలకు బీసీ లోన్లలో అవకాశం లేనందున బిసి ప్రజలు తీవ్ర ఆగ్రహం లో ఉన్నారని అందరికీ సమన్వయం వర్తింప చేస్తే చాలా సంతోషంగా ఉంటుందని , చట్టసభల్లో బీసీలకు ఎంపీ ,ఎమ్మెల్యేలు కోటాలో 50 శాతం వాటా రిజర్వేషన్ కల్పించాలని, రానున్న ఎలక్షన్ లో బీసీలు ఎటు మొగ్గుచూపితే అటే ప్రభుత్వం ఏర్పడుతుందని బీసీ సంక్షేమ సంఘం నాయకులు శివకృష్ణ గౌడ్, గడ్డం ప్రశాంత్ కుమార్,పిట్ల సాయిబాబా మీడియా సమావేశంలో తెలిపారు. బీసీ మెదక్ జిల్లా నాయకులు సాయిబాబా మాట్లాడుతూ బీసీ లో ఉన్న లో ఉన్నటువంటి ముదిరాజులు యాదవులు గౌడ్, మున్నూరు కాపులకు బీసీ లో ఉన్న లో పెట్టకపోవడంపై బీసీ ప్రజలు తీవ్ర అసంతృప్తితో ఉన్నారని, రాబోయే ఎలక్షన్లు లో 60 శాతం బీసీలు అనుకుంటే రాజ్యాధికారం ఆటే మల్లుతుందని ఇప్పటికైనా ప్రభుత్వాలు బీసీల బంధు కులవృత్తులకు ఆర్థిక సాయం అందే విధంగా చూడాలని బీసీ రాష్ట్ర నాయకులు గడ్డం ప్రశాంత్, మెదక్ జిల్లా బీసీ నాయకులు సాయి బాబా మీడియా సమావేశంలో తెలిపారు.



## ప్రభుత్వ బడులు నిరుపేదలకు వరం

### ప్రధానోపాధ్యాయురాలు చిల్లప అనురాధ

సైదాపూర్ (వాయిస్ టుడే): ప్రభుత్వ బడులు నిరుపేద విద్యార్థులకు వరం అని ఆకునూర్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు చిల్లప అనురాధ అన్నారు. మండలంలోని ఆకునూరు ఉన్నత పాఠశాలలో మంగళవారం దశాబ్ది ఉత్సవాలలో భాగంగా విద్యా దినోత్సవ సందర్భంగా విద్యారాలి నిర్వహించారు పాఠశాలలో విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి అనంతరం విద్యార్థులకు ఉచిత పాఠ్యపుస్తకాలు దుస్తులు పంపిణీ చేశారు అనంతరం ప్రధానోపాధ్యాయురాలు అనురాధ మాట్లాడుతూ ప్రభుత్వ బడుల్లో ఇంగ్లీష్ మాధ్యమంలో నాణ్యమైన విద్య బోధిస్తున్నామని అన్నారు చదువుతోపాటు పాఠశాలలో వాలీబాల్ లాంటి క్రీడలను కూడా ప్రోత్సహిస్తున్నామని అన్నారు. వేసవికాలంలో జిల్లా స్థాయి వేసవి వాలీబాల్ శిక్షణ శిబిరాన్ని మా పాఠశాలలో పీఈటి రాజ్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించామని అన్నారు. చాలామంది విద్యార్థులు వాలీబాల్ ఆటను నేర్చుకున్నారని అన్నారు. ఆకునూర్ పరిసర ప్రాంతాల్లోని విద్యార్థులు మా పాఠశాలలో చేరి విద్యనభ్యసించాలని కోరారు. చదువులో వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేకమైన శ్రద్ధ తీసుకుంటున్నామని తల్లిదండ్రులు ఆలోచించాలని అన్నారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు బైరి సుధాకర్ హన్మ %శీ%డ్ల భాస్కర్ గోదారి సమ్మయ్య గూడూరి రవీందర్ రెడ్డి కోట సమ్మయ్య రాజు భక్తు రాజకుమార్ విజయ్ కుమార్ స్వర్ణలత అంబు రామలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## ఇద్దరు నకిలీ డాక్టర్ల దంపతులను పట్టుకున్న మేడిపల్లి పోలీసులు

మేడిపల్లి, జూన్ 20 (వాయిస్ టుడే): మేడ్చల్ జిల్లా మేడిపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో గిరిధర్, సులెఖ రాణి అనే ఇద్దరు నకిలీ డాక్టర్లు అరెస్టు.. గిరిధర్, సులెఖ రాణి నకిలీ డాక్టర్లు ఇద్దరు దంపతులు. హైదరాబాద్, రాచకొండ కమీషనరేట్ పరిధిల వివిధ ప్రాంతాలలో అర్హతలు లేకున్నా నకిలీ సర్టిఫికెట్లు సృష్టించి, క్లినిక్ లు పెట్టి ఎండీ, ఎంబీబీఎస్ నకిలీ సర్టిఫికెట్లతో డాక్టర్లుగా చలామణి అవుతున్న గిరిధర్, సులెఖ రాణి ఇద్దరు దంపతులను, మల్కాజిగిరి ఎస్ఓటి పోలీసులు,మేడిపల్లి పోలీసులు సంయుక్తంగా దేకాయి ఆపరేషన్ చేసి అదుపులోకి తీసుకున్నారు. వీరు గత ముప్పై సంవత్సరాలుగా వివిధ ప్లేసులలో క్లినిక్ లు పెడుతూ, మార్చుతూ నకిలీ డాక్టర్లు గా చలామణి అవుతున్నారు.మేడిపల్లి పీఎస్ లో ప్రెస్ మీట్ లో మల్కాజ్గిరి డీసీపీ ధరావత్ జానకి, మల్కాజిగిరి ఎస్ ఓటి డీసీపీ గిరిధర్, మేడిపల్లి సీఐ గిరిదర్ పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్రం అభివృద్ధిలో దేశంలోనే నెంబర్ వన్.. విద్యారంగంలో కూడా మొదటి స్థానం సంతరించుకుంటుంది

## ప్రభుత్వ విప్ ఆలేరు శాసనసభ్యులు గొంగిడి సునీత మహేందర్ రెడ్డి



భువనగిరి,జూన్ 20 (వాయిస్ టుడే ప్రతినిధి):- తెలంగాణ రాష్ట్రంలో పాఠశాల తరగతి గదులలో ఉండాల్సిన అన్ని సౌకర్యాలను ముఖ్యమంత్రి కల్పిస్తున్నారని, ప్రభుత్వ విప్ ఆలేరు శాసనసభ్యులు గొంగిడి సునీత మహేందర్ రెడ్డి అన్నారు. మంగళవారం నాడు తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో విద్యా దినోత్సవ కార్యక్రమం స్థానిక ఏ.కే. ప్యాలెస్ లో పెద్ద ఎత్తున జరిగింది.

ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరైన ప్రభుత్వ విప్ గొంగిడి సునీతా మహేందర్ రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి సారథ్యంలో అన్ని రంగాలలో తెలంగాణ రాష్ట్రం దేశంలోనే నెంబర్ వన్ స్థానంలో ఉన్నదని,అలాగే విద్యారంగంలో కూడా మొదటి స్థానానికి చేరుకుంటున్నట్లు తెలిపారు. తరగతి గదులలో ఉండాల్సిన ప్రతి సౌకర్యాన్ని కల్పించడం జరుగుతున్నదని, విద్యారంగానికి ముఖ్యమంత్రి ఎంతో ప్రాధాన్యతను ఇస్తున్నారని అన్నారు. ఉపాధ్యాయులు విద్యార్థులను తమ పిల్లలుగానే భావించి బోధన చేస్తున్నారని, ఉపాధ్యాయ వృత్తికి గౌరవం తెస్తున్నారని,అలాగే తల్లిదండ్రులు కూడా తమ పిల్లలు బాగా చదువుకోవాలనే తపనతో వారి భవిష్యత్తుకు అన్ని విధాల అడ్డంగా ఉండాలని,తమ పిల్లలతో ప్రతి రోజూ రెండు గంటలైనా గడపాలని, పిల్లలను సరైన దారిలో పెట్టే అవకాశం తల్లిదండ్రులకు మాత్రమే ఉంటుందని అన్నారు. జిల్లా పరిషత్ చైర్మన్ ఎలిమినేటి సందీప్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల 21 రోజుల కార్యక్రమాలలో అన్ని శాఖల అభివృద్ధిని వివరిస్తున్నామని, ఈ రోజు విద్యా పండుగ చేసుకుంటున్నామని అన్నారు. ముఖ్యమంత్రి ప్రత్యేక శ్రద్ధతో మన ఊరు మనబడి కార్యక్రమాల ద్వారా ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతులు కల్పిస్తున్నారని, అలాగే ఇంగ్లీష్ మీడియం ప్రవేశపెట్టారని అన్నారు. భువనగిరి శాసనసభ్యులు పైళ్ళ శేఖర్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థుల చదువు పట్ల ముఖ్యమంత్రి ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నారని,ప్రభుత్వ పాఠశాలలో ఇంగ్లీష్ మీడియం ప్రవేశపెట్టి కార్పొరేట్ పాఠశాలల తరహాలో జరుగుతున్నట్లు తెలిపారు. వేలకోట్లతో పాఠశాలల్లో అభివృద్ధి పనులు చేపట్టి, విద్యార్థులకు నాణ్యమైన విద్యా బోధన కోసం మంచి ఆశయంతో ముఖ్యమంత్రి కృషి చేస్తున్నారని అన్నారు. ఉపాధ్యాయులు ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పెరిగేలా తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలని తెలియజేస్తూ, ప్రభుత్వ పాఠశాలలకు దూరంగా ఉన్న ఆవాసాలు,తండాలకు ఎలక్ట్రిక్ వాహన సౌకర్యం సమకూరిస్తే విద్యార్థుల సంఖ్య పెరుగుతుందని,అందుకు తగిన చర్యలు చేపడతామని అన్నారు. ఈ సారి పదవ తరగతిలో జిపిఏ పదికి పది వస్తే ప్రభుత్వ పాఠశాలలో ప్రవేశాల సంఖ్య పెరుగుతుందని, అందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలని ఆయన కోరారు.

జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ దీపక్ తివారి జిల్లాలో విద్యారంగం పట్ల గత తొమ్మిది సంవత్సరాలుగా చేపడుతున్న వివిధ కార్యక్రమాల ప్రగతి నివేదికను వివరించారు. జిల్లాలో మొత్తం 921 పాఠశాలల్లో 1,09,387 మంది విద్యార్థులు ఒకటి నుండి 12 వ తరగతి వరకు విద్యనభ్యసిస్తున్నారని, పాఠశాల విద్యాశాఖ ఆధ్వర్యంలో 744 ప్రభుత్వ పాఠశాలలు, 158 ప్రైవేటు పాఠశాలలు ఉన్నాయని,19 పాఠశాలలు సంక్షేమ శాఖల ఆధ్వర్యంలో నిర్వహించబడే రెసిడెన్షియల్ పాఠశాలలు ఉన్నాయని,వీటిలో మొత్తం 7531 మంది ఉపాధ్యాయులు పనిచేస్తుండగా, 3944 మంది ఉపాధ్యాయులు ప్రభుత్వ పాఠశాలల్లోను,3071 మంది ఉపాధ్యాయులు ప్రైవేటు పాఠశాలల్లో బోధిస్తుండగా, రెసిడెన్షియల్ పాఠశాలల్లో సుమారు 516 మంది ఉపాధ్యాయులు పని చేస్తున్నారని తెలిపారు. అరకొర వసతులతో,వెలసిన గోడలతో చితికిన తెలంగాణ ప్రభుత్వ బడి 'మన ఊరు మన బడి', 'మన 'బస్తీ - మన బడి' కార్యక్రమాలతో సకల వసతులతో కొత్త రూపును సంతరించుకున్నదన్నారు. పేద విద్యార్థులకు ఉన్నతమైన నాణ్యమైన విద్యను అందించేందుకు పాఠశాలల అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభించిన పథకమని, జిల్లాలోని 712 ప్రభుత్వ, స్థానిక సంస్థల పాఠశాలల్లో చదువుతున్న సుమారు 55012 మంది విద్యార్థులకు సమగ్రమైన, నాణ్యమైన విద్యనందించడడానికి ముఖ్యమంత్రి 28 మార్చి 2022 నాడు దీనికి శ్రీకారం చుట్టారని తెలిపారు. దశల వారీగా రానున్న 3 సంవత్సరాల కాలంలో సకల సౌకర్యాలతో ప్రభుత్వ పాఠశాలల రూపురేఖలను సమూలంగా మార్చి అత్యున్నత స్థాయిలో విద్యనందించేలా సమాజ భాగస్వామ్యంతో బడిని తీర్చిదిద్దుతున్నారని, ఇందులో భాగంగా మొదటి దశలో 251 (35 శాతం) పాఠశాలల్లో కార్యక్రమాన్ని ప్రారంభించుకోవడం జరిగిందని, తద్వారా మొదటి దశలో 19250 మంది విద్యార్థులు లబ్ధి పొందుతున్నారని, ఇందుకోసం 81 కోట్ల 4 లక్షల రూపాయలను ఖర్చు చేస్తున్నట్లు, మూడు దశలలో దీన్ని పూర్తి చేయడానికి 244 కోట్ల రూపాయలతో ప్రణాళికలు రూపొందించి ఖర్చు చేస్తున్నట్లు తెలిపారు. మన జిల్లాలోని 712 ప్రభుత్వ పాఠశాలల్లోని సుమారు 55012 మంది పిల్లలు మధ్యాహ్న భోజన పథకం ద్వారా లబ్ధి పొందుతున్నారని తెలిపారు. ఇందులో భాగంగా జిల్లాలోని 712 ప్రభుత్వ పాఠశాలల్లో 1వ తరగతి నుండి 10వ తరగతి వరకు చదువుకుంటున్న 55012 మంది విద్యార్థులకు ఉదయం రాగి జావను అల్పాహారంగా ఇస్తున్నట్లు, దీని వల్ల విద్యార్థులకు అవసరమైన కాల్షియం, ఇనుము, మినరల్స్, విటమిన్స్ వంటివి సమృద్ధిగా లభిస్తాయని తెలిపారు. విద్యార్థులందరూ నాణ్యమైన విద్యను పొందేలా చేయడానికి, ప్రాథమిక పాఠశాలలో 1 నుండి 5 తరగతుల విద్యార్థులలో సామర్థ్యాలను వెలికితీయడం కోసం 'తొలిమెట్టు' కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని, ఇందు కోసం జిల్లాలోని 1364 మంది ఉపాధ్యాయులకు శిక్షణా కార్యక్రమాలను నిర్వహించడం జరిగిందని,ఈ కార్యక్రమం ద్వారా 24919 మంది విద్యార్థులు నాణ్యమైన విద్యను పొందుతున్నారని తెలిపారు. స్నేహిత కార్యక్రమం ద్వారా జిల్లాలో 60 వేల మంది విద్యార్థులలో అవగాహన కల్పించడం జరిగిందని, అలాగే కేజీబీవీ పాఠశాలల్లో విద్యార్థులకు పర్సనాలిటీ డెవలప్మెంట్ తరగతులు నిర్వహించడం జరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పమేలా సత్పథి,జిల్లా గ్రంధాలయం సంస్థ అధ్యక్షులు అమరేందర్ గౌడ్,జిల్లా రైతు సమన్వయ సమితి కన్వీనర్ అమరేందర్,జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి సిహెచ్. కృష్ణారెడ్డి,జిల్లా విద్యాశాఖ అధికారి నారాయణరెడ్డి,జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ అధికారి యాదయ్య,ఎంపీపీలు నిర్మల, సుశీల, సుధాకర్ గౌడ్, జెడ్పిటిసిలు బీరు మల్లయ్య, అనురాధ, ప్రజా ప్రతినిధులు అధికారులు పాల్గొన్నారు.



## దుంపలపల్లి నుండి ధర్మారం రోడ్డు

### ఎన్నికల్లో ఇచ్చినటువంటి హామీని నిలబెట్టుకున్న ఎమ్మెల్యే రఘునందన్ రావు

దుబ్బాక (వాయిస్ టుడే): జూన్ 20, సిద్దిపేట జిల్లా దుబ్బాక మున్సిపాలిటీ పరిధిలోని దుంపలపల్లి నుండి ధర్మారం రోడ్డు గత ఎన్నికల్లో ఇచ్చినటువంటి హామీని నిలబెట్టుకున్న ఎమ్మెల్యే పి ఎం జి ఎస్ వై కేంద్ర నిధులతో ప్రధానమంత్రి గ్రామీణ సడక్ యోజన పథకం నిధులతో రోడ్డు నిర్మాణం పనులను పూర్తి కావడంతో రోడ్డును పరిశీలించిన ఎమ్మెల్యే రఘునందన్ రావు ఈ సందర్భంగా ఎమ్మెల్యే రఘునందన్ రావు మాట్లాడుతూ దశాబ్దాలుగా దుంపలపల్లి ధర్మారం సిద్దిపేట వీధిగా వెళ్లే దారి సిద్దిపేట జిల్లా అసెంబ్లీలో ఉన్నప్పటికీ కూడా రోడ్డు మరమాతులు చేపట్టలేదని చుట్టుప్రక్కల ప్రజలు పాలకుల దృష్టికి తీసుకువెళ్లిన రోడ్డు పనులు పూర్తి కాలేదని ప్రమాదాలకు గురవుతుందని చుట్టుపక్కల ఉన్న గ్రామాల వారు ఎమ్మెల్యే దృష్టికి తీసుకుపోగా ఎన్నికల్లో ఇచ్చిన మాట ప్రకారం సంవత్సరంలోనే ప్రధానమంత్రి సడక్ యోజన పథకం కింద కేంద్రం నిధులతో రోడ్డు పనులను నాణ్యత ప్రమాణాలు పాటించి అందివ్వడం జరిగిందని అన్నారు.

## మనబస్తీ మనబడిలో పాల్గొన్న మంత్రి మల్లారెడ్డి



మేడిపల్లి, జూన్ 20 (వాయిస్ టుడే ): ప్రభుత్వ పాఠశాలలో ప్రైవేటు స్కూల్లో మాదిరిగా విద్యా బోధన వసతులను కల్పించుటకు సీఎం కేసీఆర్ అహర్నిశలు కృషి చేస్తున్నారని మేడిపల్లి స్కూల్లో నిర్వహించిన రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా జడ్పిహెచ్ఎస్ స్కూల్లో నిర్వహించిన మనబస్తి మనబడి కార్యక్రమంలో ఆయన పాల్గొని విన్నవించారు స్కూల్ ఆవరణలోనే నూతన గదులను ప్రారంభించి స్కూలు విద్యార్థులకు స్కూల్ బుక్స్ మరియు స్కూల్ యూనిఫామ్స్ అందజేశారు. ఈ ఈ కార్యక్రమంలో భాగంగా మేయర్ జక్కా వెంకట్ రెడ్డి, దర్గా దయాకర్ రావు, డిప్యూటీ మేయర్ కుర్ర శివ గౌడ్, కార్పొరేటర్ హరి శంకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఐలాండ్ల నిర్మాణంతో నగరానికి సరికొత్త శోభ

### తీగల వంతెన కరీంనగర్ కు మణిహారం

### 2కోట్ల 42లక్షలతో సుందరకరించిన జంక్షన్‌లను ప్రారంభించిన మంత్రి

కరీంనగర్, జూన్ 20( వాయిస్ టుడే): మానేరు రివర్ ఫ్రంట్, కేబుల్ బ్రిడ్జి నిర్మాణాలతో పర్యాటకంగా దేశ చిత్రపటంలో కరీంనగర్ అగ్రస్థానంలో నిలువనుందని రాష్ట్ర బీసీ సంక్షేమ, పౌర సరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్ అన్నారు.ఈ సందర్భంగా మంత్రి గంగుల కమలాకర్ మాట్లాడుతూ కరీంనగర్ లో నిర్మిస్తున్న ఐలాండ్ లు నగరానికి సరికొత్త శోభను తీసుకురానున్నాయని అన్నారు. కరీంనగర్ స్మార్ట్ సిటీలో భాగంగా 82.50 లక్షల తో ఓల్డ్ పవర్ హౌస్ జంక్షన్,, 88 లక్షలతో హెచ్ కె ఆర్ జంక్షన్..71.50 లక్షలతో సదాశివ పల్లి ఫస్ట్ జంక్షన్ లను ప్రారంభించామని వెల్లడించారు.మానేరు రివర్ ఫ్రంట్ పనులు కూడా చురుకుగా సాగుతున్నాయని, ఆగష్టు15 లోగా మొదటి దశ 3.5 కిలోమీటర్ల వరకు చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. మానేరు రివర్ ఫ్రంట్ లో ప్రపంచంలోనే 3వదైన అతిపెద్ద ఫౌంటెన్ ను 60 కోట్లతో నిర్మిస్తున్నామని అన్నారు..డైనమిక్ లైటింగ్ సిస్టమ్ కేబుల్ బ్రిడ్జికి ప్రధాన ఆకర్షణగా నిలువనుందన్నారు.ఈ కార్యక్రమంలో నగర మేయర్ సునీల్ రావు, అడిషనల్ కలెక్టర్ గరిమ అగర్వాల్ , మున్సిపల్ కమిషనర్ సేవ ఇస్లవత్,, కార్పొరేటర్లు, నాయకులు పాల్గొన్నారు.





## ధరణి బాధితుల వేదిక ఆధ్వర్యంలో ప్రచార యాత్ర

దుబ్బాక (వాయిస్ టుడే జూన్ ):20, సిద్దిపేట జిల్లా దుబ్బాక మండలం పెద్ద చీకుడు గ్రామంలో సాగు పంటలు ధరణి బాధితుల వేదిక ఆధ్వర్యంలో ప్రచార యాత్ర నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వేదిక నాయకులు ఎల్లం, సంతోష్ ,లు మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రైతు సర్కారు అంటూ చెప్పుకోవడానికి పరిమితమైనాయి. కానీ రైతులను ఆదుకోవడంలో పూర్తిగా విఫలం చెందాయి. సాగు పంటలకు గిట్టుబాటు ధరలు లేక రైతులు మధ్య దళారి చేతిలో మోసం పోవడం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. రైతు రుణమాఫీ చేస్తామని చెప్పి ఇప్పటివరకు రుణమాఫీ మాట ఎత్తడం లేదు. అలా అనేక రైతు సమస్యలు ప్రతి గ్రామంలో నెలకొని ఉన్నాయి. రైతు సమస్యలను అధ్యయనం కోసం వారితో కలిసి నడవడం కోసమే" సాగు పంటలు ధరణి బాధితుల వేదిక" ఏర్పాటు అయిందని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం ధరణి పోర్టల్ తీసుకువచ్చి ఊరూ ఊర తగాదాలకు తావు ఇచ్చిందన్నారు. ధరణి ద్వారా 10 లక్షలకు పైగా రైతులు సమస్యల్లో కోరుకపోయారని అన్నారు. పాలక ప్రభుత్వాలు చెబుతున్న" ఈజి యాప్ డూయింగ్" అంటే పేద భూములు అయినటువంటి ,అసైన్డ్, బంజారా ,లావానా ,పైగా ,వ్యాక్స్, బోర్డు తదితర భూములను లాక్కొని బడా కార్పొరేట్ సంస్థలకు పెట్టుబడి దారి సంస్థలకు లీసులకు నింజుల పేర వేల ఎకరాలను అప్పనంగా అప్పజెప్పడమైన రైతు సర్కారు అంటే దశాబ్ది ఉత్సవాల ఎవరికోసం నిజంగానే తెలంగాణ ప్రజల మీద తెలంగాణ ప్రభుత్వంకు చిత్తశుద్ధి ఉంటే తక్షణమే ధరణి పోర్టల్ ను రద్దు చేయాలి రైతు రుణమాఫీని ఏకకాలంలో మాఫీ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు లక్ష్మణ్ , విష్ణు, మల్లేశం, శ్రీనివాస్, చంద్రం ,పెద్ద చీకుడు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



## మానవత్వం చాటుకున్న రాజా లక్ష్మణ్ రావు

### మానవత్వం పరిమళించే మంచి మనసుకు స్వాగతం.

### డబల్ బెడ్ ప్రజల కోరిక మేరకు బోరు వేయించిన మాజీ ఏఎంసీ వైస్ చైర్మన్.

దుబ్బాక (వాయిస్ టుడే) :జూన్ 20, సిద్దిపేట జిల్లా దుబ్బాక మండలం తిమ్మాపూర్ గ్రామంలో డబల్ బెడ్ ఇళ్ల ప్రజలు నీళ్లు లేక ఇబ్బందులు పడుతున్నారు. ఈ విషయాన్ని డబల్ బెడ్ గ్రామ ప్రజలు రాజా లక్ష్మణరావు, కొంత ఖర్చులతో బోరు వేయించి మానవత్వం చాటుకున్నారు. అడగగానే బోర్ వేయించి మానవత్వం చాటుకున్న రాజా లక్ష్మణ్ రావు, కి డబల్ బెడ్ ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు. ప్రజలు పడుతున్న ఇక్కట్లు చూసి తన సొంత డబ్బులతో డబల్ బెడ్ ఆవరణలో బోర్ వేయించిన లక్ష్మణరావు నీ శాలువాతో డబల్ బెడ్ రూమ్ ప్రజలు సత్కరించి ఈ కార్యక్రమంలో గోపాల్ రెడ్డి, తిరుపతి, రాములు ,రాజనర్స్ ,నవీన్, గంగారెడ్డి, గౌతమ్ ,కిరణ్ ,అనిల్ ,రాజనర్స్, వేణు, కిష్టయ్య, తదితరులు పాల్గొన్నారు.



## చెంగిచెర్ల ప్రజా పరిషత్ హైస్కూల్లో విద్యా దినోత్సవం

బోడుప్పల్, చెంగిచెర్ల, జూన్ 20 (వాయిస్ టుడే): తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాలలో భాగంగా మంగళవారం ఉదయం మండల ప్రజా పరిషత్ హైస్కూల్ చెంగిచెర్లలో విద్యా దినొత్సవనికి హాజరై నా కోర్పొరెటర్ బి%శీ%గి జంగయ్య యాదవ్ వారు మాట్లాడుతు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థుల సంక్షేమానికి అధిక ప్రాధాన్యతను, గురుకుల పాఠశాలలో నాణ్యమైన విద్యావిధానం, ఇంగ్లిష్ మీడియంలో బోధన, సన్న బియ్యంతో మధ్యాహ్న భోజనం, పౌష్టికాహారం వంటి విద్యాభివృద్ధి పథకాలను రాష్ట్ర ప్రభుత్వం సమర్థంగా అమలు చేస్తున్న నేపథ్యంలో విద్యార్థులతో వివిధ కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు కావలసిన మౌలిక సదుపాయాలు అన్నీ కల్పించామని మన కార్పొరేటర్ బింగి జంగయ్య యాదవ్ అన్నారు. ఈ కార్యక్రమం లో డిప్యూటి మేయర్ కోత్త లక్ష్మీ రవి గౌడ్ , కోర్పొరెటర్ కోత్త చెందర్ గౌడ్ , రంగా భ్రమన గౌడ్, రవిగౌడ్ ,గోపాల్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.




## ప్రెస్‌క్లబ్‌కు వాటర్ కూలర్ అందించిన గల్ఫ్ గంగపుత్ర సంఘం

జగిత్యాల, (వాయిస్ టుడే): తెలంగాణలో ఎన్నో సేవాకార్యక్రమాలతోపాటు గల్ఫ్ బాధితుల సమస్యలపై పోరాడుతున్న తెలంగాణ గల్ఫ్ గంగపుత్ర ఐక్యత సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో జగిత్యాల ప్రెస్ క్లబ్ కు వాటర్ కూలర్ ను అందజేశారు. తెలంగాణ గల్ఫ్ గంగపుత్ర ఐక్యత సంక్షేమ సంఘం వ్యవస్థాపకులు సముద్రాల శ్రీనివాస్ ఆధ్వర్యంలో మంగళవారం సాయంత్రం జగిత్యాల ప్రెస్ క్లబ్ లో అద్యక్షులు చిటి శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శి మల్లారెడ్డి లకు అందజేశారు. ఈ సందర్భంగా సముద్రాల శ్రీనివాస్ మాట్లాడుతూ గల్ఫ్ బాధితుల సమస్యలపై తమవంతు పోరాటం చేస్తున్నామని మీడియా ద్వారా ఆయా సమస్యలను ప్రభుత్వానికి చేరేలా సహకరించాలని కోరారు. గల్ఫ్ గంగపుత్ర ఐక్యత సంక్షేమ సంఘం ద్వారా ఎన్నో ప్రజా సేవ కార్యక్రమాన్ని చేపట్టామని శ్రీనివాస్ తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ గల్ఫ్ గంగపుత్ర ఐక్యత సంక్షేమ సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ ఉట్నూరి రవి, బోర విశ్వనాథ్, జెల్ల సంతోష్ తోపాటు పాత్రికేయులు సంపూర్ణచారి, సిరిసిల్ల వేణుగోపాల్, వంశీ, మదన్, రాజుకుమార్, లక్ష్మణ్ రెడ్డి, నారాయణ రెడ్డి, ప్రభాకర్ తోపాటు పలువురు ఉన్నారు.

# దివ్యాంగులకు ప్రభుత్వం అన్ని విధాలుగా ఉంటుంది

## - మంత్రి కేటీ రామారావు



సిరిసిల్ల,జూన్ 20 (వాయిస్ టుడే) మంగళవారం సిరిసిల్ల పట్టణంలోని పద్మానాయక్ ఫంక్షన్ హాల్లో వికలాంగులకు (1220 మందికి) సహాయాలు, ఉపకరణాల పంపిణీ మంత్రి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ దివ్యాంగులకు ఉపకరణాల పంపిణీలో భాగంగా 426 మందికి చెవి మెషీన్లు, 168 మందికి క్రచెస్, 130 మందికి చేతితో నడిపే త్రిచక్ర వాహనాలు, 75 మందికి వీల్ చైర్లు, 160 మందికి మోటార్ సైకిళ్ళు, 136 మంది కంటి చూపు లేని వారికి స్మార్ట్ ఫోన్, వాకింగ్ స్టిక్స్, 40 టెలివిజన్లు, 103 ఇతర ఉపకరణాలు 1 వేయి 220 మంది దివ్యాంగుల కోసం దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా పంపిణీ చేస్తున్నామని అన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ గారి నాయకత్వంలో దేశంలో ఏ రాష్ట్రంలో చేయని విధంగా మన రాష్ట్రంలో దివ్యాంగులకు మేలు చేస్తుందని, రాష్ట్రంలో ఉన్న 5 లక్షల 16 వేల మంది దివ్యాంగుల సంక్షేమం కోసం ప్రతీ సంవత్సరం 1 వేయి 800 కోట్ల రూపాయలను ఖర్చు చేస్తుందని తెలిపారు. గత తొమ్మిది సంవత్సరాల్లో 10 వేల 310 కోట్ల రూపాయలను రాష్ట్ర ప్రభుత్వం ఖర్చు చేసిందని స్పష్టం చేశారు. ప్రతీ సంవత్సరం 1 వేయి 540 కోట్లు పెన్షన్ల కోసమే ప్రభుత్వం ఖర్చు చేస్తుందని అన్నారు. ఛత్తీస్ ఘడ్ రాష్ట్రంలో 1 లక్ష 22 వేల 813 మంది దివ్యాంగులకు కేవలం 200 వందల రూపాయల పెన్షన్ మాత్రమే ఇస్తుందని, కర్ణాటకలో 1 వేయి 100 రూపాయలు, కేరళలో 1 వేయి 300 రూపాయలు, మధ్య ప్రదేశ్ లో 300 రూపాయలు, మహారాష్ట్రలో 300 రూపాయలు, గుజరాత్ లో 600 నుండి 1000 రూపాయల పెన్షన్, మన రాష్ట్రంలో 5 లక్షల 10 వేల మంది దివ్యాంగులకు ఇటీవలే వేయి రూపాయలు పెంచడంతో 4 వేల 16 రూపాయల పెన్షన్ ఇస్తున్న ఒకే ఒక్క రాష్ట్రం తెలంగాణ అని అన్నారు. ఇలాంటి పనులు చేయాలంటే ముఖ్యమంత్రులకు, ప్రభుత్వానికి మనసు ఉండాలని తెలిపారు. సమైక్య రాష్ట్రంలో దివ్యాంగులకు ఆర్థిక సహాయం అందజేయడం కోసం ఎకానమిక్ సపోర్ట్ అనే పథకం ఉండేదని, అందులో భాగంగా 30 వేల రూపాయలు మాత్రమే ఇచ్చేదని, మన తెలంగాణ రాష్ట్రంలో దీనిని 1 లక్ష రూపాయలకు పెంచి, ఇప్పటివరకు 36 కోట్ల 86 లక్షల రూపాయలను ఈ తొమ్మిది సంవత్సరాల్లో పంపిణీ చేశామని పేర్కొన్నారు. దివ్యాంగులకు వివాహ ప్రోత్సాహం అందజేస్తున్నామని, ఇందులో భాగంగా ఇప్పటివరకు 37 కోట్ల 83 లక్షల రూపాయలను అందేశామని తెలిపారు. ఉమ్మడి రాష్ట్రంలో దివ్యాంగుల కోసం తక్కువ ఉపకరణాలు ఇచ్చేవారని, మన రాష్ట్రంలో 1 లక్ష 15 వేల విలువ గల వాహనాన్ని ఉచితంగా అందిస్తున్నామని, 42 వేల 417 మందికి 45 కోట్ల 23 లక్షల రూపాయలను ఖర్చు చేసుకున్నామని అన్నారు. 2 కోట్ల మూలనిధిని ఏర్పాటు చేసి, 10 కోట్ల 50 లక్షల రూపాయలను రాష్ట్ర ప్రభుత్వ నిధి నుంది ఖర్చు చేసుకున్నామని తెలిపారు. అలాగే ఏమైనా సమస్యకు ఉంటే తెలపడం కోసం 155326 టోల్ ఫ్రీ నెంబర్ ను ఏర్పాటు చేశామని, చదువుకున్న వారి కోసం ఉద్యోగాల రిజర్వేషన్ ను 3 నుంచి 4 శాతానికి పెంచుకున్నామని అన్నారు. డబుల్ బెడ్ రూమ్ ఇండ్లలో 5 శాతం దివ్యాంగులకు ప్రత్యేకంగా కేటాయించి, గ్రౌండ్ ఫ్లోర్ లోనే ఇంటిని అందజేయడం జరుగుతుందని తెలిపారు.

పేదల కష్టం, దివ్యాంగుల అవస్థలు తెలిసిన ముఖ్యమంత్రి కేసీఆర్ అని అన్నారు. మిజోరాం అనే రాష్ట్రంలో కేవలం వంద రూపాయల పెన్షన్ ఇస్తున్నారని తెలిపారు. తెలంగాణ ప్రభుత్వానికి మనసు ఉంది కాబట్టే, దివ్యాంగులు హృదయంలో ఉన్నారు కాబట్టే 500 రూపాయల పెన్షన్ తీసుకునే వారు 4 వేల పెన్షన్ తీసుకోబోతున్నారని పేర్కొన్నారు. ఓపికతో ఉంటే అన్ని పనులు అవుతాయని, గత సంవత్సరం జూలై లో సిరిసిల్ల నియోజవర్గంలోని సొంత ఖర్చులతో 250 మంది కుటుంబాలకు లాభం అవుతుందనే ఉద్దేశ్యంతో స్కూటీలు కొనిచ్చానని అన్నారు. కేంద్ర ప్రభుత్వం అంగన్వాడీ బడ్జెట్ లో కోత పెట్టిందని, అయినా కూడా రాష్ట్ర బడ్జెట్ నుండి అంగన్వాడీల కోసం ఖర్చు చేస్తున్నామని తెలిపారు. దేశంలో ఎక్కడా లేని విధంగా రాష్ట్రంలోని ఆశా కార్యకర్తలకు వేతనం అందిస్తున్నామని, క్షేత్ర స్థాయిలో ప్రజలతో మమేకమై పని చేసే ఉద్యోగులను ప్రభుత్వం కడుపులో పెట్టుకుని చూసుకుంటుందని వ్యాఖ్యానించారు. రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు, హోమ్ గార్డులకు వేతనాలు పెంచామని అన్నారు. ప్రత్యేకంగా ట్రాఫిక్ పోలీసుల కోసం 30 శాతం పొల్యూషన్ అలవెన్స్ అందిస్తున్నామని తెలిపారు. పరిపాలించే నాయకుడికి మనసుంటే పేద వాళ్ళ ఇబ్బందులు, సమస్యలు తీర్చడానికి గొప్ప నిర్ణయాలు తీసుకునే ఆస్కారం ఉంటుందని, ఆ మనసు మన ముఖ్యమంత్రి కేసీఆర్ గారికి ఉందని అన్నారు. కరోనా సంక్షోభం వచ్చి ఆర్థిక వ్యవస్థ దెబ్బతిన్నా కూడా, రాష్ట్రంలో ఎక్కడా కూడా సంక్షేమ కార్యక్రమాలు ఆగలేదని వివరించారు. రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు బోయినిపల్లి వినోద్ కుమార్ మాట్లాడుతూ తెలంగాణలో సంక్షేమ శాఖ తరపున చేపడుతున్న కార్యక్రమాలు దేశంలో ఏ రాష్ట్రంలో కూడా లేవని, సమైక్య రాష్ట్రంలో 500 వందలు వచ్చేదని, ప్రస్తుతం 4 వేల 116 రూపాయలకు పెంచుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నిర్ణయం తీసుకున్నారని తెలిపారు. ప్రభుత్వం తరపున నిర్మించే ప్రతీ భవన నిర్మాణం దివ్యాంగులకు అనుకూలంగా ర్యాంపులు ఉండాలని మున్సిపల్ శాఖ మంత్రిగా భవన నిర్మాణాలకు అనుమతులు మంజూరు చేసే ముందు ఈ నియమాలు పాటించే విధంగా ప్రత్యేకంగా చర్యలు తీసుకునేలా నియమావళిలో పొందుపరచారని అన్నారు.

రాష్ట్ర దివ్యాంగుల కార్పోరేషన్ చైర్మన్ కేతిరెడ్డి వాసుదేవ రెడ్డి మాట్లాడుతూ దశాబ్ది ఉత్సవాల సందర్భంగా దివ్యాంగులకు అందించే పెన్షన్ కు మరో వెయ్యి రూపాయలకు పెంచుతూ తీపి కబురు అందించారని అన్నారు. అందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ గారికి దివ్యాంగుల పక్షాన కృతజ్ఞతలు తెలిపారు. దివ్యాంగులను హక్కున చేర్చుకోవాలనే ఎవరూ అడగక ముందే దివ్యాంగుల సంక్షేమం గురించి అలోచించి పెన్షన్ పెంపుకు నిర్ణయం తీసుకున్నారని అన్నారు. జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి మాట్లాడుతూ 1220 మంది దివ్యాంగులకు వారికి కావాల్సిన పరికరాలను అలింకో సంస్థ వారి సహకారంతో అందించడం జరుగుతుందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం దివ్యాంగులకు పెన్షన్, ఉపకార వేతనాలతో పాటు వివిధ పథకాలను అందజేస్తుందని, దివ్యాంగులందరికీ రాష్ట్ర ప్రభుత్వం అండగా ఉంటుందని అన్నారు.

అనంతరం జిల్లాలోని 50 మంది దివ్యాంగులకు 25 లక్షల ఆర్థిక సహాయం అందించే చెక్కును అందజేశారు.

కార్యక్రమంలో తెలంగాణ సాంస్కృతిక సారథి చైర్మెన్ రసమయి బాలకిషన్, జిల్లా పరిషత్ చైర్ పర్సన్ న్యాలకొండ అరుణ రాఘవరెడ్డి, టైస్కాబ్ చైర్మన్ కొండూరు రవీందర్ రావు, రాష్ట్ర పవర్ లూమ్, టెక్స్ టైల్స్ కార్పోరేషన్ చైర్మన్ గూడూరి ప్రవీణ్, దివ్యాంగులు, వయో వృద్ధులు, సంక్షేమ శాఖ కమీషనర్ శైలజ, మున్సిపల్ చైర్ పర్సన్ జిందం కళా చక్రపాణి, సెస్ చైర్మెన్ చిక్కాల రామారావు, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఆకునూరి శంకరయ్య, రైతుబంధు సమితి అధ్యక్షులు గడ్డం నర్సయ్య, ఆర్డీఓ టి శ్రీనివాసరావు, జెడ్పీ సీఈఓ గౌతం రెడ్డి, సంక్షేమ శాఖ అధికారి లక్ష్మీరాజం, స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

# గత కాంగ్రెస్ పాలకుల వైఖరి వల్లనే రామంతాపూర్ పెద్ద చెరువు ముప్పు

### బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు సత్యపాల్ రెడ్డి

**60 ఏళ్లు అధికారంలో ఉన్నప్పుడు చాతగాలే కానీ..**

**ఇప్పుడు ప్రలోభాల మాటలు పలకడం ఎం.పీ.ఆర్ నీకు సమంజసం కాదు..?**

**ఎప్పుడు ప్రజలను మోసం చేసే తత్వం నీది..**

**ఎం పి ఆర్‌కు..ముక్కు సూటి ప్రశ్న వేసిన సత్యపాల్ రెడ్డి**

**మా ఎమ్మెల్యే జోలికి వస్తే ఉప్పల్ ప్రజలు తరిమికొడతారు.. తస్మాత్ జాగ్రత్త**

ఉప్పల్,జూన్ 20 (వాయిస్ టుడే ప్రతినిధి):- నీలాగా దొంగ ఓట్లు సృష్టించి గెలవలేదు ఎం.పీ.ఆర్..మా ఎమ్మెల్యే బేతి సుభాష్ రెడ్డి.. ప్రజల బలంతోని 48 వేల పై చిలుకు మెజార్టీ తో గెలిచిన ఎమ్మెల్యే సత్తా ఉన్న ఎమ్మెల్యే మా ఎమ్మెల్యే అని బీ ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు సత్యపాల్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. మంగళవారం మీడియాకు ఆయన పంపిన లేఖలో పలు విషయాలను స్పష్టంగా తెలియజేశారు. గత రెండు సంవత్సరాల క్రితం ఉప్పల్లో కురిసిన భారీ వర్షాలకు రామంతపూర్ పెద్ద చెరువు లోటు ప్రాంతాలని నీటమునగడం జరిగిందని,ఈ సమస్యను ఉప్పల్ ఎమ్మెల్యే బేతి సుభాష్ రెడ్డి, రాష్ట్ర మున్సిపల్ శాఖ మంత్రివర్యులు కేటీఆర్ దృష్టికి తీసుకెళ్లి మంత్రి ని స్వయంగా తీసుకువచ్చి, చెరువును సందర్శించి వెంటనే 10 కోట్ల 34 లక్షల వ్యయంతో పనులకు ప్రతిపాదన సిద్ధం చేయించి పనులు ప్రారంభించడం జరిగిందని,ఇట్టి పనులు కూడా పూర్తి కావడం జరుగుతుందని,అతి త్వరలో ప్రజలకు కూడా అందుబాటులోకి రానుంది కానీ, ఏమీ తెలియని ఈ కాంగ్రెస్ నాయకుడు తమ స్వార్థం కోసం, తన రాజకీయ ఉనికిని కాపాడుకోవడం కోసం, హడావిడిగా జోడోయాత్రలు,భరోసా యాత్రలు పనికిమాలిన యాత్రలు చేసి ప్రజలను హడావిడి చేస్తున్నాడని, అయినా నిన్ను ఎవరు నమ్మరని, నీ పార్టీ వాళ్లే నిన్ను వ్యతిరేకిస్తున్న సంగతి నీకు తెలియకపోవడం శోచనీయమని,నీవు బెదిరిస్తే ఎవరు బెదిరిపోరని, బెదిరింపుల ధోరణిలు మానుకోవాలని, నీవు ఏమేమి అక్రమాలు చేశావో, నీ చిట్టా మొత్తం మా వద్ద ఉందని ఆయన ఘాటుగా విమర్శించారు. మీ పార్టీలనే నీ గురించే అడుగుతే నీవు ఎలాంటి వాడివో చెబుతారని,నువ్వా మా ఎమ్మెల్యేని ప్రశ్నించేది..? నువ్వెంత..? నీ స్థాయి ఎంత...?స్థాయి మరిచి మాట్లాడినచో ఇదే ఉప్పల్ ప్రజలు నిన్ను తరిమికొట్టే రోజులు వస్తాయని,మరోసారి మా ఎమ్మెల్యే జోలికి వస్తే ప్రజలే మిమ్ములను ఉప్పల్ నుండి తరిమివేసి తగిన బుద్ధి చెబుతారని తాను హెచ్చరిస్తున్నట్లు ఆయన పంపిన లేఖలో పేర్కొన్నారు.



# విద్యా దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న యవనేత దొడ్ల రామకృష్ణ గౌడ్

కూకట్ పల్లిబీ జూన్ 20(వాయిస్ టుడే) తెలంగాణ రాష్ట్ర అవతారణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా భారాస పార్టీ అధినేత ముఖ్యమంత్రి వర్యులు కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు, మంత్రివర్యులు భారాస పార్టీ కార్య నిర్వాహక అధ్యక్షులు కల్వకుంట్ల తారక రామారావు ఆదేశాల మేరకు శేరిలింగంపల్లి శాసన సభ్యులు ప్రభుత్వ విప్ ఆరెకపూడి గాంధీ, ఆల్విన్ కాలనీ 124 డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ పిలుపు మేరకు తెలంగాణ రాష్ట్ర అవతారణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా ఎల్లమ్మబండ ప్రభుత్వ పాఠశాలలో నిర్వహించిన విద్యా దినోత్సవ వేడుకలకు ముఖ్య అతిథిగా యువనేత దొడ్ల రామకృష్ణ గౌడ్ పాల్గొని ఎల్లమ్మబండ ప్రభుత్వ పాఠశాలలో ఈ సంవత్సరం పదోవ తరగతి పరీక్షలలో వందశాతం ఉత్తీర్ణత సాధించిన తెలుగు, హిందీ, మాథ్స్ మరియు సోషల్ ఉపాధ్యాయులను సన్మానించారు. ఈ సందర్భంగా రామకృష్ణ మాట్లాడుతూ పదోవ తరగతి పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించడానికి సహకరించిన ఉపాధ్యాయులను అభినందించారు. పాఠశాల ప్రాంగణంలో మీటింగ్ లు జరిగినప్పుడు పిల్లలు ఎండలో కూర్చోవడం గమనించిన యువనేత ఇటీవల స్వర్గస్తులైన వారి తాత దొడ్ల రాంచందర్ గౌడ్ జ్ఞాపకార్థం పాఠశాలకు రెండు టెంట్లు అందిస్తానని హామీ ఇచ్చారు. అలాగే డిజిటల్ క్లాస్ రూంలు ఏర్పాటులో భాగంగా పాఠశాలలోని మూడు తరగతి గదులలో నూతనంగా ఏర్పాటు చేసిన డిజిటల్ బోర్డ్ లను ఆయన ప్రారంభించారు. అనంతరం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అందించిన ఉచిత పాఠ్య పుస్తకాలను ఆరోవ తరగతి విద్యార్థులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు సమ్మారెడ్డి, అధ్యక్షులు అనిల్ రెడ్డి, మాజీ అధ్యక్షులు పాండుగౌడ్, ఉపాధ్యక్షులు చిన్నోళ్ల శ్రీనివాస్, బిఆర్ఎస్ నాయకులు శివరాజ్ గౌడ్, షౌకత్ అలీ మున్నా, అగ్రవాసు, ప్రదీప్ రెడ్డి, వాలి నాగేశ్వరరావు, రవీందర్, కటిక రవి, దేవేందర్, భిక్షపతి, కుర్మయ్య, కరుణాకర్, అలీ, యాకుబ్, డివిజన్ మహిళా అధ్యక్షురాలు మధులత, స్వరూపా రాణి, ప్రధానోపాధ్యాయురాలు కె.రాధ పద్మజ, ప్రైమరీ స్కూల్ హెడ్ మాస్టర్ డి.గోవింద్, ఉపాద్యాయులు కె.కె.మోహన్ రావు, ఆనంతయ్య, వెంకటేశ్వర్లు, రాంచందర్, రాములు, గోవింద్, కిరణ్మయి, సుధారాణి, సుజాత తదితరులు పాల్గొన్నారు.



# బోరబండ సాయిబాబా నగర్‌లో విద్య దినోత్సవ సంబరాలు

జూబ్లీహిల్స్ జూన్ 20( వాయిస్ టుడే) తెలంగాణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా జూబ్లీహిల్స్ నియోజకవర్గం బోరబండ సాయిబాబా నగర్‌లోని ప్రభుత్వ ప్రైమరీ పాఠశాలలో జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ ఆదేశాల మేరకు పుస్తకాల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో స్కూల్ హెడ్మాస్టర్ శోభ ఉర్దూ మీడియం హెడ్మాస్టర్ సబియా ఇంగ్లీష్ మీడియం హెడ్మాస్టర్ సుజాత టీచర్లు అసరా మష్రత్ అమీర్ జానీ రవి ప్రకాష్ శైలీల సరిత సాయి బాబా నగర్ కమిటీ సభ్యులు అధ్యక్షుడు ఎం రమేష్ నాయక్ ఎడి మధు రాములు పరశురాం పద్దిరాజు నాగిరెడ్డి డీజే రాజు శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు.



# కంప్యూటర్ చాంప్స్‌ను ప్రారంభించిన ఐటి మంత్రి కేటిఆర్

రాజన్న సిరిసిల్ల,జూన్ 20 (వాయిస్ టుడే) ప్రభుత్వ పాఠశాలలలో ఆధునిక ఐటీ, ఐటీ ఆధారిత విద్యా బోధన అందించి విద్యార్థులను ప్రపంచంతో పోటీ పడేందుకు వీలుగా రూపొందించిన "కంప్యూటర్ చాంప్స్" అనే ప్రయోగాత్మక కార్యక్రమాన్ని మంత్రి కేటీఆర్ మంగళవారం లాంచనంగా ప్రారంభించారు.ఎల్లారెడ్డిపేట ఎడ్యుకేషన్ క్యాంపస్ ను ప్రారంభించిన అనంతరం తెలంగాణ విద్య దినోత్సవం లో భాగంగా శుక్రవారం మంగళవారం జిల్లాలోని 60 ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో మంత్రి కే తారక రామారావు జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి తో కలిసి ప్రారంభించారు 60 పాటశాలల్లో 12,823 మంది విద్యార్థులకు కంప్యూటర్ చాంప్స్ పేరుతో బేసిక్ కంప్యూటర్ పరిజ్ఞానం అందించి డిజిటల్ అక్షరాస్యులుగా తీర్చిదిద్దనున్నారు.



# సర్కారు బడి సరికొత్త ఒరవడి ఆడియో సీడీని ఆవిష్కరించిన మంత్రి కేటీఆర్

రాజన్న సిరిసిల్ల,జూన్ 20 ( వాయిస్ టుడే) సర్కారు బడి సరికొత్త ఒరవడి" అనే పేరుతో సర్కారు బడుల్లో విద్యాభ్యాసం వల్ల కలిగే ప్రయోజనాలను తెలియజేస్తూ రూపొందించిన పాటల షిరిడి రాష్ట్ర మంత్రి తారక రామారావు మంగళవారం సిరిసిల్ల పట్టణం పద్మనాయక ఫంక్షన్ హాల్ లో ఆవిష్కరించారు. జిల్లా సమాచార, పౌర సంబంధాల శాఖ తెలంగాణ సాంస్కృతిక సారధి సంయుక్త ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా నిర్వహించిన తెలంగాణ విద్యా దినోత్సవం ను పురస్కరించుకొని ఈ పాటల సీడీని రూపొందించారు.

జిల్లా పౌర సంబంధాలు అధికారి మామిండ్ల దశరథం పర్యవేక్షణలో ఈ పాటల సిడినీ రూపొందించారు. సిడి లోని పాటలను గడ్డం శ్రీనివాస్ రచించగా కోడిమోజు లక్ష్మీనారాయణ, గడ్డం శ్రీనివాసులు పాడారు. కాయ్తోజు ప్రవీణ్ సంగీత సమకూర్చారు.సర్కారు బడుల్లో విద్యాభ్యాసం ప్రాధాన్యతను తెలియజేస్తూ జిల్లా సమాచార, పౌర సంబంధాల శాఖ ఆధ్వర్యంలో రూపొందించిన ఆడియో సీడీని ఆవిష్కరించడం ఆనందంగా ఉందన్నారు. ఈ ఈ సందర్భంగా మంత్రి తెలంగాణ సాంస్కృతిక సారధులు గడ్డం శ్రీనివాస్, కొడిమోజు లక్ష్మీనారాయణ లను అభినందించారు.



# స్నేహపురి కాలనీ సమస్యల పరిష్కారానికి కృషి

### మాజీ కార్పొరేటర్ తూము శ్రావణ్ కుమార్

కూకట్‌పల్లి: జూన్ 20(వాయిస్ టుడే) కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు సూచనమేరకు మూసాపేట్ డివిజన్ స్నేహపురి కాలనీలో మాజీ కార్పొరేటర్ తూము శ్రావణ్ కుమార్ స్థానిక నాయకులతో కలిసి పాదయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా అక్కడ జరుగుతున్న నాళా పనులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్షాలు కురిసే సమయంలో స్థానికులకు ఎలాంటి ఇబ్బందులు పడకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. అదేవిధంగా స్థానికంగా ఉన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. స్నేహపురి కాలనీలో దాదాపు 80 శాతం పనులు పూర్తి అయ్యాయని, పాదయాత్రలో తన దృష్టికి వచ్చిన సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లి సాధ్యమైనంత త్వరగా పరిష్కరిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ సి.హెచ్ సత్యనారాయణ, తిరుపతి, కాలనీ అధ్యక్షుడు వినోద్ యాదవ్, వెంకటేశ్వర రెడ్డి, నారాయణ రెడ్డి, ఎం.ఎల్ శ్రీనివాస్, దశరథ్, రమేష్, నారాయణ రావు, నారాయణ రెడ్డి, శ్రీనివాస్ గుప్త, వెంకటేశ్వర రావు, సిద్దారెడ్డి, రాజు చారి తదితరులు పాల్గొన్నారు.



# ప్రజలకు అండగా సీఎం కేసీఆర్

జూబ్లీహిల్స్ జూన్ 20 (వాయిస్ టుడే) బోరబండ డివిజన్ లోని 34 మంది లబ్ధిదారులకు కళ్యాణ్ లక్ష్మీ షాదీ ముబారక్ మరియు సీఎం సహాయ నిధి 13 మందికి జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ అందజేశారు ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు కృష్ణమోహన్ ప్రధాన కార్యదర్శి రామకృష్ణ యాదవ్ టిఆర్ఎస్ సీనియర్ నాయకులు విజయ్ కుమార్ సిరాజ్ విజయసింహా షరీఫ్ రమేష్ యాదవ్ .రజ్జి మోయిస్ మహిళా అధ్యక్షురాలు దేవమని సరళ సూర్య కళ ఇతర టిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# నాకు ఆత్మభిమానం ఎక్కువ, ధర్మారెడ్డిలాగా నేను ఎవరు కాళ్ళు మొక్కను: కొండ మురళి



వరంగల్: జర్నలిస్టులపై జరిగిన దాడులను తీవ్రంగా ఖండిస్తున్నాం నిజాన్ని నిగ్గు తేల్చడానికి వెళ్లిన విద్యాసాగర్‌కి మెచ్చుకుంటున్నాం. రైతుల దగ్గర భూముకు లాక్కున్నది కేసీఆర్ ప్రభుత్వం వరంగల్‌లో ఉన్న పద్మశాలి బిడ్డలకు అజంజాహి మిల్స్ మైదానం. కొండ మురళి, సురేఖ, సుస్మిత పటేల్ లను విమర్శించిన ధర్మారెడ్డి, ఆరోగ్యం బాలేదు. ప్రగతి సింగరంలో న కాళ్ళు మొక్కితే,14 కోట్ల బ్రిడ్జి పనులు తీసుకున్నావ్ పరిచిపోయావ్ ధర్మారెడ్డి గీసుగొండ మహిళ ఎంపీపీ పై కేసులు పెట్టించిన చరిత్ర నీది ధర్మారెడ్డి ప్రజలలోకి వెళ్లి 100 మంది పేర్లు చెప్పలేదు, పరకాలలో చెరువులు, కుంటలలో మట్టి అమ్ముకున్న లెక్కలు మాత్రం చెప్పగలడు. ధర్మ రెడ్డి కార్యకర్తలే నాతో నడుస్తున్నారు, పరకాలలో కాంగ్రెస్ గెలుపు ఖాయం. పరకాలలో ధర్మారెడ్డి మీడియా సమావేశం వల్ల, పరకాలలో నాకు ఆశ పుడుతుంది. మూఢనమ్మకాలను నమ్ముకొని 50 లక్షలు పోగొట్టుకున్న చరిత్ర నీది. పరకాలలో ఎవరిని ఎవరు ఉరికిస్తారో పరకాలలో చూసుకుందాం.

నాకు ఆత్మభిమానం ఎక్కువ, ధర్మారెడ్డిలాగా నేను ఎవరు కాళ్ళు మొక్కను. అధిష్టానం ఆదేశిస్తే పరకాల నుండి పోటీ చేస్తా ఖాబర్దార్ ధర్మారెడ్డి నిన్ను పరకాలలో ఓడించడం ఖాయం. నవీన్ రాజ్, రాజ్ కుమార్ లను లాక్కున్నావ్, కానీ వారికి ఒక్క పదవి ఇవ్వలేక పోయావు. ఆగ్రహంపాడులో 3 నర ఎకరాల భూమి ఇచ్చుమ్. చాలివాగు తెచ్చింది నేను, శయంపేటలో మోడల్ కాలేజీ తెచ్చింది నేను.ధర్మారెడ్డి తన అనుచరులతో భూదందాలు, కబ్జాలు చేస్తున్నావ్ అన్ని లెక్కలు తెలుస్తా. పరకాలలో నువ్వు ఎక్కడికి రమ్మంటే అక్కడికి వస్తా

తరిమి కొట్టే పద్ధతిని కొండ మురలికి నేర్పే ధైర్యం నీకు లేదు. పరకాలలో అధిష్టానం ఏ నిర్ణయం తీసుకున్న దానికి కట్టుబడి ఉంటా నువ్వు ఎక్కడెక్కడ భూములు కబ్జాలు చేసావో లెక్కలు ఉన్నాయి. అహంకారం తగ్గించుకోకపోతే నిన్ను తరిమి కొట్టడం ఎలానో నాకు తెలుసు. నేను పరకాలలో ఉంటా, తూర్పులో ఉంటా తేల్చుకుందాం. కొండ మురలికి పెట్టడమే కానీ, తీసుకోవడం తెలీదు. ధర్మారెడ్డి కి ఒక్కటే చెప్తున్న కేసీఆర్ ఒచిన, ఎవ్వరు వచ్చిన కొండ మురళి తిరగబడే పద్దతి మార్చుకోడు. ఎర్రబెల్లి స్వర్ణ సమావేశాలకు ఆహ్వానం ఆదట్లేదు, నాకు ఆత్మభిమానాలు ఎక్కువ. నేను పార్టీలను మోస్త తప్ప నన్ను పార్టీ మోయదు.



## స్కూల్ డ్రెస్ పాఠ్యపుస్తకాలను పంపిణీ చేసిన కార్పొరేటర్

వరంగల్ (వాయిస్ టుడే): ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకునే విద్యార్థులకు, స్కూల్ డ్రెస్ లను, పాఠ్యపుస్తకాలను అందించడంతోపాటు రాగి జావ తో కూడిన మధ్యాహ్న భోజనం కూడా అందిస్తూ, నైపుణ్యత కలిగిన ఉపాధ్యాయులచే నాణ్యమైన విద్యను అందిస్తున్నారని 42 వడివిజన్ కార్పొరేటర్ గుండు చందన పూర్ణచందర్ అన్నారు.

తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాలలో భాగంగా మంగళవారం నాడు 42వ డివిజన్లోని రంగశాయిపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాల, ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల, ఉర్సు సుభాష్ నగర్ లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల, ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలల్లో నిర్వహించిన వివిధ కార్యక్రమాలలో 42 వ డివిజన్ కార్పొరేటర్ గుండు చందన పూర్ణచందర్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రభుత్వం ద్వారా వచ్చిన పాఠ్యపుస్తకాలను, స్కూల్ యూనిఫామ్స్ లను విద్యార్థులకు అందించి నూతనంగా ఏర్పాటు చేసిన డిజిటల్ క్లాస్ రూమ్ లను ప్రారంభించినారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో అన్ని సౌకర్యాలు ఉన్నాయని, మంచి నైపుణ్యత కలిగిన ఉపాధ్యాయులతో విద్యాబోధన జరుగుతున్నదని, ఈ సంవత్సరం నుండి విద్యార్థులకు మధ్యాహ్న భోజనంతో పాటు అదనంగా మంచి పౌష్టికాహారమైన రాగి జావ ను కూడా విద్యార్థులకు అందిస్తున్నారని అన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులంతా కూడా విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని కోరారు. మనబస్తి – మనబడి కార్యక్రమం క్రింద రంగశాయిపేటలోని రెండు స్కూళ్లను, ఉర్సులోని రెండు స్కూళ్లల్లో మరమ్మతులతో పాటు అదనపు తరగతి గదుల నిర్మాణంతోపాటు ఇతర అన్ని మౌలిక సదుపాయాలు కల్పించడానికి ప్రభుత్వ ద్వారా నిధులు మంజూరు చేయించానని అన్నారు, అందులో భాగంగానే రంగశాయిపేటలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో పనులు పూర్తయ్యాయని తెలిపారు, మిగతా పాఠశాలల్లో కూడా పనులు త్వరలోనే ప్రారంభం అవుతాయని అన్నారు. ఈ కార్యక్రమాలల్లో రంగశాయిపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు నరసింహారెడ్డి, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు అశోక్, ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు రమేష్ బాబు, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు నలిని గార్లతో పాటు ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## సర్టిఫికెట్ల కోసం తహసీల్దార్ ఆఫీస్ వద్ద పడిగాపులు

**లక్ష సాయానికి సవాలక్ష కష్టాలు**

**క్యాస్ట్, ఇన్ కమ్ సర్టిఫికెట్ల కోసం కాళ్లరిగేలా తిరుగుతున్న బీసీలు**

**తహసీల్దార్ ఆఫీసులు, మీ సేవా సెంటర్ల వద్ద పడిగాపులు**

**టెక్నికల్ సమస్యలతో సతాయిస్తున్న సర్వర్**

**సర్టిఫికెట్ల కోసం జిల్లాల్లో పడి గాపులు**

వరంగల్ (వాయిస్ టుడే) ఆర్థికసాయం అప్లికేషన్లకు 20 వ తారీకు తో ముగియనున్న గడువు.. ఆందోళనలో అర్హులు గడువు పొడిగింపుపై స్పష్టతనివ్వని సర్కార్ రేషన్ కార్డుల్లేక లక్షలాది మంది ఆర్థికసాయానికి దూరం ప్రభుత్వం ఇచ్చే రూ.లక్ష ఆర్థిక సాయానికి అప్లై చేసుకునేందుకు బీసీలు తిప్పలు పడుతున్నారు. క్యాస్ట్, ఇన్ కమ్ సర్టిఫికెట్ల కోసం రెండు వారాలుగా కాళ్లరిగేలా తిరుగుతున్నారు. తహసీల్దార్ ఆఫీసులు, మీ సేవా సెంటర్ల వద్ద పడి గాపులు కాస్తున్నారు. సర్టిఫికెట్ల జారీకి సర్వర్ సతాయిస్తుండడం, మంగళవారంతో ఆర్థిక సాయానికి అప్లై చేసుకునేందుకు గడువు ముగి యనుండడం, రెండ్రోజులుగా ఆ వెబ్ సైట్ కూడా సతాయిస్తుండడంతో అర్హులు ఆందోళన చెందు తున్నారు. రోజుల తరబడి ఆఫీసుల చుట్టూ తిరు గుతున్నా సర్టిఫికెట్లు ఇవ్వడం లేదని అసహనం వ్యక్తం చేస్తున్నారు.



## మౌలిక వసతుల కార్యక్రమలకు ప్రారంభోత్సము

వరంగల్ : తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న మన బస్తి మన బడి కార్యక్రమంలో బాగంగా వరంగల్ రంగశాయిపేటలో ప్రభుత్వ ప్రాథమిక (బాలికలు)పాఠశాలలో 22లక్షల రూపాయలతో నిర్మించనున్న మౌలిక వసతుల అభివృద్ధి పనుల ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా హాజరై ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ కార్యక్రమన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో ఎమ్మెల్యేతో పాటు జిల్లా వైద్యాధికారి వాసంతి, డిప్యూటీ కలెక్టర్ అశ్విని,కార్పొరేటర్ గుండు చందన,మాజీ కార్పొరేటర్ కేడల పద్మ తదితరులు పాల్గొన్నారు.

## నాణ్యతలేని సిసి రోడ్డు కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు విమర్శ!



గోదావరిఖని.(వాయిస్ టుడే న్యూస్) రామగుండం కార్పొరేషన్ 42 వ డివిజన్ అధ్యక్షులు ఆడపు దశరథం మరియు కీర్తి నాగరాజు ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ పెద్దపెల్లి జిల్లా అధ్యక్షులు మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ మాట్లాడుతూ రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ 42వ డివిజన్ మెదర్ బస్తి లో పర్యటించి గత ఆరు నెలల కాలంగా అస్తవ్యస్తంగా కొనసాగుతున్న రోడ్డు నిర్మాణ పనుల్లో భాగంగా రోడ్లపై ఎక్కడ పడితే అక్కడ కంకర, చూర, ఇసుక కుప్పలతో అలాగే రోడ్డు నిర్మాణ పనులు కొనసాగుతున్న సందర్భంలో రోడ్లపై చెత్త చెదారంతో అపరిశుభ్రత వాతావరణం నెలకొన్నది, వార్డులోని ప్రజలు ఈ రోడ్లమీద నడవడానికి కూడా కనీస సౌకర్యం లేక అటు రోడ్డు మీద పోసిన కంకర కుప్పలతో ఇటు రోడ్డుపై వేసిన చెత్తాచెదారంతో దుర్వాసనతో స్థానిక ప్రజలు తరచూ రోగాల బారిన పడుతున్నారు, అలాగే ఇక్కడి వీధుల్లో ఉన్నటువంటి గర్భిణి స్త్రీలు హాస్పిటల్ కి వెళ్లే సందర్భంలో నానా ఇబ్బంది పడుతున్నారు. ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని త్వరగా రోడ్డు పనులు ముగించాలని ఆయన డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు ముస్తఫా, గాదం విజయానంద్, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## హెల్త్ క్యాంపును ప్రారంభించిన మేయర్ కమిషనర్

**మహిళ సిబ్బందికి వ్యాధులపై అవగాహన కలిగించాలన్న మేయర్**

వరంగల్ (వాయిస్ టుడే): గ్రేటర్ వరంగల్ మహా నగరపాలక సంస్థ, ఆధ్వర్యం లో హన్మకొండ జిల్లా వైద్య,ఆరోగ్య శాఖ సహకారం తో మహిళ ఆరోగ్యం,ఇంటికి సౌభాగ్యం పేరు తో ప్రభుత్వం ప్రవేశ పెట్టిన ఆరోగ్య మహిళ కార్యక్రమం లో భాగం గా మహిళా పారిశుధ్య సిబ్బంది కోసం ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరాన్ని ఇండోర్ స్టేడియం లో మంగళవారం నాడు నగర మేయర్ గుండు సుధారాణి ముఖ్య అతిధి గా హాజరై కమీషనర్ షేక్ రిజ్వాన్ భాషా తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మేయర్ సిబ్బంది కి అందిస్తున్న వైద్య సేవలను గురించి డాక్టర్ లను అడిగి తెలుసుకున్నారు. అనంతరం మేయర్ మాట్లాడుతూ హెల్త్ క్యాంప్ లో సుమారు 174 మంది సిబ్బంది కి బి.పి,సుగర్, తో పాటు వివిధ రక్త పరీక్షలు నిర్వహించడం జరిగిందని, 59 మంది రక్త నమూనాలను తదుపరి పరీక్షల నిమిత్తం తెలంగాణ డయాగ్నొస్టిక్ కు పంపడం జరుగుతుందని, 74 మందికి గర్భాశయ ముఖద్వార పరీక్షలు,ఓరల్ స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించామని ఇందులో 5 కేసులు గర్భాశయ క్యాన్సర్ లక్షణాలు,,4 కేసులు బ్రెస్ట్ క్యాన్సర్ లక్షణాలు ఉన్నట్లు గుర్తించడం జరిగిందని ఇట్టి నమూనాలు తదుపరి నిర్ధారణకు పంపించడం జరుగుతుందని తెలిపిన మేయర్ పారిశుధ్య సిబ్బంది కి వ్యాధుల పట్ల అవగాహన కలిగించాల్సిన అవసరం ఉందని, క్యాన్సర్ వంటి ప్రాణాంతక వ్యాధులను ఆది లోనే గుర్తించి చికిత్స అందిస్తే ప్రాణాలను కాపాడవచ్చునని ఈ సందర్భం గా మేయర్ అన్నారు. ఈ సందర్భం గా మేయర్,కమీషనర్ లు సిబ్బందికి అందిస్తున్న మందులను (టాబ్లెట్స్) పరిశీలించారు. ఇట్టి కార్యక్రమం లో ఉప మేయర్ రిజ్వానా శమీం మసూద్,ఇంఛార్జి అదనపు కమిషనర్ అనిసుర్ రషీద్,సి.ఎం.హెచ్.ఓ.డా.రాజేష్, పి.ఓ.ఎన్.సి.డి.డా. ఉమా రాణి,డి.ఎస్. ఓ.డా. వాణి శ్రీ, డాక్టర్లు అనూహ్య,వర్ష,వైద్య సిబ్బంది తో పాటు శానిటరీ ఇన్స్పెక్టర్ శ్యామ్ రాజ్ పాల్గొన్నారు.

## కోదాడ హుజూర్నగర్ అభివృద్ధి ప్రదాత MP కెప్టెన్ ఉత్తంకుమార్ రెడ్డి జన్మదిన వేడుకలు.

మునగాల (వాయిస్ టుడే): మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ రథసారథి ఎంపీ కెప్టెన్ ఉత్తంకుమార్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా మండల అధ్యక్షుడు కే జైపాల్ రెడ్డి గారు కేక్ కట్ చేసి మిఠాయిలు పంచారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు కాసర్ల కోటేశ్వరరావు జాన్ రెడ్డి రషీద్ అమరబోయిన మట్టయ్య, శంకర్, ఈదారావు , శ్రీనివాస్ గౌడ్, వెంకట్ ,పి గోపి ,సిహెచ్ శ్రీనివాస్ ,బి రవి , కే శ్రీను ,తదితరులు పాల్గొన్నారు.




## కెనాన్ కంపెనీ సెమినార్, మూడు కొత్త కెమెరాలు ప్రదర్శన!




పెద్దపల్లి జిల్లా:( వాయిస్ టుడే న్యూస్) గోదావరిఖని. స్థానిక సాయి లీల రెసిడెన్సిలో కెనాన్ కంపెనీ వారి సెమినార్ నిర్వహించడం జరిగింది గోదావరిఖని పారిశ్రామిక ప్రాంత పట్టణ ఫోటో వీడియో గ్రాఫర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈ సెమినార్ కెనాన్ కంపెనీకి సంబంధించిన మూడు నూతన కెమెరాల గురించి కంపెనీ ప్రతినిధి ఫారుక్ వివరించడం జరిగింది. మారుతున్న కాలానికి అనుగుణంగా ప్రతి ఒక్క ఫోటోగ్రాఫర్ అప్డేట్ అయి వారి ఒక నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలని పలు విషయాల గురించి చర్చించడం జరిగింది. ఈ కార్యక్రమానికి గోదావరిఖని పారిశ్రామిక ప్రాంత పట్టణ ఫోటోగ్రాఫర్స్ అత్యధిక సంఖ్యలో పాల్గొని ఈ సెమినార్ను విజయవంతం చేసినారు,

ఇట్టి కార్యక్రమానికి జిల్లా సంఘ సభ్యులు మరియు మండల సభ్యులు స్థానిక అసోసియేషన్ అధ్యక్షులు రెడ్డి భాస్కర్ ప్రధాన కార్యదర్శి శనిగరపు మల్లేష్, కోశాధికారి బండారి ప్రసాద్, ఎలగందుల శ్రీనివాస్, వనపర్తి శ్రీనివాస్, అర్షనపల్లి రాజు, ఎండీ మహబూబ్, రామగిరి శ్రీనివాస్, ఎండీ ఇర్ఫాన్, గుబ్బల సుబ్రహ్మణ్యం, దుస్స మహేష్, మండ సంతోష్, నమని గణేష్ రఘు, అభి, కట్ట నవీన్, గుడెల్లి శ్రీనివాస్, అరెల్లి శ్రీధర్ సభ్యులు అధిక సంఖ్యలో ఫోటోగ్రాఫర్స్ పాల్గొన్నారు.

## దశాబ్ది వేడుకలలో. 17.99 లక్షల మరమత్తులు పూర్తీ చేసుకున్న ప్రాథమిక పాఠశాలను ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి ప్రారంభించారు



పెద్దపెల్లి జిల్లా:( వాయిస్ టుడే న్యూస్) తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది వేడుకలలో భాగంగా ఈరోజు పెద్దపల్లి నియోజకవర్గంలో తెలంగాణ విద్యాదినోత్సవం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా గౌరవ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి పాల్గొన్నారు, ఈ సందర్భంగా మన ఊరు మన బడి కార్యక్రమం ద్వారా పెద్దపల్లి పట్టణంలోని ప్రగతి నగర్ నందు నిధుల ద్వారా 17.99 లక్షల రూపాయలతో మరమత్తులు పూర్తీ చేసుకున్న ప్రాథమిక పాఠశాలను ప్రారంభించారు, ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ విద్యారంగంలో తెలంగాణ సాధించిన విజయాలను విద్యార్థులకు వివరించారు, అనంతరం విద్యార్థులకు యునిఫోర్మ్ ను, రాగి జావాను అందజేసారు, ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ ఛైర్మెన్ రఘువీర్ సింగ్,మున్సిపల్ చైర్ పర్సన్ దాసరి మమతా రెడ్డి,జడ్పీటీసీ బండారి రామ్మూర్తి, కౌన్సిలర్ లు రేవెల్లి స్వామి,ఉప్పు స్వరూప-రాజు, కమిషనర్, ఛైర్మెన్ ప్రవీణ్ కుమార్,బాలసాని వెంకటేశం, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, బీఆర్ఎస్ ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మోడల్ స్కూల్‌కు రోడ్డు వెంటనే వేయాలి

**హెచ్ ఆర్ ఎఫ్ జనరల్ సెక్రెటరీ లలిత శ్రీ**





గోదావరిఖని (వాయిస్ టుడే న్యూస్) రామగుండం మండలం లింగాపూర్ గ్రామంలోని టిఎస్ మోడల్ స్కూల్ నీ మంగళవారం హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ స్టేట్ జనరల్ సెక్రెటరీ లలితా శ్రీ సందర్శించారు. మోడల్ స్కూల్ కాలేజ్ ప్రిన్సిపాల్ సారా తస్లీమ్ ను మర్యాదపూర్వ కలుసుకొని పాఠశాలలో కాలేజీలో హాస్టల్ వసతి విద్యార్థులకు మధ్యాహ్న భోజనం సమయం లో పెడుతున్నా మెనూ కు సంబంధించిన వివరాలను విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు అదేవిధంగా విద్యార్థులకు సౌకర్యాలు బోధన సిబ్బంది వివరాలను తెలుసుకున్నారు రాష్ట్ర ఆవిర్భావ దశాబ్ది దినోత్సవాల్లో భాగంగా పాఠశాలలో ఏర్పాటు చేసిన విద్యార్థుల సంస్కృతిక ప్రదర్శనలను తిలకించారు. పీకే రామయ్య క్యాంపు నుండి లింగ పూర్ మోడల్ స్కూల్ వరకు మధ్యలో రోడ్డు నిర్మించక గతుకుల మట్టి రోడ్డు ఉండడంతో స్కూల్ బస్సుల్లో వచ్చే విద్యార్థులు ఆటోలలో వచ్చే స్కూటర్లపై వచ్చే విద్యార్థులు పేరెంట్ స్ చాలా ఇబ్బందులు పడుతున్నారు పదేళ్లుగా రోడ్డు బాగోలేక విద్యార్థులు నరకయాతా అనుభవిస్తున్నారని తెలంగాణ దశాబ్ది ఉత్సవాలు జరుపుకుంటూ పది సంవత్సరాల కాలంలో కనీసం లింగాపూర్ మోడల్ స్కూల్ కు రోడ్డు నిర్మాణం చేపట్టకపోవడం శోచనీయం ఇప్పటికైనా రోడ్డు నిర్మాణం చేపట్టి విద్యార్థులు ఇబ్బందులు తొలగించాలని అధికారులను కోరారు.

# ప్రభుత్వ పాఠశాలలో ఉత్తీర్ణత శాతాన్ని పెంచవలసిన బాధ్యత ఉపాధ్యాయులదే

## దేశానికే ఆదర్శం మన ఊరు - మన బడి

## కెసిఆర్ సారథ్యంలో నేడు ప్రభుత్వం పాఠశాలకు మహర్దశ

## ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్



కోదాడ::జూన్ 20(వాయిస్ టుడే) రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా కోదాడ పట్టణంలోని అంబేద్కర్ కాలనీలో ప్రాథమిక పాఠశాలను ప్రారంభించి, విద్యా దినోత్సవ సంబరాల్లో ఉపాధ్యాయులతో కలిసి బైక్ ర్యాలీలో పాల్గొని, గుడుగుంట్ల అప్పయ్య ఫంక్షన్ హాల్ లో నిర్వహిస్తున్న విద్య దినోత్సవ వేడుకల్లో ముఖ్య అతిథిగా పాల్గొన్న కోదాడ అభివృద్ధి ప్రదాత, ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ మాట్లాడుతూ......తెలంగాణ రాష్ట్రంలో విద్యారంగం ప్రగతి బాటలో ముందుకు సాగుతున్నదని ఆయన అన్నారు. ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేస్తూ, కొత్తగా గురుకుల పాఠశాలలను నెలకొల్పుతూ, ప్రైవేటు, కార్పొరేట్ విద్యారంగాన్ని తలదన్నేలా ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు సత్ఫలితాలను ఇస్తున్నాయని ఆయన తెలిపారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థుల సంక్షేమానికి అధిక ప్రాధాన్యతను ఇస్తున్నదని ఆయన అన్నారు. నాణ్యమైన విద్యావిధానం, ఇంగ్లిష్ మీడియంలో బోధన, సన్న బియ్యంతో మధ్యాహ్న భోజనం, పౌష్టికాహారం వంటి విద్యాభివృద్ధి పథకాలను రాష్ట్ర ప్రభుత్వం సమర్థంగా అమలు చేస్తున్న నేపథ్యంలో ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల ప్రవేశాల సంఖ్య గణనీయంగా పెరుగుతుందని ఆయన అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో చదివిన విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను సాధిస్తున్నారని ఆయన అన్నారు.పునాది నుంచి పై కప్పు వరకు సర్కారు బడి బలోపేతం 'మన ఊరు - మన బడి, మన బస్తీ - మన బడి' ఆశయం అని ఆయన తెలిపారు. అందరికీ మెరుగైన విద్య అందించాలన్న ముఖ్యమంత్రి శ్రీ కేసీఆర్ సంకల్పానికి నిదర్శనం ఈ పథకం అని అన్నారు . తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత విద్యా ప్రమాణాలు గణనీయంగా పెరిగాయని ఆయన ధీమా వ్యక్తం చేశారు.కేసిఆర్ సారథ్యంలో నేడు ప్రభుత్వ పాఠశాలకు మహర్దశ వచ్చిందన్నారు.ప్రైవేటు పాఠశాలలకు ధీటుగా నేడు ప్రభుత్వ పాఠశాలలు వృద్ధిలోకి వచ్చాయి అన్నారు.మన బస్తి - మన బడి కార్యక్రమం ద్వారా తెలంగాణ ప్రభుత్వం పాఠశాలల సుందరీకరణ, మరత్తులు మరియు మౌలిక సదుపాయాలు కలోస్తుందన్నరు.ఈ వేడుకల్లో సూర్యాపేట జిల్లా విద్యాశాఖ అధికారి అశోక్, విద్యాశాఖ అధికారి సలీం షరీఫ్ ,స్థానిక ప్రజాప్రతినిధులు చింత కవిత రెడ్డి, చుండూరి వెంకటేశ్వర్లు, పట్టణ కౌన్సిలర్లు, ప్రధానోపాధ్యాయులు, ప్రిన్సిపల్ లు, ఉపాధ్యాయ సంఘాల నాయకులు, ప్రభుత్వ ఉపాధ్యాయులు, ప్రైవేట్ ఉపాధ్యాయులు ,ప్రజలు,నాయకులు, విద్యార్థులు, అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.



## 21న సూర్యాపేటలో అంతర్జాతీయ యోగా దినోత్సవం

సూర్యాపేట, జూన్ 20(వాయిస్ టుడే న్యూస్): కేంద్ర ప్రభుత్వ సమాచార, ప్రసార మంత్రిత్వ శాఖకు చెందిన సెంట్రల్ బ్యూరో ఆఫ్ కమ్యూనికేషన్ ఆధ్వర్యంలో ఈ నెల 21 న సూర్యాపేటలో అంతర్జాతీయ యోగా దినోత్సవం నిర్వహించనున్నట్లు జిల్లా క్షేత్ర ప్రచార అధికారి గుత్తా కోటేశ్వర్ రావు తెలిపారు. తెలంగాణ గిరిజన మహిళా గురుకుల డిగ్రీ కళాశాలలో ఉదయం 6.30 గంటలకు యోగా తో కార్యక్రమం ప్రారంభం అవుతుందని మంగళవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా డిగ్రీ విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహిస్తున్నట్లు ప్రకటించారు. ఈ కార్యక్రమానికి జిల్లా అధికారులు హాజరవుతారని తెలిపారు. ప్రతి ఒక్కరి జీవితంలో శారీరక, మానసిక ఆరోగ్యం కోసం యోగాను నిత్య జీవితంలో భాగం చేసుకునేలా కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు.

## ఘనంగా విద్యా దినోత్సవం

చేగుంట, మెదక్ జిల్లా: జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చేగుంట విద్యార్థులు ర్యాలీ నిర్వహించడం, తర్వాత డిజిటల్ తరగతుల ప్రారంభించిన చేగుంట ఎంపీపీ మాసుల శ్రీనివాస్, చేగుంట సర్పంచ్ శ్రీనివాస్, ఎంపీటీసీ అయిత వెంకటలక్ష్మి రఘురాములు, ప్రధానోపాధ్యాయులు రమేశ్. ఈ సందర్బంగా ఎంపీపీ మాట్లాడుతూ విద్యా పరంగా తెలంగాణా పాఠశాలు అభివృద్ధి చెందింది అని, డిజిటల్ తరగతులు ఉపయోగించుకోవాలి అని, పదవ తరగతి విద్యార్థులు పది జిపి వచ్చేలా ప్రయత్నం చేయాలి అని అన్నారు. ఈ కార్యక్రమం లో తపస్ మెదక్ జిల్లా ప్రధాన కార్యదర్శి చల్లా లక్ష్మణ్, ఉపాధ్యాయలు వెంకటేష్, మాధవి, రాజేశ్వర్, సుధాకర్ రెడ్డి,రాధ, పద్మజా, సరస్వతి, ఈశ్వరయ్య,శారదా, లలిత,చక్రదర్ శర్మ, రాథోడ్,జి. మాధవి, భవాని, సునంద, రఘుపతి తదితరులు పాలొగొన్నారు.



## విద్యాతోనే సామజిక చైతన్యం

### పోలీస్ కమిషనర్ విష్ణు యస్. వారియర్

ఖమ్మం: విద్యా అభివృద్ధి చెందితేనే సామాజిక చైతన్యం అభివృద్ధి చెందుతుందని పోలీస్ కమిషనర్ విష్ణు యస్. వారియర్ అన్నారు. దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా మంగళవారం నిర్వహిస్తున్న విద్యా దినోత్సవ్ కార్యక్రమాన్ని చైర్ పర్సన్ హృదయ్ మెనాన్ ఆధ్వర్యంలో శ్రీకృష్ణ ప్రసాద్ మెమోరియల్ ఉన్నత పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యతిథిగా హజరైన పోలీస్ కమిషనర్ ముందుగా జాతీయ జెండా ఆవిష్కరించారు. ఆనంతరం పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ ...ప్రైవేట్ విద్యాసంస్థలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలో విద్యను అందిస్తున్నారని అన్నారు. ప్రస్తుత పోటి ప్రపంచంలో విద్య అభివృద్ధి చెందితే సంస్కృతి, సామజిక విలువలు, ఆర్థిక ఎదుగుదల సాధ్యమవుతుందని అన్నారు. కెపియం పాఠశాలలో విద్య అర్హతలు కలిగి శిక్షణ పొందిన ఉపాధ్యాయులు అందుబాటులో వున్నారని అన్నారు. వారు విద్య మార్పులకు అనుగుణంగా శిక్షణ తరగతులకు హాజరై ఉత్తమ విద్యను విద్యార్థులకు అందించాన్నారు. అదేవిధంగా పాఠశాలల్లో విద్యార్థులకు గానం, నృత్యం, నాటకం, వ్యాసరచన పోటీలతో పాటు తెలంగాణ కవులు, రచయితల పఠన పోటీలు నిర్వహించి ప్రోత్సహించాలని సూచించారు. ఈ సందర్భంగా సంస్కృతీక కార్యక్రమాలు నిర్వహించారు. ఆనంతరం పాఠశాల ప్రతిభావంతులైన విద్యార్థులను సత్కరించారు. కార్యక్రమంలో అధిషనల్ డీసీపీ కుమారస్వామి, RI రవి, స్కూల్ ప్రిన్సిపల్ శ్రీనివాస్ పాల్గొన్నారు.



## కొండాపూర్ డివిజన్‌లో ప్రభుత్వ పాఠశాలలో శంకుస్థాపన

కొండాపూర్: డివిజన్‌లో ప్రభుత్వ పాఠశాలలో శంకుస్థాపన, ప్రారంభోత్సవ కార్యక్రమాలలో పాల్గొన్న ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గాంధీ , కొండాపూర్ డివిజన్ కార్పొరేటర్ హమీద్ పటేల్ , పలువురు నాయకులు. ఈ రోజు కొండాపూర్ డివిజన్ పరిధిలోని 8వ పోలీసు బేటాలియన్ ప్రాంగణంలో గల ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల నందు, మన ఊరు - మన బడి కార్యక్రమంలో భాగంగా, శంకుస్థాపన, ప్రారంభోత్సవ కార్యక్రమాలలో కొండాపూర్ డివిజన్ కార్పొరేటర్ హమీద్ పటేల్ తో బాటుగా పాల్గొన్న ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే అరేకపూడి గాంధీ.

8వ పోలీసు బేటాలియన్ ప్రాంగణంలో గల ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల నందు, ఏభై రెండు లక్షల అంచనా వ్యయంతో చేపట్టిన, నూతనంగా నిర్మించిన శోచలయాన్ని (టాయిలెట్స్), త్రాగునీరు కోసం ఏర్పాటు చేసిన మంచి నీటి ప్లాంట్, కుళాయిలను ప్రారంభోత్సవం చేశారు. అనంతరం ఇందులో భాగంగా చేసిన పాఠశాల భవన మరమ్మతులు, పాఠశాల భవన విద్యుత్ మరమ్మతులు, పెయింటింగ్ వంటి పూర్తి పనులను ఎమ్మెల్యే గాంధీ , కార్పొరేటర్ హమీద్ పటేల్ నాయకులతో కలసి పరిశీలించారు. తదనంతరం 8వ పోలీసు బేటాలియన్ ప్రాంగణంలో 69 లక్షల రూపాయలు అంచనా వ్యయంతో చేపట్టిన 6 గదుల నూతన పాఠశాల భవనానికి కార్పొరేటర్ హమీద్ పటేల్ తో కలసి ఎమ్మెల్యే గాంధీ శంకుస్థాపన చేశారు. ఎమ్మెల్యే గాంధీ తో బాటుగా కార్పొరేటర్ హమీద్ పటేల్ , శేరిలింగంపల్లి సర్కిల్ జీహెచ్ఎంసీ డిప్యూటీ కమిషనర్ వెంకన్న , 8వ పోలీస్ బేటాలియన్ ప్రైమరీ స్కూల్ ప్రధానోపాధ్యాయులు జీ. బాలరాజ్ గౌడ్, ఉపాధ్యాయులు షఫీ, మాజీ కార్పొరేటర్ నీలం రవీందర్ ముదిరాజ్ నాయకులు పాల్గొన్నారు.



## గచ్చిబౌలి డివిజన్‌లోని దర్గాలో విద్యా దినోత్సవం

గచ్చిబౌలి, దర్గా: తెలంగాణ రాష్ట్ర అవతారణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా, విద్యా దినోత్సవ సంబురాలను ఈ రోజు గచ్చిబౌలి డివిజన్‌లోని దర్గా గ్రామ ప్రభుత్వ ఉన్నత, ప్రాథమిక పాఠశాలల ఆవరణలో ఘనంగా జరిగాయి. ఈ విద్యా దినోత్సవ సంబురాలకు విశిష్ట అతిధిగా ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గాంధీ హాజరయ్యారు. ముఖ్య అతిధులుగా కొండాపూర్ డివిజన్ కార్పొరేటర్ హమీద్ పటేల్ మాదాపూర్ డివిజన్ కార్పొరేటర్ జగదీశ్వర్ గౌడ్ మాజీ గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ కోమిరిశెట్టి సాయి బాబా, జీహెచ్ఎంసీ డిప్యూటీ కమిషనర్ వెంకన్న , పలువురు నాయకులు, అధికారులు పాల్గొన్నారు. ఈ విద్యా దినోత్సవ కార్యక్రమంలో భాగంగా విద్యార్థి, విద్యార్థినులు పలు సాంస్కృతిక ప్రదర్శనలు చేశారు. పాఠ్య పుస్తకాలు, ఇంగ్లీషు డిక్షనరీలు, స్కూల్ యూనిఫామ్స్, స్పోర్ట్స్ డ్రెస్సులను కార్పొరేటర్లు, అధికారులతో కలసి విద్యార్థిని విద్యార్థులకు ఎమ్మెల్యే గాంధీ అందజేశారు.



## చిన్నారితో మంత్రి పువ్వాడ మార్షల్ ఆర్ట్స్

ఖమ్మం: రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ మంగళవారం ఓ చిన్నారితో కలిసి సరదాగా మాస్టర్ ఆర్ట్స్ చేశారు. తెలంగాణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా నిర్వహించిన మనబస్తీ, మనబడి కార్యక్రమంను మంగళవారం ఖమ్మం నగరంలోని రోటరీ నగర్ ప్రభుత్వ పాఠశాల నందు నిర్వహించారు. ఈ సందర్భంగా మార్షల్ ఆర్ట్స్ లో విజేత అయిన ఓ చిన్నారి అక్కడికి రావడంతో స్టేజ్ పైనే ఆ చిన్నారితో కలిసి సరదాగా మాస్టర్ ఆర్ట్స్ చేశారు. అది చూసిన విద్యార్థులు, ప్రజలు చప్పట్లు కొడుతూ మంత్రిని అభినందించారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ వీపీ గౌతమ్ సుడో చైర్మన్ బొచ్చు విజయకుమార్ ఖమ్మం కార్పొరేషన్ కమిషనర్ ఆదర్శ సురభి తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా విద్యా దినోత్సవం

మంచిర్యాల జూన్ 20 ( వాయిస్ టుడే) రాష్ట్ర అవతరణ దినోత్సవ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా జిల్లా కేంద్రంలోని తెలంగాణ ఆదర్శ పాఠశాలలో విద్యా ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు ముందుగా పాఠశాల ప్రిన్సిపల్ డాక్టర్ రజిని జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు అనంతరం విద్యార్థులు పాఠశాల సిబ్బంది పట్టణ పురవీధుల గుండా ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశంలో వివిధ పోటీలలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు పట్టణానికి చెందిన డాక్టర్ అన్నపూర్ణ, జోత్స్న చంద్రగుప్త బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్ బి సత్తమ్మ, ఎస్ఎంసి రాము మరియు కమిటీ సభ్యులు తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు

## ఘనముగా శ్రీ చందాల కేశవదాసు 147వ జయంతి వేడుకలు



నాయకన్‌గూడేం: తొలి తెలుగు గీత రచయిత, నటుడు, గాయకుడు, హరికథ కళాకారుడు, నాటక కర్త, తొలి తెలుగు సినిమా పాట రచయిత, తెలంగాణ హరికథ పితామహుడు కీ. శే. చందాల కేశవదాసు గారి 147వ జయంతి వేడుకలను వారి కుటుంబ సభ్యుల ఆద్వర్యంలో ఘనముగా నిర్వహించారు. ఈ కార్యక్రమములో వక్తలు మాట్లాడుతూ 1930ల నాటికే 'కనక్తార 'నాటక రచయితగా ద్వారా తెలుగు నాట ఎంతో ప్రసిద్ధి పొందారు. సంస్కృతం గానీ,ఉన్నత విద్యలు గానీ అభ్యసించకపోయినా, ఏ గురువుల శిష్యరికమూ లేకపోయినా నటన, నాటక రచన, సినీ రచన,హరికథా గానము, అష్టావధానము, పాడడము, ఆశుకవిత్వమూ ,భక్తీ వారిలో దైవదత్తంగా, సహజంగా పరిమళించాయి. అన్న గారివద్ద నారాయణ మంత్రోపదేశము వంశ పారంపర్యంగా వస్తున్న ఆయుర్వేద వైద్యం,వాస్తు కొద్దికాలం నేర్చుకొన్నారు. తొలి తరం సినీ రచయితగా సినీమా స్క్రిప్టు,మాటలూ,పాటలూ వ్రాశారు అని తెలియజేశారు. కార్యక్రమములో గ్రామ సర్పంచ్ కాసాని సైదులు, మాజీ ఎంపిటీసీ జహంగీర్ షరీఫ్, మాజీ ఎంపిటీసీ లింగారెడ్డి, పంచాయతి కార్యదర్శి తులసి రామ్ , చందాల కేశవదాసు గారి మనవళ్లు, మాజీ సర్పంచ్ సుబ్బయ్య, పురుషోత్తం,చిలకబత్తిని నాగరాజు, లింగంపల్లి అంజి, బూర్లె యాలాద్రి, గడ్డం గంగయ్య, సింగం కృష్ణ రాజు, హైస్కూలు హెడ్ మాస్టర్ మధు సార్ మరియు ఉపాధ్యాయులు, విద్యార్థులు, గ్రామస్థులు, నాయకులు పాల్గోన్నారు .

## లోన్ సంతకాలు కోసం వెళ్లిన మహిళ అదృశ్యం



ఖమ్మం: లోన్ ఇప్పిస్తానని అందుకు సంతకాలు చేయించి తీసుకొస్తానని మాయమాటలు చెప్పి మహిళను ద్విచక్ర వాహనంపై గుర్తుతెలియని వ్యక్తి తీసుకెళ్లిన సంఘటన మంగళవారం మధ్యాహ్నం ఖమ్మం జిల్లా బోనకల్ ప్రాంతంలో జరిగింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. ముస్లిం మైనార్టీ రుణం ఇప్పిస్తానని మధిర మండలం, ఖమ్మంపాడు కు చెందిన మీరాబి అనే మహిళను గుర్తుతెలియని అగంతకుడు బోనకల్ రమ్మని తెలిపాడు. దింతో మంగళవారం మీరాబి తన మామతో కలిసి ద్విచక్ర వాహనంపై బోనకల్ వెళ్లారు. వారితో కొంచెం సేపు సంభాషించిన అగంతకుడు బాధితురాలి మామతో.. మీ కోడలుతో సంతకాలు చేపించి తీసుకువస్తాను ఇక్కడే ఉండమని చెప్పి బైకుపై మీరాబీని తీసుకినీవెళ్లాడు. మహిళను తీసుకొని వెళ్ళిన వ్యక్తి ఎంతసేపటికి రాకపోవడంతో కంగారుపడిన బాధితురాలి మామ తన కోడలు మొబైల్ ఫోన్ చేశాడు. ఫోన్ స్విచ్ ఆఫ్ రావడం తో, తీసుకొని వెళ్ళిన వ్యక్తికి ఫోన్ చేయగా ఆ ఫోన్ కూడా స్విచ్ ఆఫ్ అని వచ్చింది. దింతో స్థానిక పోలీస్ స్టేషన్కు ఆశ్రయించి ఫిర్యాదు చేసినట్లు తెలిసింది.